# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 3 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 71 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ఓటర్ల జాబితా సవరణపై
# చర్చకు అంగీకారం



- 8న వందేమాతరం.. 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ
- స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం

2

## రాయలసీమ యూనివర్సిటీకి
# రూ.7.92 కోట్లు విడుదల

కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.7.92 కోట్ల అదనపు నిధులు విడుదలకు ప్రభుత్వం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ యూనివర్సిటీలో భవన నిర్మాణాల చెల్లింపులకు నిధులు వెచ్చించాలని సూచించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నత విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది.

**అమరావతి, డిసెంబర్ 2 (నినాదం)**




# అమరావతికి రెండో విడత భూ సమీకరణ
## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి, డిసెంబర్ 2 (నినాదం):** ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలి కేబినేట్‌లో ఈభూముల సేకరణకు ఆమోదించారు. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమ్లలెలో 2,603 ...మిగతా 2లో






## మరింత దిగజారిన రూపాయి
# మారకం

- రూ.90 వద్ద కనిష్టాకి పడిపోయిన తీరు
- నష్టాల బాటలో సూచీలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నినాదం):** రూపాయి విలువ మరింతగా దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ.90 వద్ద రికార్డు కనిష్టానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు ...మిగతా 2లో

## విద్యుత్ డిమాండ్‌కు
# అనుగుణంగా సరఫరా




## ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు

- అందుకు అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు
- విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గేలా ఎంవోయూలు
- గత ప్రభుత్వం తీరుతో 9వేల కోట్ల భారం
- విద్యుత్ పొందుపుపై ప్రజల్లో అవగాహన
- విద్యుత్ ఉత్పత్తి, పంపిణీపై సిఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, డిసెంబర్ 2 (నినాదం):** ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ ...మిగతా 2లో

## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం
# పలకాలా?

**అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నినాదం):** రోహింగ్యా శరణార్థులను వెనకేసుకుని వచ్చేలా పిటిషన్ దాఖలు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. రోహింగ్యాల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి.. న్యాయస్థానం అసాధారణ రక్షణలు ...మిగతా 2లో

## యడియూరప్పపై
# పోక్సో విచారణపై స్టే



**బెంగళూరు, డిసెంబర్ 2 (నినాదం):** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పపై పోక్సో విచారణపై సుప్రీంకోర్టు మంగళవారం స్టే విధించింది. విచారణ పక్రియను నిలిపివేయడంతో ...మిగతా 2లో

# తిరుమల వైకుంఠ ద్వార దర్శనం
## తొలి 3 రోజులకు 1.76లక్షల టోకెన్లు జారీ



**తిరుమల, డిసెంబర్ 2 (నినాదం):** తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు ఈ–డిప్ ద్వారా తితిదే టోకెన్లు కేటాయించింది. వైకుంఠ ఏకాదశి తొలి 3 రోజుల దర్శన టోకెన్ల కోసం 25,72,111 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ–డిప్ ద్వారా 1.76లక్షల టోకెన్లను జారీ చేసినట్టు తితిదే మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 8,71,340 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. ఈ–డిప్ ద్వారా 57వేల మందికి టోకెన్ల కేటాయింపు. ఈనెల 31న దర్శనానికి 8,52,404 మంది ...మిగతా 2లో

## నేషనల్ హెరాల్డ్ కేసులకు
# భయపడేది లేదు

2



- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓటి చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పీసీసీ సమావేశంలో సీఎం రేవంత్ కీలక ప్రసంగం

# అమిత్ షాతో లోకేశ్ భేటీ

**మొంథా తుఫాన్ నష్టంపై వివరణ**

**త్వరగా సాయం కోరిన లోకేశ్**

**ఏవియేషన్ సిటీపై జీఎంఆర్ అధికారులతో చర్చ**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నినాదం):** మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.. ఇప్పటికే ప్రాథమిక అంచనాలపై కేంద్రానికి నివేదిక చేరగా.. ఢల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ నష్టం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తుపాను నష్టాలపై మంత్రి నారా లోకేష్ పూర్తి నివేదికను ...మిగతా 2లో

# పవన్‌జీ క్షమాపణలు చెప్పండి
## లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్

**సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక**

**హైదరాబాద్, డిసెంబర్ 2 (నినాదం):** ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ...మిగతా 2లో



## పార్లమెంట్‌లో సంచార్ సాథీపై
# రగడ

- ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదని మండిపడ్డ విపక్షం
- దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్
- అవసరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా

2



## ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నినాదం):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది' అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు. సభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

## తిరుమల వైకుంఠ ద్వార దర్శనం

మొదటి పేజీ తరువాయి

రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 64వేల మందికి కేటాయింపు. జనవరి 1న దర్శనానికి 8,48,367 మంది రిజిస్ట్రేషన్.. 55వేల మందికి కేటాయింపు. వైకుంఠ ద్వార దర్శనాల్లో తొలి 3 రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనాలు రద్దు. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా అన్ని రకాల సిఫార్సు దర్శనాలు రద్దు. వైకుంఠ ఏకాదశి రోజున 70వేల మందికి దర్శన ఏర్పాట్లు చేసిన తితిదే గంటకు 4,300 మందికి దర్శనం చేయించేందుకు ఏర్పాట్లు. ఈనెల 30న (వైకుంఠ ఏకాదశి) 20 గంటల దర్శన సమయం. ఈనెల 30న సామాన్యులకు 15.15 గంటలు, వీఐపీలకు 4.45 గంటలు కేటాయింపు

## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

మొదటి పేజీ తరువాయి

కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా 'వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా' అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. 'ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?' అని వ్యాఖ్యానించింది.

## పవన్ జీ క్షమాపణలు చెప్పండి

మొదటి పేజీ తరువాయి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## యడియూరప్పపై ఫోక్సో విచారణపై స్టే

మొదటి పేజీ తరువాయి

పాటు, యడియూరప్పపై ఉన్న కేసును రాష్ట్ర హైకోర్టుకు తిరిగి ఎందుకు బదిలీ చేయకూడదో తెలియజేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కర్ణాటక సిఐడికి నోటీసులు జారీ చేసింది. కేవలం అస్పష్టమైన, సాంకేతిక కారణాలతో ఈ అంశం యోగ్యతను పరిశీలించలేమని పేర్కొంటూ .. నవంబర్ 13న తమ క్లయింట్‌పై కేసును కొట్టివేయడానికి హైకోర్టు నిరాకరించిందని యడియూరప్ప తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూత్రా, సిద్ధార్థ్ దేవ్‌లు వాదనలు వినిపించారు. గతేడాది ఫిబ్రవరిలో బెంగళూరులోని తన నివాసంలో జరిగిన బిజెపి సమావేశంలో తనపై, తన 17ఏళ్ల కుమార్తెపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలి తల్లి కేసు పోలీసులకు తెలిపారు. 2024 మార్చి 14న సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, సిఐడికి బదిలీ చేశారు. సిఐడి పోక్సో కింద ఎఫ్ఐఆర్‌ను

# అమిత్ షాతో లోకేశ్ భేటీ

మొదటి పేజీ తరువాయి



కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుఫాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే దిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఏపీ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.


# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్య పూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు.



డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచ స్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ ` 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన డిసెంబర్‌లో జరుగుతుందని వెల్లడిరచారు. మరోవైపు రాష్ట్రానికి బుల్లెట్ ట్రైన్ ఎందుకు ఇవ్వడం లేదని మోదీని ప్రశ్నిస్తానని, ఇస్తే.. ప్రజలకి మంచిది, ఇవ్వకపోతే తెలంగాణ ప్రజల రియాక్షన్ బీజేపీ చూస్తుందని వ్యాఖ్యానించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడుతూ.. రాజకీయాల్లో కాళ్లకు కట్టెలు పెట్టడం సహజం. కానీ అక్కడే ఆగిపోవద్దు, ముందుకు సాగాలని కార్యకర్తలకు హితబోధ చేశారు.తాను సీఎం అయ్యేముందు కొంతమంది పై కోపం ఉన్నా, ఇప్పుడు పనిపై దృష్టి పెట్టి సైలెంట్‌గా ముందుకు సాగుతున్నానని చెప్పారు.



## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

మొదటి పేజీ తరువాయి

పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్తం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు. ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్తం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించిందని విమర్శించారు.

## అమరావతికి రెండో విడత భూ సమీకరణ

మొదటి పేజీ తరువాయి

ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నినాదం):**
పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడిరది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపైస్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ`ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది.



## మరింత దిగజారిన రూపాయి మారకం

మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడిరది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగిటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా నష్టపోయింది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85, 138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడిరది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడిరది. సెన్సెక్స్‌లో ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, గ్లెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియన్ బ్యాంక్, నవుమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చు కుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

# న్యూ స్పోర్ట్స్ పాలసీపై మంత్రుల హామీ



ధర్మపురి, ప్రతినిధి డిసెంబర్2 (నినాదం): హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఫెడరేషన్ కప్‌లో స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా ధర్మపురి వాస్తవ్యురాలు పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి రంగు.విరించి స్వప్నిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఇటీవల మర్యాదపూర్వకంగా కలి సారు.ఈ సందర్భంగా మంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన క్రీడా విధానాన్ని,న్యూ స్పోర్ట్స్ పాలసీ పై ప్రస్తావిస్తూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి చేస్తుంద న్నారు. క్రీడాకారుల అవసరాలపై మరింత విస్తరణ తృకంగా చర్చించే దుకు స్వప్నికను క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి కి పరిచయం చేశారు.పవర్ లిఫ్టింగ్ క్రీడను, క్రీడాకారులను సమగ్రంగా ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీహరి హామీ ఇచ్చారు.క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడమే స్పోర్ట్స్ పాలసీ లక్ష్యం అని,పవర్ లిఫ్టింగ్ కు కావలసిన సహకారం,సదుపా యాలు అందించేందుకు క్రీడాశాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని, క్రీడాకారుల అభివృద్ధి మా బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు.,క్రీడాకా రిణి స్వప్నిక, తమకు అందించిన అవకాశానికి, ప్రోత్సాహానికి స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్కో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్‌గా

# దురిశెట్టి మనోహర్ నియామకం





కరీంనగర్, డిసెంబర్2 (నినాదం): తెలంగాణ రాష్ట్ర పునరుద్ధ రణీయ ఇంధన వన రుల సంస్థ (రెడ్కో) ఉమ్మడి కరీంన గర్ జిల్లా మేనేజర్ గా రిటైర్డ్ డీఈఈ దురిశెట్టి మనోహ ర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేసింది. ఈ పదవిలో ఏడాది కాలం పాటు కొనసాగుతారు. విద్యుత్ సంస్థలో మూడు దశాబ్దాల సేవలందించిన అనుభవం, వినియో గ దారులు, రైతులతో విస్తృతమైన సంబంధాలు ఉండ టం వల్ల హరిత ఇంధన ఉత్పత్తిలో పీఎం-సూర్యఘర్, పీఎం-కుసుమ్, ఈవీ-ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, తదితర ప్రభుత్వ పథకాల అమలు, సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటు, వ్యవసాయ భూముల్లో రైతుల ప్రైవేట్ సోలార్ ప్రాజెక్టుల స్థాపన, ప్రభుత్వ భవనాలపై సోలార్ పలకల ఏర్పాటు వంటి నిర్దేశించిన లక్ష్యాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వేగవంతంగా సాధించడంలో మనోహర్ సఫలం అవుతారని భావిస్తున్నారు. నియామకం కాగానే సహకరించిన ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెడ్కో చైర్మన్ డా. శరత్, ఎండీ అనిల్ తదితరులకు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను పాటి స్తూ, హరిత ఇంధన ఉత్పత్తికి సంబంధించిన ప్రభుత్వ ప్రోత్సాహ కాలు, వాటికి కలిగే లాభాల గురించి వినియోగదా రుల్లో అవగాహన కల్పించి సమన్వయం చేస్తానని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## కోరుట్ల సాయి జీనియస్ హైస్కూల్‌లో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం






కోరుట్ల, డిసెంబర్2 (నినాదం): కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్ లో ప్రతి ఏడాది లాగే డిసెంబర్ 2న మంగళవారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. 1994 లో జరిగిన భోపాల్ గ్యాస్ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధు లకు అంకితమిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ పారిశ్రామిక విపత్తులు, మానవ నిర్లక్ష్యం వల్ల ఏర్పడే కాలుష్యం, పర్యావరణంపై వాటి తీవ్రమైన ప్రభావం గురించి విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలి, నీరు, నేల వంటి వివిధ రకాల కాలుష్యాన్ని నియంత్రించాల్సి న అవసరం, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాల్సిన బాధ్యత గురించి వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు కాలుష్య నియంత్రణపై వ్యాసరచన పోటీ నిర్వహించారు, విజేత లకు స్కూల్ యాజమాన్యం బహుమతులు అందజేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగంపై వికాస్ హై స్కూల్ విద్యార్థుల ర్యాలీ



కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం) : ప్లాస్టిక్ వినియోగంపై చిన్నారులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారదాదేవి మార్గదర్శకంలో, ఉపాధ్యాయుల సహకారంతో యూకేజీ, ఎల్కేజీ తరగతుల విద్యార్థులు స్థానిక మార్కెట్ లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానిలను ప్రజలకు వివరించి, అవగాహన కల్పించారు. చిన్న పిల్లలు ఉత్సాహంగా పాల్గొని, ప్రజలకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ తరహా కార్యక్రమాలు చిన్న వయస్సులోనే పిల్లలకు పర్యావరణం పై బాధ్యత గురించి తెలియజేస్తూ, సమాజంలో స్వచ్ఛతా, ప్లాస్టిక్ రహిత జీవనశైలిని ప్రోత్సాహించడం లో కీలకంగా మారిందని.శారదదేవి అన్నారు.

## మంత్రి ప్రత్యేక పూజలు



ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 02 ( నినాదం ) : ధర్మపురి పట్టణం కేంద్రంలోని గోదావరి నది తీరాన గల శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయాన్ని దత్తాత్రేయ నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడి చెట్టు వద్ద ప్రదక్షిణలు పూజలు నిర్వహించారు ఆలయపరోహితులు మంత్రి కి తీర్థ ప్రసాదాలు అందజేసారు..

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు



జమ్మికుంట, డిసెంబర్2 (నినాదం) : ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.. ఆబాది జమ్మికుంట కి చెందిన బోళ్ల శంకర్ మద్యం అమ్ముతున్నాడని విశ్వసనీయమైన సమాచారం మేరకు మంగళవారం పోలీస్ సిబ్బందితో ఇంటివద్ద రైడింగ్ చేయగా 5790రూ. మద్యంతో పట్టుబడినట్లు తెలిపారు. చట్టవ్యతిరేకంగా ఎవరైనా అక్రమ మద్యం అమ్మిన,రవాణా చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు..

# స్థానిక సంస్థల ఎన్నికలవేళ వీణవంక మండల కాంగ్రెస్‌కి భారీ షాక్

### కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన మహిపాల్ రెడ్డి



జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు ఎదురు దెబ్బ తగిలింది. హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలం కిష్టంపేటకు చెందిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిద్దపల్లి మహిపాల్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గారు చాలా కష్టపడుతున్నారని, ఆయనకు నా వంతు సహాయం అందించాలని స్థానిక సంస్థల ఎన్నికలో అన్ని గ్రామాల సర్పంచ్‌లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని కాంగ్రెస్ పార్టీ కి డిపాజిట్ కూడా రాదు అని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల అభివృధి జరుగుతుంది అని పార్టీలో చేరాను అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు బండారి ముత్తయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు


## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, అరుమ్ Q parc, Gen 4/1, TTC, థానె బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమైనారు, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చినారు) నుండి ఆర్థిక సహాయమును వినియోగించుకున్నారు. మేము తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయముపై అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత తేదీతో డిమాండ్ నోటీస్ జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో క్రింద తెలిపినట్లు చెల్లించవలసిందిగా కోరడమైనది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది: |
|---|---|---|
| (1) తీగల రాణి, భర్త జన్ను బాబు (భిక్షపతి), వయస్సు సుమారు 51 సంవత్సరాలు, వృత్తి: యూనిఫాంలు మరియు డ్రెసెస్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్, నివాసం: ప్లాట్ నం : 8, తూర్పు భాగం, ప్రగతి నగర్, హయత్ నగర్, హైదరాబాద్ జిల్లా, పిన్: 500070, ఫోన్ : 9493764392. (2) జన్ను బాబు, తండ్రి జె. యాకోబ్, వయస్సు సుమారు 57 సంవత్సరాలు, వృత్తి: ఆర్మీడ్స్ షాప్ బిజినెస్, నివాసం: ప్లాట్ నం: 8, తూర్పు భాగం, ప్రగతి నగర్, హయత్ నగర్, హైదరాబాద్ జిల్లా, పిన్ : 500070, ఫోన్: 8099367756. (3) పాలే మాధ్యూ, తండ్రి విశ్వపతి రావు, వయస్సు సుమారు 43 సంవత్సరాలు, వృత్తి: ఇంపోర్ట్ & ఎక్స్‌పోర్ట్ బిజినెస్, నివాసం: జి-3, సిల్వర్ ఆమృత వ్యాలీ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం: 12, బంజారా హిల్స్, హైదరాబాద్ జిల్లా, పిన్: 500034, ఫోన్: 9985822623. .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు | 31.05.2019 | 10.11.2025 |
| | రావలసిన బకాయి మొత్తం | రుణ మొత్తం రూ. |
| | రూ. 30,04,433/- | 15,00,000/- |

AMRPTTF1708310012- స్థిరాస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి హయత్‌నగర్ సర్కిల్ మరియు రెవెన్యూ మండలం, బ్లాక్ నెం. 9, వార్డు నెం. 4 క్రింద బాగ్‌హయత్‌నగర్ గ్రామంలో గల సర్వే నెం. 160, 161 మరియు 165లో ప్లాట్ నెం. 8 (తూర్పు భాగము)పై నిర్మించిన 182 చ.గ.ల విస్తీర్ణము ఆర్‌సిసి రూఫింగ్‌తో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు 2200 చ.అ.లు ప్లింత్ ఏరియా కలిగి (అనగా గ్రౌండ్ 1100 చ.అ.లు మరియు మొదటి అంతస్తు 1100 చ.అ.లు) కొత్తగా నిర్మించిన ఇళ్ళు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నెం. 07, పడమర: ప్లాట్ నెం. 08 (పడమర భాగము).

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యవడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన అతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 10.11.2025,
ప్రదేశం: హయత్‌నగర్, హైదరాబాద్

అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093,
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

### సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(5) మరియు 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తి యొక్క అమ్మకపు నోటీసు

తేది: 01-12-2025

దిగువవారికి: 1. శ్రీ గోపుల రవికుమార్, శ్రీమతి వడ్డే మాధవి, ఇరువురి నివాసం: ఇంటి నెం. 17-1-383/ఐపి/187, ఇంద్రప్రస్థ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500059.

విషయం: SARFAESI చట్టం, 2002 క్రింద హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం

రెఫరెన్స్: రుణ ఖాతా నెం. AP-KPL-KMPL-A000000037.

మేడమ్(లు)/సర్ (లు),

మెస్సర్స్ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పిలువబడుతున్నది. కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా, మరియు శాఖ కార్యాలయం: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వద్ద కలిగి ఉన్న వారిచే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్ స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టంగా పిలువబడుతుంది) క్రింద పొందుపరచిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 2 (ఎ) క్రింద నిర్దేశించబడిన నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(5) మరియు 9(1) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాను. అది ఈ దిగువ విధంగా:

ఈ దిగువ తెలిపిన షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి ('సెక్యూర్డ్ ఆస్తి')నకు సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద మీకు అందజేయబడిన స్వాధీనత ప్రకటన తేది 19/04/2025 దయచేసి చూడగలరు మరియు అది హామీ గల ఆస్తి యొక్క ముఖ్యమైన ప్రదేశం వద్ద కూడా అతికించబడినది మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) మరియు అందులో పొందుపర్చబడిన రూల్స్ యొక్క యొక్క నిబంధనల క్రింద హామీ గల సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌ఎహెచ్‌ఎఫ్‌ఎల్) చే 25-ఏప్రిల్-2025న వార్తా పత్రికలు అనగా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మరియు నినాదం'లో సదరు నోటీసు ప్రచురించబడినది. 22/10/2025న కోర్టుచే నియమించబడిన రిసీవర్ ద్వారా ఆస్తి యొక్క భౌతిక స్వాధీనత చేపట్టబడినది.

3. ఇంకనూ ఈ రోజు వరకు పూర్తిగా మీ బకాయిలను చెల్లించడం నిమిత్తం హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు మీచే ఎటువంటి చెల్లింపు చేయబడలేదు మరియు అందువలన SARFAESI చట్టం మరియు అందులో పొందుపర్చబడిన రూల్స్ యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తి యొక్క ఈ దిగువ తెలిపిన భాగాన్ని విక్రయించుటకు హెచ్‌ఎహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రతిపాదించుచున్నది. హెచ్‌ఎచ్‌ఎఫ్‌ఎల్ బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుటకు నిర్దేశించుచున్నది. హామీ గల ఆస్తి అత్యధిక బిడ్ / కొనుగోలు ధర ఆఫర్ చేసిన ఆసక్తి గల కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుచున్నది. అది రూ. 27,00,000/- (రూపాయలు ఇరవై ఏడు లక్షలు మాత్రమే) కొరకు నిర్ణయించిన రిజర్వు ధర కన్నా తక్కువగా ఉండరాదు. సీలు చేసిన బిడ్/ఆఫర్ సమర్పించుటకు చివరి తేది 20-12-2025 మరియు వేలం తేది 22-12-2025.

4. ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 15 రోజుల లోపల మీకు పొందబడిన రుణానికి సంబంధించి రుణ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లలో గల షరతులు మరియు నిబంధనల ప్రకారం తదుపరి వడ్డీ, అపరాధ వడ్డీ, ఖర్చులు మరియు ఆపై చార్జీలతో కలిపి 28-10-2025 నాటికి రూ. 52,74,163/- (రూపాయలు యాభై రెండు లక్షల డెబ్బై నాలుగు వేల నూట అరవై మూడు మాత్రమే) చెల్లించవలసిన రుణ మొత్తం పూర్తిగా చెల్లించడంలో విఫలమైతే ఈ దిగువ సంతకందారుచే వేలం/ ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ దిగువ సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడుతుందని ఇందుమూలంగా మీకు తెలియజేయుచున్నాను. ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినది కాని రిజర్వు ధర సమానమైన బిడ్ పొందలేకపోయినారు. ఒకవేళ మీరు మొత్తం బకాయిలు చెల్లించని యెడల మీకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వబడదు మరియు ఈ దిగువ తెలిపిన హామీగల ఆస్తి తదనుగుణంగా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది, సెక్యూర్డ్ ఆస్తి యొక్క అమ్మకపు ప్రక్రియ మొత్తం సర్దుబాటు చేసిన పిమ్మట హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు మీచే చెల్లించవలసిన రుణ మొత్తానికి ఒకవేళ తక్కువ పడితే ఆ మొత్తం మీ నుండి రాబట్టుకొనబడుతుందని మీరు గమనించవలెను.

స్థిరాస్తి వివరణ (సెక్యూర్డ్ ఆస్తి): తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఫరూక్‌నగర్ మం॥, షాద్‌నగర్ మున్సిపాలిటీ వద్ద ఫరూక్‌నగర్ -షాద్‌నగర్ వద్ద సర్వే నెం. 290 లో 150.33 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 125.69 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంబరు పై ఆర్‌సిసి స్లాబ్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1356.25 చ॥అ॥లతో నిర్మించబడిన నివాస ప్లాట్ నెంబు. 86 (కూల్చివేసిన ఇంటి నెం. 18-398/2/బి/11/ఎ/1), పిటిఐఎన్ నెం. 1187015555 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 33'-0' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ప్లాటు, తూర్పు: ఎండి అస్లాము అహ్మెద్ ప్లాటు, పడమర: ఇతరుల ప్లాటు.

ప్రదేశం: తెలంగాణ, తేది: 03.12.2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093,
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

### సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(5) మరియు 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తి యొక్క అమ్మకపు నోటీసు

తేది: 01-12-2025

దిగువవారికి: 1. శ్రీ జయ కుమార్ రామిశెట్టి, 2. శ్రీమతి శివ నాగలక్ష్మి రామిశెట్టి, నివాసం: ఫ్లాట్ నెం. 412, శ్రీ సాయి అనురాగ్, న్యూ టౌన్, ఫేజ్-2, తూముకుంట, శామీర్‌పేట్ (మం॥), మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500078.

విషయం: SARFAESI చట్టం, 2002 క్రింద హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం

రెఫరెన్స్: రుణ ఖాతా నెం. AP/HDB/TRKP/A000000068.

మేడమ్(లు)/సర్ (లు),

మెస్సర్స్ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పిలువబడుతున్నది. కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా, మరియు శాఖ కార్యాలయం: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వద్ద కలిగి ఉన్న వారిచే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్ స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టంగా పిలువబడుతుంది) క్రింద పొందుపరచిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 2 (ఎ) క్రింద నిర్దేశించబడిన నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(5) మరియు 9(1) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాను. అది ఈ దిగువ విధంగా:

ఈ దిగువ తెలిపిన షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి ('సెక్యూర్డ్ ఆస్తి')నకు సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద మీకు అందజేయబడిన స్వాధీనత ప్రకటన తేది 18/02/2025 దయచేసి చూడగలరు మరియు అది హామీ గల ఆస్తి యొక్క ముఖ్యమైన ప్రదేశం వద్ద కూడా అతికించబడినది మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) మరియు అందులో పొందుపర్చబడిన రూల్స్ యొక్క యొక్క నిబంధనల క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌ఎహెచ్‌ఎఫ్‌ఎల్) చే 21-ఫిబ్రవరి-2025న వార్తా పత్రికలు అనగా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మరియు నినాదం'లో సదరు నోటీసు ప్రచురించబడినది. 06/08/2025న కోర్టుచే నియమించబడిన రిసీవర్ ద్వారా ఆస్తి యొక్క భౌతిక స్వాధీనత చేపట్టబడినది.

1. ఇంకనూ ఈ రోజు వరకు పూర్తిగా మీ బకాయిలను చెల్లించడం నిమిత్తం హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు మీచే ఎటువంటి చెల్లింపు చేయబడలేదు మరియు అందువలన SARFAESI చట్టం మరియు అందులో పొందుపర్చబడిన రూల్స్ యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తి యొక్క ఈ దిగువ తెలిపిన భాగాన్ని విక్రయించుటకు హెచ్‌ఎహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రతిపాదించుచున్నది. హెచ్‌ఎచ్‌ఎఫ్‌ఎల్ బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుటకు నిర్దేశించుచున్నది. హామీ గల ఆస్తి అత్యధిక బిడ్/కొనుగోలు ధర ఆఫర్ చేసిన ఆసక్తి గల కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుచున్నది. అది రూ. 39,00,000/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షలు మాత్రమే) కొరకు నిర్ణయించిన రిజర్వు ధర కన్నా తక్కువగా ఉండరాదు. సీలు చేసిన బిడ్/ఆఫర్ సమర్పించుటకు చివరి తేది 20-12-2025 మరియు వేలం తేది 22-12-2025.

2. ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 15 రోజుల లోపల మీకు పొందబడిన రుణానికి సంబంధించి రుణ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లలో గల షరతులు మరియు నిబంధనల ప్రకారం తదుపరి వడ్డీ, అపరాధ వడ్డీ, ఖర్చులు మరియు ఆపై చార్జీలతో కలిపి 15-10-2025 నాటికి రూ. 49,41,188/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల నలభై ఒక్క వేల నూట ఎనభై ఎనిమిది మాత్రమే) చెల్లించవలసిన రుణ మొత్తం పూర్తిగా చెల్లించడంలో విఫలమైతే ఈ దిగువ సంతకందారుచే వేలం/ ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ దిగువ సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడుతుందని ఇందుమూలంగా మీకు తెలియజేయుచున్నాను. ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినది కాని రిజర్వు ధర సమానమైన బిడ్ పొందలేకపోయినారు. ఒకవేళ మీరు మొత్తం బకాయిలు చెల్లించని యెడల మీకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వబడదు మరియు ఈ దిగువ తెలిపిన హామీగల ఆస్తి తదనుగుణంగా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది, సెక్యూర్డ్ ఆస్తి యొక్క అమ్మకపు ప్రక్రియ మొత్తం సర్దుబాటు చేసిన పిమ్మట హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు మీచే చెల్లించవలసిన రుణ మొత్తానికి ఒకవేళ తక్కువ పడితే ఆ మొత్తం మీ నుండి రాబట్టుకొనబడుతుందని మీరు గమనించవలెను.

స్థిరాస్తి వివరణ (సెక్యూర్డ్ ఆస్తి): తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట మం॥, తూముకుంట గ్రా॥ & మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 93 భాగములో మొత్తం 2136.22 చ॥గ॥ల విస్తీర్ణములో 44.50 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో 1170.0 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు & ఒక కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో కలుపుకొని) "ఎస్.కె. రెసిడెన్సీ" అను కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 102 యావదాస్తి. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 93లోని మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ యొక్క భూమి, తూర్పు: సర్వే నెం. 93లోని మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ యొక్క భూమి, పడమర: సర్వే నెం. 93లోని మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ యొక్క భూమి.

ప్రదేశం: తెలంగాణ, తేది: 03.12.2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్జ్‌జోన్, ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నం.111, మౌంట్ పూనమల్లీ హై, పోరూర్ చెన్నై-600 116, టి.ఎన్.

### స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని నిబంధనల క్రింద స్థిరాస్తి(ల) అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను (సెక్యూర్డు ఆస్తులు) SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకముందు SMHFC గా రెఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన బకాయిలు మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర, / బయానా | ఇ-వేలం తేది & సమయం | బయానా దాఖలుకు తేదీ |
|---|---|---|---|---|---|
| 1. | రుణ నం.లు 607307510618752 & 607307210574963 (1) కొండ్లెపు శంకర్ తండ్రి బాబయ్య కొండ్లెపు (2) కొండ్లెపు వనిత (3) శ్రీ గురుదత్త మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, | తెలంగాణ- 503165, నిజామాబాద్, దర్పల్లి గ్రామం & మండలం వద్ద ఉన్న 160.36 చ.గ.లు లేదా 134.08 చ.మీ.ల విస్తీర్ణము గల దర్పల్లి గ్రామ శివారు, సర్వే నెం. 1190/ఎలో కలిగిన భూమిలో భాగము గల ఖాళీ ప్రదేశములోని ప్రస్తుత భాగము యావదాస్తి. సరిహద్దులు:ఉత్తరం: ఎన్.రాజా గంగయ్య యొక్క ఖాళీ ప్రదేశములోని భాగము, దక్షిణం: ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్, తూర్పు: రోడ్డు, పడమర: కొండ్లెపు శంకర్ యొక్క ఖాళీ ప్రదేశములోని భాగము. | రూ. 14,00,000/- / రూ. 1,40,000/- | 19.12.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు | 18.11.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్ వెబ్‌సైట్ చిరునామా: (https://BidDeal.in & https://www.grihashakti.com/pdf/E-Auction.pdf). ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ కర్రి సాయిరాం, మొబైల్ నెం. 7032999880, ఇ-మెయిల్ Karri.Sairam@grihashakti.com, మరియు శ్రీ నీలోయ్ దే అతని మొబైల్ నెం. 9920697801, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.com. కు సంప్రదించవచ్చును.

ప్రదేశం: నిజామాబాద్, తెలంగాణ,
తేది: 28.11.2025

సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

### అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ అంజనేయులు బెల్దే, 2. శ్రీమతి రాణి బెల్దే, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం. 101, డోర్ నెం. 4-91/86/101 (మొదటి అంతస్తు), ప్రాతం రెసిడెన్సీ, ప్లాట్ నెం. 63, 64, 80, 81 & 86, సర్వే నెంలు. 11/1, 11/2, 11/3, 11/4, 11/5, 14/14/2, 14/3 మరియు 14 / , హైదర్‌షాకోట్ గ్రా॥, బండ్లగూడ జాగీర్, మున్సిపాలిటీ, గండిపేట మం॥, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా – 500091. రుణ నెం. AP/GAJ/GAJL/A000000220 & CO/CPC/CPOF/A000005394. | 29-04-2025 & రూ. 49,20,987/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఇరవై వేల తొమ్మిది వందల ఎనభై ఏడు మాత్రమే) | రావలసిన బకాయి 26-11-2025 నాటికి రూ. 52,61,872/- | 02-12-2025 |

ఆస్తి వివరణ: ఆంధ్రప్రదేశ్, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మం॥, హైదర్‌షాకోట్ గ్రా॥ & జి.పి. వద్ద సర్వే నెంలు. 11/1, 11/2, 11/3, 11/4, 11/5 మరియు 14/1, 14/2, 14/3, 14/4 లలో ప్లాట్ నెంలు. 63, 64, 80, 81 & 86, "ప్రథమ్ రెసిడెన్సీ" అని పిలువబడే కాంప్లెక్స్ నందు 30.00 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల (810.6 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటాతో 1053 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, ఆర్.సి.సి., బాల్కానీలు కలుపుకొని, కామన్ రియా మరియు పార్కింగ్ కలిగిన మొదటి అంతస్తులోని సగం పూర్తైన ఫ్లాట్ నెం. 101 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: డక్ట్ & ఫ్లాట్ నెం. 102, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: స్టెయిర్‌కేస్ & 7' వెడల్పు కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం.

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: తెలంగాణ, తేది: 03-12-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.

కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం : కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116, టిఎన్.

### స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు, రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | LAN No. 606139211316807 1) కోట విజయబాబు 2) బాలెమ్ల గౌతమి 3) మధిరాల రోసి రెడ్డి తండ్రి ఎం. పోలి రెడ్డి 4) ఫార్చ్యూన్99 హోమ్స్ దాని ప్రతినిధిగా భాగస్వామి శ్రీ కోట విజయ్ బాబు & శ్రీ మధిరాల రోసి | షెడ్యూల్-ఎ : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, టోలిచౌకి షేక్‌పేట్ గ్రామం వద్ద గల వార్డు నెం.12, బ్లాక్-ఎ, టిఎస్ నెం.30, ఇం.నెం.8-1-328/1 మరియు 8-1-328-1/2 గల ఆవరణలో జిహెచ్ఎంసి పరిధిలో దిగువ తెలిపిన ఐటం-1, 2 మరియు 3 కలిగియుండి మొత్తం 25959 చ.గ.ల విస్తీర్ణంలో సలాపుర మరియు సత్య గ్రూప్‌చే ఉమ్మడిగా ప్రమోట్ చేయబడిన (నిర్మించబడిన) ప్రాజెక్ట్ (మాగ్నస్‌గా పిలువబడుతూ) కమర్షియల్ బ్లాక్ డెవలప్‌మెంట్ మరియు రెసిడెన్షియల్ బ్లాక్ గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి ఇల్లు, దక్షిణం : 150 చ.అ.ల గచిబౌలి టోలిచౌకి రోడ్డు, తూర్పు : పొరుగువారి ఆస్తి (ఇండివిజ్యువల్ విల్లాస్), పడమర : శ్రీ కేశవ పర్షాద్ మరియు శ్రీమతి సుమన్ మాలిక్ యొక్క ఆస్తి. షెడ్యూల్-బి : ప్రాజెక్ట్‌లో 43.31 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 2 (రెండు) బ్యాక్ టు బ్యాక్ కొనుగోలుదారు కారు పార్కింగ్‌తో సహా 2065 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియా కలిగియుండి, ఆస్తి షెడ్యూల్-ఎ పై సలాపుర మరియు సత్య గ్రూప్‌చే ఉమ్మడిగా ప్రమోట్ చేయబడిన (నిర్మించబడిన) ప్రాజెక్ట్ (మాగ్నస్‌గా పిలువబడే ప్రాజెక్ట్‌లో బ్లాక్-సిలో 18వ అంతస్తులో (మంజూరైన ప్లాన్‌లో బ్లాక్-సిలో యూనిట్ నెం.1802గా తెలుపబడినది) 3 బెడ్‌రూమ్ (3బిహెచ్‌కె) ప్రైవేట్ రెసిడెన్సీలో నెం.1802 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.1803, దక్షిణం : ఫ్లాట్ నెం.1801, తూర్పు : కారిడార్, స్టెయిర్‌కేస్ & :ఫ్లాట్ నెం.1805, పడమర : ఖాళీ ప్రదేశం. | 21.08.2025 రూ.1,02,12,464.96 (రూపాయలు ఒక కోటి రెండు లక్షల పన్నెండు వేల నాలుగు వందల అరవై నాలుగు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) | 01.12.2025 |

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
తేది : 01.12.2025

సం/-
అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: | డిమాండ్ నోటీసు తేది: |
|---|---|---|
| (1) దల్వీర్ సింగ్, తండ్రి అమిరిక్ సింగ్, వయస్సు 37 సంవత్సరాలు, వృత్తి: దాబా బిజినెస్, నివాసం: ఇంటి నెం: 1-4-91, నల్లాబ్ స్ట్రీట్, జహీరాబాద్ (మం॥), సంగారెడ్డి జిల్లా-502220, ఫోన్ నెం. 9396410136. (2) గుర్మీత్ కౌర్, భర్త అమిరిక్ సింగ్, వయస్సు 64 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం: 1-4-91, నల్లాబ్ స్ట్రీట్, జహీరాబాద్ (మం॥), సంగారెడ్డి జిల్లా-502220. (3) వామన్ మానిక్, తండ్రి మాణిక్ బిరాదార్, వయస్సు 56 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి (రైల్వేస్), నివాసం: ఇంటి నెం: 2-3-230, రాచన్నపేట (గ్రా॥), జహీరాబాద్ (మం॥), సంగారెడ్డి జిల్లా-502220, ఫోన్: 9652997265 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | 30.04.2021 | 10.11.2025 |
| | రావలసిన బకాయి మొత్తం రూ. | రుణము మొత్తం రూ. |
| | 48,52,141/- | 18,00,000/- |

ZHRBDTF1808310026 - స్థిరాస్తి యొక్క వివరణ: సబ్ రిజిస్ట్రేషన్ జహీరాబాద్, జిల్లా రిజిస్ట్రేషన్ సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ టౌన్ & మం॥, నల్లాబ్ స్ట్రీట్ వద్ద ప్లాట్ ఏరియా 1800 చ॥అ॥లు లేదా 200 చ॥గ॥ల విస్తీర్ణము, ఖాళీ ఏరియా 636 చ॥అ॥లు, గోడ సరిహద్దు 66 చ॥అ॥లు, సి.ఎమ్.లో ఇటుక గోడల కట్టడం, షాబాద్ స్టోన్ తో ఫ్లోరింగ్ ఆర్.సి.సి., 1164.00 చ॥అ॥ల ఆర్.సి.సి. స్లాబ్‌తో నిర్మించబడిన నివాస గృహము ఎం.సి.నెం. 1-4-91 (కొత్తది), 1-4-78 (పాతది) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: హమీదా బేగం భర్త షేక్ మహబూబ్ సాబ్ ఇల్లు, దక్షిణం: మహబూబ్ ఖురేషీ ఇల్లు, తూర్పు: 15'-0" వెడల్పు రోడ్డు, పడమర: గాలిబ్ తుమ్మనపల్లి ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 10.11.2025
ప్రదేశం: జహీరాబాద్ (మం॥), సంగారెడ్డి (జిల్లా)

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సీతారామ పథకం భూసేకరణలో నిబంధనల మేరకు అత్యధిక పరిహారం

## భూ సేకరణ పరిహారం నిర్ధారణకు రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్ అనుదీప్





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 02(నినాదం):** సీతారామ ఎత్తిపోతల పథకం సం బంధించి భూ సేకరణకు నిబంధ నల మేరకు అత్యధిక పరిహారం ఇవ్వడానికి చర్యలు చేపట్టనున్న ట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమా వేశ మంది రంలో మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లా యిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తి పోతల పథకం భూ సేకరణ పరిహారం నిర్ధారణ కు సంబంధిత రైతులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టర్ చర్చించారు.ఈసందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకా యపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపో తల పథకం 13వ ప్యాకేజి నిర్మా ణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉం డగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించా మని, ప్రజల నుంచి అభ్యంతరా లను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవి ధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలి పారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్క డి భూములు సారవంతం అవుతా యన్నారు. ఉన్నదాంట్లో మంచి రేటు ఇచ్చే విధంగా కృషి చేయను న్నట్లు తెలిపారు.బాజుమల్లాయి గూడెం గ్రామం లో ఎకరానికి 2 లక్షల 70 వేల రూపాయలు ఉంద ని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 10 లక్షల 80 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించగా, ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 64 వేల రూపాయ లు కలిపి మొత్తం 11 లక్షల 44 వేలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపామని, అదేవిధంగా రేలకా యపల్లి గ్రామంలో ఎకరానికి 2 లక్షల 92 వేల రూపాయలు ఉంద ని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 85 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 11 లక్షల 70 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించగా, ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 70 వేల 390 వేల రూపాయలు కలిపి మొత్తం 12 లక్షల 40 వేల 390 రూపాయలు ఎకరాకు చెల్లిం చనున్నట్లు తెలిపా మని, దీనికి రైతులు మరింతపెంచా లని కోరారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల,చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణా లకు సెపరేట్ గా పరిహారం అంది స్తామని అన్నారు. కలెక్టర్ గా తన కున్న అధికారాలు, ప్రభుత్వ నిబం ధనల మేరకు గరిష్ఠ పరిహారం అం దజేయుటకు చర్యలు చేపట్టను న్నట్లు, భూ నిర్వాసిత రైతులం దరూ అంగీకరించి, భూ సేకర ణకు సహకరించాలని, ప్రభుత్వం నుండి పరిహారం త్వరిత గతిన అందేలా చూస్తానని కలెక్టర్ అన్నారు.సమా వేశంలో పాల్గొన్న రైతులు మాట్లా డుతూ తమ భూముల్లో సుబా బుల్ పంట వేశామని, పంట చేతికి వచ్చే సమయానికి, భూములను కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పో తున్నామని అన్నారు. సుబాబుల్ పంట జీవితకాలాన్ని పరిగణలోకి తీసుకుని తదను గుణంగా పరిహా రం ఇవ్వాలన్నారు. భూమిలో ఉన్న పైప్ లైన్, చెట్లు, ఇతర పరికరాలు, డ్రిప్ సిస్టం వివరాలు సరిగ్గా నమో దు చేసి పరిహారం అందించాలని అన్నారు. అందరికి ఒకేసారి పరి హారం అందేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ భూ సేకరణ అధికారులు, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు భారీ షాక్ 100 మంది రాజీనామాలు



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 02(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీని కష్ట కాలంలో నిలబెట్టినవాళ్లను కాదనిసొంత కోసం నిన్న, మొన్న కాంగ్రెస్‌లో చేరినవాళ్లకే టికెట్లు ఇస్తున్నందుకు నిరసనగా తట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ నుండి రాజీనామాలు జరుగుతున్నాయి.డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం తట్టుపల్లి గ్రామ కాంగ్రెస్ నుండి ఏకంగా 100 మంది పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీల సభ్యులు తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసిన ఘటన కాంగ్రెస్ పార్టీ అంతర్గత బలహీనతను బట్టబయలు చేసింది. సీనియర్ లీడర్, గ్రామ స్థాయిలో గత 11 సంవత్సరాల నుండి పోరాడిన నాయకులు పక్కనపెట్టి, కాంగ్రెస్ పార్టీలో ఒక రోజు పని చేయని,పార్టీ సభ్యత్వం కూడా లేని వారికి సర్పంచ్ టికెట్ ఇవ్వడంతో ఆగ్రహించిన పార్టీ రాజీనామాలు చేసిన బీ. ఆర్. ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే డి. ఎస్. రెడ్యానాయక్ సమక్షంలో బి. ఆర్. ఎస్ పార్టీలో చేరారు.

**- డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అసమర్థ రాజకీయాలు!**

గ్రామంలో కాంగ్రెస్ బలహీన పడ టానికి కారణం ఒకటే ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ నా మాటే చట్టం నా అనుచరులకే టికెట్, కాంగ్రెస్ పార్టీలో నెత్రూ నాయక్ వర్గం వారికే టికెట్ ఇవ్వడే లేదని, ఆయన అడుగులకు మడుగులు వత్తె వారికే సర్పంచ్ పదవులు ఇస్తున్నారని, ఇదే పద్ధతి గ్రామ నాయకులు కొనసాగించడం వల్ల తాము విసిగిపోయామని

**- స్థానిక ఎన్నికల్లో పరిస్థితి దారుణం?**

కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకత్వం ఇక్కడ అసమ్మతి గ్రహించకుండా తప్పు చేసింది. ఎప్పుడు ఎమ్మెల్యే భజన చేసే జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు రేపటి వ్యతిరేక ఓట్లే గట్టిగా శిక్షిస్తాయని, కాంగ్రెస్ నాయకులు గ్రహించాలి.

# పాలేరులో కాంగ్రెస్ జోరు



**పాలేరు, డిసెంబర్.02.( నినాదం):** కూసుమంచి గ్రామ పంచాయతీ ఎన్నికల సమయం,దగ్గరపడుతుండటంతో పాలేరు నియోజకవర్గ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల నుంచి ఇరవై కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో మంగళవారం చేరాయి. తీర్థాల నుంచి 10 కుటుంబాల చేరిక ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పది కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నాయి. బోడా వెంకన్న ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. చేరిన వారిలో భూక్యా బాస్ నాయక్,భూక్యా మోతిలాల్, సీతల అనంత రాములు,సీతల వీరన్న,సీతల నాగరాజు, సీతల శంకర్,భూక్యా బాస్,తేజావత్ శివ, తేజావత్ సురేష్ తదితరులు ఉన్నారు. వీరికి ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. మంగళిబండ తండా నుంచి ఉప సర్పంచ్ సహా,అదేవిధంగా కూసుమంచి మండలం మంగళితండా నుంచి కూడా బీఆర్ఎస్‌కు చెందిన ఉప సర్పంచ్ తేజావత్ బాలకృష్ణ సహా మరో పది కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొన్నారు. తేజావత్ సుబాస్, తేజావత్ నరేష్, బానోత్ శ్రీను,తేజావత్ శోభన్,తేజావత్ కృష్ణ, తేజావత్ గోపి,బానోతు సింహాద్రి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కూడా క్యాంపు కార్యాలయంలో తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తేజావత్ వెంకట్, తేజావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ గిరి తండా సర్పంచ్ అభ్యర్థిగా ధారావత్ సరోజిని నామినేషన్ దాఖలు..



**పాలేరు,డిసెంబర్2(నినాదం):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం శంకర్ గిరి తండా పంచాయతీ ఎన్నికల సమయం దగ్గర పడటంతో పాలేరు నియోజకవం మరింత వేడెక్కినాయి ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధారావత్ సరోజిని – దీప్లా నాయక్ మంగళవారం రోజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సరోజినీ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే శంకర్ గిరి తండా ని ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీర్చి దిద్దుతానని తెలిపారు.

## అమ్మ గూడెం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పొట్ట లక్ష్మి




**పాలేరు డిసెంబర్.02.( నినాదం):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గ్రామ పంచాయతీ ఎన్నికలు దగ్గర పడటంతో రాజకీయాల వేడి సెగ అంటుంది. పల్లెలో పట్నాలలో పండగ వాతావరణం తలపిస్తుంది,అమ్మ గూడెం గ్రామానికి చెందిన,గ్రామ సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న పొట్ట చంద్రశేఖర్ సతీమణి అయిన పొట్ట లక్ష్మి. మంగళవారం నామినేషన్ కార్యక్రమానికి భారీ ర్యాలీగా బయలుదేరటం జరిగినది. ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క ,అవకాశం ఇస్తే అమ్మ గుడెంని ఒక్క ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని గ్రామానికి కావాల్సిన అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని, గ్రామానికి కావాల్సిన కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## 4న హరిదా సరస్వతీ రాజ్ పురస్కారాల ప్రధానం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం) :** హరిదా సరస్వతీ రాజ్ సాహిత్య ఉత్స వం సందర్భంగా హరిదా రచ యితల సంఘం తరఫున హరిదా సరస్వతీ రాజ్ పురస్కా రాలను డిసెం బర్ 4న నవ్య భారతి గ్లోబల్ స్కూల్ లో ప్రధానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు ఘనపురం దేవేం దర్, బహుమతి ప్రదాత నవ్య భారతి గ్లోబల్ స్కూల్ అధినేత క్యాతం సంతోష్ కుమార్‌లు ప్రకటిం చారు. నిర్వహి స్తున్నట్లు తెలి పారు. తెలంగాణ రాష్ట్ర విశిష్ట సాహిత్య పురస్కా రాన్ని ప్రముఖ పరిశోధకులు విమర్శకులు డాక్టర్ సంగిశెట్టి శ్రీని వాస్, ఉత్తమ కథా రచయిత పురస్కారాన్ని డాక్టర్ కాలువ మల్లయ్య, ఉత్తమ వచన కవితా రచయిత చిందం రమేష్, మ హర్షి దయానంద సరస్వతి ద్విశతాబ్ది పురస్కారాలను ఆచార్య శ్రీధర, డాక్టర్ ఎం ఆనంద్ కుమార్ లను ఎంపిక చేసినట్టు ప్రక టించారు. జిల్లాలో సాహిత్యంలో సేవలందిస్తున్న సిర్పలింగం, మోత్కూర్ అశోక్ కుమార్, వితం ధనంజయ్, బట్టు శ్రీధర్ రాజు, రమేష్‌లకు జిల్లాస్థాయి సరస్వతీ రాజ్ హరిదా పురస్కారాలను ప్రదానం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా సినీ గేయ రచయిత వరికుప్పల యాదగిరి, కవులు డాక్టర్ చమన్, అనిల్ ప్రసాద్, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వర శంకరం తదితరులు హాజరవు తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమం. జిల్లాలోని సాహితీవేత్తలు సాహిత్యాభిమానులు తెలంగాణ ఉద్యమకారులు కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

## ముతాపురం కూటమి అభ్యర్థిగా ఏలూరి రామారావు నామినేషన్ దాఖలు



**పాలేరు డిసెంబర్. 02.( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముతాపురం లో సిపిఎం సిపిఐ టిడిపి బిఆర్ఎస్ బిజెపి బలపరిచిన కూటమి సర్పంచ్ అభ్యర్థిగా ఏలూరి రామారావు మంగళవారం భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే ముతాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలిపారు. ఈ నామినేషన్ సిపిఐ పార్టీ జిల్లా నాయకులు భాగం హేమంతరావు బిజెపి జిల్లా నాయకులు నున్నా రవికుమార్ సిపిఎం బిఆర్ఎస్ టీడీపీ పలు పార్టీల కూటమి నేతలు పాల్గొన్నారు.

# యూ.పి.హెచ్.సి. హెల్త్ సెంటర్‌ని ఆకస్మికంగా సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ.



**ఖమ్మం, డిసెంబర్ 02(నినాదం):** పట్టణంలోని వెంకటేశ్వర నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా . డి. రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూ.పి.హెచ్.సి. బిల్డింగ్ ను పరిశీలించి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారం సిబ్బంది హాజరు పరిశీలించారు. ఆశ డే నెలవారీ మీటింగ్ లను షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ నెలలో హెచ్.ఐ.వి./ ఎయిడ్స్, సుఖవ్యాదులు, రక్తదానం, సరఫరా పై అవగాహన కల్పించారా అని ఆశ నోడల్ పర్సన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఏ.ఎన్.సి రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్, ఇమ్యూనైజేషన్ మాతా శిశు సంరక్షణ కార్డ్ లో నమోదు చేసిన అంశాలను, ఈ నెలలో ( ఈ.డి.డి ) ప్రసవానికి వున్నవారి వివరాల లిస్ట్ ను పరిశీలించారు. ఆన్లైన్, ఆఫ్లైన్ రిపోర్టులను వెంటనే పంపించాలని, హెచ్.ఎం.ఐ.స్. పోర్టల్ లో అన్ని వివరాలను తప్పక నమోదు చేయాలనీ, విధుల్ని సక్రమంగా నిర్వర్తించాలని, ప్రజలకు వైద్య సేవలు వందకు వంద శాతం నిబద్ధతతో అందించాలని, సమయపాలన, క్రమశిక్షణ పాటించాలని ప్రభుత్వ ప్రసవాలను పెంచాలని , ఎన్.సి.డి. స్క్రీనింగ్ రెగ్యులర్ గా నిర్వహించాలని, ఓ.పి. సంఖ్య పెరగాలని, తెలిపారు. డా. దేవి శ్రీ, హెల్త్ సూపర్వైజర్ రజని, ఏ.ఎన్.ఎం.లు శారద, లక్ష్మి ప్రసన్న, రహీం బీ , సంధ్యా , కావ్య, శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ ఉమారాణి , ఫార్మాసి ఆఫీసర్ ముదస్సర్, నర్సింగ్ ఆఫీసర్ షమీమ్, ఆశ కార్యకర్తలు యూ.పి.హెచ్.సి. లో విధుల్లో వున్నారు.

# నిర్బంధాలతో పాలన సాగించలేరు

**అక్రమ అరెస్టులు పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టండి**

**ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయండి**

**కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**కొత్తగూడెం, డిసెంబర్2(నినాదం):** అక్రమ అరెస్టులతో పాలన సాగించలేరని, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో టూ టౌన్ పోలీసులు కాపు సీతాలక్ష్మిని హౌస్ అరెస్ట్ చేశారు. ఆమె స్పందిస్తూ.. ప్రజా పాలన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాల పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టకుండా, ప్రశ్నించే వారిని అరెస్టు చేయడంపై దృష్టి పెడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ సీఎం కొత్తగూడెంలో పర్యటిస్తున్నారని చెప్పారు. అరకొరగా ఇందిరమ్మ చీరలు ఇచ్చి ఆ చీరలనే కట్టుకొని సభకు రావాలని చెప్పడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ తరపున నామినేషన్ వేసిన మరిశెట్టి విజయ దుర్గ



**పాలేరు డిసెంబర్.02.( నినాదం):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గ్రామ పంచాయతీ ఎన్నికలు దగ్గర పడటంతో రాజకీయాల వేడి సెగ అంటుంది.పల్లెలో పట్నాలలో పండగ వాతావరణం తలపిస్తుంది, నేలకొండపల్లి గ్రామానికి చెందిన,ఐదో వార్డ్ అభ్యర్థిగా భారత కమ్యూనిస్టు పార్టీ తరపున మారి శెట్టి విజయ దుర్గ – మారి శెట్టి వెంకటేశ్వరావు,సతీమణి అయిన మంగళవారం నామినేషన్ ప్రక్రియ,కార్యక్రమానికి భారీ ర్యాలీగా బయలుదేరటం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క, అవకాశం ఇస్తే నేలకొండపల్లి గ్రామాన్ని ఒక్క ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని గ్రామానికి కావాల్సిన పలు అభివృద్ధికి కార్యక్రమాలు ముందుండి నడిపిస్తానని ,గ్రామానికి కావాల్సిన కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## నడ్డాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం) :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య, రసాయన, ఎరువుల శాఖ మంత్రి జెపీ నడ్డాకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ అర్వింద్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని నడ్డా కార్యాలయంలో సహచర పార్లమెంటు సభ్యులు డీకే అరుణ, రఘునందన్ రావు, గోడం నగేష్ లతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రెండ్రోజుల పాటు నవీపేట్ ప్రధాన రైల్వే గేట్ మూసివేత

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం) :** మరమ్మతులు కొనసాగుతున్న దృష్ట్యా నవీపేట వద్ద గల 188 నెంబర్ లెవెల్ క్రాసింగ్ రైల్వే గేటును డిసెంబర్ 3,4వ తేదీలలో మూసి ఉంచడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బి.శ్రీనివాస్ తెలిపారు. మరమ్మత్తులు, డబ్లింగ్ పనులు చేపట్టాల్సిన కారణంగా ఈ నెల 3 ఉదయం 6 గంటల నుండి ఆ మరుసటి రోజు అయిన 4వ తేదీ సాయంత్రం 6గంటల వరకు రైల్వే గేటు మూసి ఉంచబడుతుందని అన్నారు. 4వ తేదీన సాయంత్రం 6 గంటల అనంతరం రైల్వే గేటును తెరుస్తామని, రాకపోకలు యధావిధిగా పునరుద్ధరించబడతాయని తెలిపారు. ప్రయాణికులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, మరో రెండు రోజుల పాటు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరపాలని సూచించారు. నిజామాబాద్–బాసర మార్గంలో ప్రయాణించాల్సిన ద్విచక్ర వాహనదారులు కమలాపూర్ మహంతం, మొకనపల్లి, గుండారం మీదుగా, ఇతర వాహనదారులు కల్యాపూర్, సాటాపూర్, తాడ్ బిలోలి, ఫకీరాబాద్ మీదుగా రాకపోకలు సాగించాలని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బీ.శ్రీనివాస్ కోరారు.

# నాగారం డంపింగ్ యార్డును సందర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్





**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం) :** ఇందూర్ అర్బన్ అసెంబ్లీ పరిధిలోని నాగారం డంపింగ్ యార్డ్‌ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మంగళవార సందర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఈ డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బయో–మైనింగ్ ద్వారా శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్త వల్ల పరిసరాలకు చాలా సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ చెత్తను తొలగించడానికి బయో–మైనింగ్ పద్ధతి ఉపయోగిస్తున్నారన్నారు. దీనివల్ల పాత చెత్తను వేరు చేసి, శుభ్రపరచి, భూమిని తిరిగి ఉపయోగించుకునేలా చేస్తారని తెలిపారు. మొదట చెత్తపై ప్రత్యేక ద్రావణం పిచికారీ చేసి వాసనలు తగ్గిస్తారని, తర్వాత ట్రమ్మెల్ యంత్రం ద్వారా చెత్తను మూడు భాగాలుగా వేరు చేస్తారని తెలిపారు. ఎరువుగా ఉపయోగించే భాగం, కట్టడ పనులకు పనికొచ్చే భాగం, ఫ్యాక్టరీల కోసం ఇంధనంగా ఉపయోగించే ఆరీఎఫ్, మొతం 3,51,500 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేసే ప్రక్రియ త్వరలోనే పూర్తి అవుతుందని అధికారులు వివరించారు. ప్రస్తుతం 2 మిషిన్లు పనిచేస్తుండగా, అదనంగా మరో 2 మిషిన్లు అవసరం పడతాయి అవి త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ చర్యలతో ప్రాంతం శుభ్రపడి, నాగారం డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు.

## చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో గుండె పోటు వచ్చే ఆస్కారం ఎక్కువ

**ప్రముఖ కార్డియాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ జగదీష్ చంద్రబోస్**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం) :** చలికాలంలో చిన్న,పెద్ద అని తేడా లేకుండా గుండె సంబంధిత వ్యాధుల భారిన పడుతున్నారని నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జగదీష్ చంద్ర బోస్ పేర్కొన్నారు. వాతావరణంలో చలి తీవ్రతలో మార్పులు వచ్చినప్పుడు రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల రక్తపోటు పెరగడం, హృదయంపై ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు ప్రధాన కారణాలని తెలిపారు. ముఖ్యంగా తెల్లవారుజామున చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో గుండె పోటు వచ్చే ఆ స్కారం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. తక్కువ ఉష్ణోగ్రతల సమయంలో శరీరం వేడి నిలుపుకోవడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుందని, ఒత్తిడి వయసు పైబడినవారికి, ముందే గుండె వ్యాధులు ఉన్నవారికి, షుగర్, బీపీ, కొలెస్ట్రాల్ ఉన్నవారు ఎక్కువగా పడే ఆస్కారం ఉంటుందని తెలిపారు. చాలా మంది ఈ లక్షణాలను సాధారణ చలి అలసటగా భా వించి నిర్లక్ష్యం చేస్తారని, ఇది తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరించారు. చలికాలంలో ప్రతి ఒక్కరు పాటిం చాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు..తెల్లవారుజామున, రాత్రి వేళల్లో తీవ్రమైన చలిలో బయటకు వెళ్లడం తగ్గించాలి. శరీరాన్ని వేడిగా ఉంచేందుకు తగిన తగు దుస్తులు ధరించాలి. అలాగే షుగర్, బీపీ, కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా పరీ క్షిం చుకోవాలని, ఛాతి బరువుగా అనిపించడం, శ్వాస తీసుకోవ డంలో ఇబ్బంది, ఆకస్మిక చెమటలు, చేతికి/మోచేతికి నొప్పి వంటి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించి తగు చికిత్స తీసుకోవాలని చెప్పారు. ధూమపానం, మద్యపానం పూర్తిగా మానేయాలని సూచించారు. గోరు వెచ్చని నీరు, పోషకాహారం, తేలికపాటి వ్యాయామం చలికాలంలో గుండెకు రక్షణగా ఉంటాయన్నారు. చలికాలంలో గుండె వ్యాధుల లక్షణాలు చాలా వేగంగా ముదురే అవకాశాలు ఉన్నందున, ఏ చిన్న మార్పునైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తక్షణ వైద్య సేవలు అందించే ఆస్పత్రులను, వైద్యులను సంప్రదించాలని డాక్టర్ జగదీష్ చంద్రబోస్ సూచించారు.

## అంగన్వాడీ భవనంకు రంగులు వేసిన స్వామి వివేకానంద సేవా బృందం సభ్యులు



**కల్వకుర్తి, డిసెంబర్ 02 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీ అంగన్వాడీ భవనం కు మంగళవారం స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో సభ్యులు తమ స్వంత డబ్బులతో రంగులు వేసి కొత్త కళను తీసుకొచ్చారు. చాలా రోజుల నుంచి గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రం గోడలు పాతబడి ఉండటంతో స్వామి వివేకానంద సేవా బృందం సభ్యులు కలిసి సొంతంగా రంగులు కొనుగోలు చేసి గోడలకు నూతన రంగులు వేశారు. అనంతరం స్వచ్ఛ భారత్‌లో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రపరచినట్లు స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని మన చుట్టూ ఉన్న విద్యాలయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రానున్న రోజుల్లో స్వామి వివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. స్వామి వివేకానంద సేవా బృందం సభ్యులు చేసిన సామాజిక సేవా కార్యక్రమానికి అంగన్వాడి కేంద్రం టీచర్ ఫాతిమా బేగంతో పాటు గాంధీనగర్ కాలనీ వాసులు, అంగన్వాడి కేంద్రం బాలింతలు, గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా బృందం ఉపాధ్యక్షుడు మనీష్ గౌడ్,ప్రధానకార్యదర్శి లక్ష్మీనర్సింహా, సభ్యులు రోహిత్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి మిత్ర ఫౌండేషన్ కుర్చీలు, ప్లేట్లు బహూకరణ




**కల్వకుర్తి, డిసెంబర్ 02 (నినాదం) :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ పార్థసారథి థియేటర్ వద్ద గల అంగన్వాడీ కేంద్రానికి మంగళవారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు కుర్చీలు,అన్నం ప్లేట్లు బహుకరించినట్లు మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ నేత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుపేద పిల్లలకు అభివృద్ధి, ఆరోగ్యం,విద్య రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడమే మిత్ర ఫౌండేషన్ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ విద్యా వతి మిత్ర ఫౌండేషన్ సభ్యులకు కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర సభ్యులు రమేష్, వెంకటేశ్, నరేష్, కార్తిక్,తరుణ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్, అరవింద్, పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికై అజ్మీర తండా ఏకం...?

**ఏకగ్రీవానికి ఒక్క అడుగు దూరం మాత్రమే**

**మాకు డబ్బులు ఏమి వద్దు గ్రామ అభివృద్ధికి పని పనిచేస్తే చాలు...**



**కోదాడ/అనంతగిరి ( నినాదం):** ఆ గ్రామస్తుల ఆలోచన అద్భుతం... మాకు డబ్బులు వద్దు గ్రామ అభివృద్ధికి పని చేయండి చాలు...! అంటూ నడుం బిగించారు. అందరిలాగా ఓటుకి ఎంతిస్తారని లెక్కలు వెయ్యలేదు... ఎన్నో ఏండ్లుగా ఉన్న సమస్యను పరిష్కరిస్తే చాలు అంటూ ముందుకు వచ్చారు... మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఆ గ్రామం అనంతగిరి మండలం పరిధిలోని నూతనంగా ఏర్పడిన అజ్మీర తండా గ్రామపంచాయతీ... స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఇక్కడ ప్రజలు గ్రామానికి చెందిన ఓ అభ్యర్థికి అవకాశం ఇచ్చారు. అభ్యర్థిని గ్రామ అభివృద్ధికి మాత్రమే సహకరించమని గ్రామస్తులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదంటూ తేల్చి చెప్పారు. గ్రామంలో ఎప్పటినుంచో కలగా ఉన్న ఖానాపురం నుండి అజ్మీర తండా వరకు రహదారి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు... ఆ అభ్యర్థి గ్రామ ప్రజల కల నెరవేర్చినందుకు ముందుకు రావడంతో గ్రామస్తులు అందరూ ఏకమై సదరు అభ్యర్థికి ఏకగ్రీవం చేశారు. ప్రస్తుతానికి ఆ గ్రామం నుండి మరొకరు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసినప్పటికీ వారితో విత్డ్రా చేయించనున్నారు.. విత్డ్రా అనంతరం అధికారులు గ్రామపంచాయతీ ఏకగ్రీవం పై అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంటుంది... అభివృద్ధివపు అడుగులు వేసి మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న అజ్మీర తండా గ్రామపంచాయతీని మిగతా గ్రామాలకు కూడా ఆదర్శంగా తీసుకుని గ్రామ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని పలువురు రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.

# లేఅవుట్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 2 (నినాదం ):** లేఅవుట్ ప్రక్రియ పనులను నియమ నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .మంగళవారం ఆమె తన చాంబర్లో లే ఇరిగేషన్ , మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులు తహసిల్దార్లతో లేఔట్లపై సమావేశం నిర్వహించారు. లేఔట్లకు సంబంధించిన భూసేకరణ అనుమతులను జాగ్రత్తగా పరిశీలించాలని ,అనధికార లేఅవుట్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదన్నారు. భూ రికార్డులు, డ్రైనేజీ, రోడ్డు వేల్పులు, నీటిపారుదల మార్గాలన్ని శాస్త్రీయ పద్ధతిలో ఉండాలని చెప్పారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకొని అత్యవసర కాలువలు, ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిరక్షణపై రాజీపడకుండా, నీటి ముంపు ప్రమాదం లేకుండా మంజూరు చేయాలని, ముందు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. తాహసిల్దార్, మున్సిపల్ కమిషనర్లు అనుమతుల జారీ ప్రక్రియ వేగవంతం చేయడమే కాకుండా ఎవరైనా నియమాలను ఉల్లంగించి ఉంటే అలాంటి వారిపై పై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఇరిగేషన్ అఅధికారి నాగార్జున, ఆర్ అండ్ బి ఈ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,చిట్యాల మున్సిపల్ కమిషనర్, డిటిసిపిఓ కృష్ణవేణి హాజరయ్యారు.

## కోదాడ ప్రాంత వాసి మృతి

**కోదాడ (నినాదం):** కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంకు చెందిన సాధినేని దుర్గ (46) అనే మహిళ హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రిలో మృతి చెందింది. వివరాల్లోకెళ్తే సాదినేని దుర్గ అనే మహిళ హుజూర్నగర్ లోని ఓ పారు బాయిల్డ్ మిల్లులో బూడిద ఎగుమతి చేయడానికి కూలికి వెళ్తూ జీవనం సాగిస్తుంది కూలికి వెళ్ళిన సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో బూడిదలో పడడంతో తీవ్రమైన గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తం ఖమ్మం హాస్పిటల్కు తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోనిఉస్మానియాఆసుపత్రికి తర లించారుచికిత్స పొందుతూ మంగళవారం మరణించింది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

**ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు**

**అందుకు అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు**

**విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గేలా ఎంవోయూలు**

**గత ప్రభుత్వం తీరుతో 9వేల కోట్ల భారం**

**విద్యుత్ పొందుపుపై ప్రజల్లో అవగాహన**

**విద్యుత్ ఉత్పత్తి, పంపిణీపై సీఎం చంద్రబాబు సమీక్ష**



**అమరావతి, డిసెంబర్ 2(నినాదం):** ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించ కుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు. ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. . ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించిందని విమర్శించారు.

## అమరావతికి రెండో విడత భూ సమీకరణ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**అమరావతి, డిసెంబర్ 2(నినాదం):** ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలి కేబినేట్‌లో ఈభూముల సేకరణకు ఆమోదించారు. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమ్లలెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

## రాయలసీమ యూనివర్సిటీకి..
## రూ.7.92 కోట్లు విడుదల

**అమరావతి, డిసెంబర్ 2(నినాదం):** కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.7.92 కోట్ల అదనపు నిధులు విడుదలకు ప్రభుత్వం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ యూనివర్సిటీలో భవన నిర్మాణాల చెల్లింపులకు నిధులు వెచ్చించాలని సూచించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నత విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది.

## నడ్డాకు సిఎం, డిప్యూటి సిఎంల శుభాకాంక్షలు

**అమరావతి, డిసెంబర్ 2(నినాదం):** భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా జన్మదినం సంధ్భరంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆరోగ్యం, దీర్ఘాయుష్ష కోసం ప్రార్థిస్తున్నట్లు ట్వీట్ చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఆయన పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.'మీ నాయకత్వంలో భాజపా అనేక ఎన్నికల్లో విజయాలు సాధించింది. దేశవ్యాప్తంగా పార్టీ మరింత బలోపేతమైంది. మీ నాయకత్వ పటిమ, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## పరిశ్రమల రాకతో ఉద్యోగాలకు భరోసా

**అమరావతి, డిసెంబర్ 2(నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమల సృష్టికర్త అని బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. పరిశ్రమల రాకతో రాష్ట్ర ముఖచిత్రం మారనుందన్నారు. అమరావతితో రాజాధాని సమస్యతో పాటు, నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. కియా లాంటి పరిశ్రమలో వేలాది మంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఎంఎస్ఎంఈలతో రాష్ట్రానికి కుప్పలు తెప్పలుగా పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వైకాపా హయాంలో అభివృద్ధి పూర్తిగా దెబ్బతిందని అన్నారు.

## పెంచలయ్య హత్య దారుణం

**కఠినచర్యలు తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక డిమాండ్**

**అమరావతి, డిసెంబర్ 2(నినాదం):** నెల్లూరు జిల్లా ప్రజానాట్య మండలి కళాకారుడు కే పెంచలయ్యపై గంజాయి మాఫియా దాడి చేసి హత్య చేయడాన్ని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు కే యస్ లక్ష్మణరావు(మాజీ ఎమ్మెల్సీ) తవ్వా సురేష్, మద్యపానం, డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్.సూర్యనారాయణలు ఖండించారు. పెంచలయ్యను హత్య గావించిన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. గంజాయి, మత్తుమందులకు బానిసలై అనేకమంది విద్యార్థులు, యువత చదువులు, భవిష్యత్‌ను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఉద్యమించి, ప్రాణాలర్పించిన పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం భద్రతా, భరోసా కల్పించాలని వారు కోరారు. ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా మద్యపానం, డ్రగ్స్ పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని లక్ష్మణరావు, సురేష్, సూర్యనారాయణలు కోరారు.

## శ్రీశైలం టోల్‌గేట్ వద్ద
## రివాల్వర్ స్వాధీనం

**నంద్యాల, డిసెంబర్ 2(నినాదం):** శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టగా.. ఓ వ్యక్తి నుంచి 9 ఎంఎం పిస్టల్ ఒకటి బయటపడింది. దీంతో సదరు తుపాకీని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. విచారణ చేపట్టారు. కాగా.. రివాల్వర్ తీసుకువచ్చిన వ్యక్తిని మధ్యప్రదేశ్ వాసిగా శ్రీశైలం ఆలయ అధికారులు గుర్తించారు. ఆ రాష్ట్రానికి చెందిన సైబర్ క్రైమ్ ఎస్ఐఅని ఆయన పోలీసులకు చెప్పుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై విచారణలో భాగంగా.. సదరు వ్యక్తి నుంచి రివాల్వర్ సహా ఐడెంటిటీ కార్డును స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టినట్లు శ్రీశైలం సీఐ ప్రసాదరావు పేర్కొన్నారు.

## అమిత్ షాతో లోకేశ్ తదితరుల భేటీ

**మెంథా తుఫాన్ నష్టంపై వివరణ**

**త్వరగా సాయం కోరిన లోకేశ్**

**ఏవియేషన్ సిటీపై జీఎంఆర్ అధికారులతో చర్చ**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 2(నినాదం):** మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.. ఇప్పటికే ప్రాథమిక అంచనాలపై కేంద్రానికి నివేదిక చేరగా.. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ నష్టం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తుపాను నష్టాలపై మంత్రి నారా లోకేష్ పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుపాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్దరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే ఢిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఏపీ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యపై ఆగ్రహం





**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు బంద్**

**నెల్లూరు, డిసెంబర్ 2(నినాదం):** ప్రజానాట్యమండలి నెల్లూరు రూరల్ కార్యదర్శి, సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యను నిరసిస్తూ నెల్లూరు నగరంలో సిపిఎం, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బంద్ ప్రశాంతంగా సాగింది. స్థానిక గాంధీ బొమ్మ వద్ద గంజాయి డ్రగ్స్, మహమ్మారి దిష్టిబొమ్మను సిపిఎం నేతలు కార్యకర్తలు దహనం చేశారు. గంజాయిని తరిమికొట్టాలని ఈ సందర్భంగా వారి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలో పలు స్కూల్స్ యాజమాన్యాలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి. సిపిఎం పిలుపు మేరకు జరుగుతున్న ఈ బంద్‌కు వైసిపి, టిడిపి, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ, బిఎస్‌పి, ఇసికె, ఎంఆర్‌పిఎస్‌తో పాటు దళిత సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. నెల్లూరులో స్థానిక గాంధీబొమ్మ నుంచి విఆర్‌సి, మద్రాసు బస్టాండ్ మీదుగా ఆర్‌టిసి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు. బంద్ లో సిపిఎం ,సిపిఐ, సిపిఎంఎల్ ,న్యూ డెమోక్రసీ, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. వైసిపి, టిడిపి నాయకులు పాల్గొనకుండా మద్దతు ప్రకటించారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసుని అరెస్ట్ చేసి, వెంటనే విడుదల చేశారు. స్కూల్లు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు.

## ఐఎఎస్ అధికారి కూతురు బలవన్మరణం

- **ప్రేమించి పెళ్లి చేసుకుని కట్న వేధింపులకు బలి**



**గుంటూరు, డిసెంబర్ 2(నినాదం):** పెళ్ళైన కొద్ది నెలలకే ఓ ఐఏఎస్ అధికారి కుమార్తె ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరు జిల్లా తాడేపల్లిలో నివాసం ఉంటున్న సీనియర్ ఐఏఎస్ చిన్నరాముడు కుమార్తె మాధురి సాహితీబాయి(27) ఆదివారం రాత్రి తన గదిలోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుంది. నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం బుగ్గనపల్లి తండాకు చెందిన రాజేష్‌నాయుడిని 2025 మార్చిలో ఆమె ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. వివాహమైన మూడో నెల నుంచి భర్త తనను వేధిస్తున్నాడంటూ తల్లిదండ్రులకు ఆమె తెలియజేయగా, కుమార్తెను అక్కడి పోలీసుల సహకారంతో రెండు నెలల కిందట తాడేపల్లిలోని నివాసానికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఆమె పుట్టింటిలోనే ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆదివారం బలవన్మరణానికి పాల్పడింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. తల్లి లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిన్నరాముడు మీడియాతో మాట్లాడుతూ.. 'ఉద్యోగం ఉందని మోసం చేసి మా కుమార్తెను రాజేష్‌నాయుడు మహానందిలో రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నాడు. పెద్దల సమక్షంలో మళ్లీ పెళ్లి చేస్తామని చెప్పి అతడితో మా కుమార్తెను పంపాం. ఈ క్రమంలో ఆమెను అదనపు కట్నం తెమ్మంటూ రాజేష్ వేధింపులకు గురి చేశాడు. నీకు తానే దిక్కు, చంపేస్తానని బెదిరించేవాడు. కనీసం మాకు ఫోన్ చేయాలన్నా భర్త అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడ ఉండలేనని కుమార్తె చెప్పడంతో రెండు నెలల కిందట ఇంటికి తీసుకొచ్చాం. వచ్చిన నాటి నుంచి తన భర్తది నిజమైన ప్రేమ కాదని, అందుకే తీసుకెళ్లేందుకు రావడం లేదని కుమార్తె బాధపడుతూ ఉండేది. మాకు ఇలా దూరమవుతుందని అనుకోలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నరసాపురం, డిసెంబర్ 2(నినాదం):** నరసాపురం జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం .. నరసాపురం థామస్ బ్రిడ్జి వద్ద హైవే పై రోడ్డు దాటుతున్న గోపాలకృష్ణ (55) ను బైక్ ఢీకొట్టింది. అటుగా వెళ్తున్న నరసాపురం రూరల్ ఎస్సై టి. వెంకట సురేష్ క్షతగాత్రుడును పోలీస్ జీప్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు నామాని గోపాలకృష్ణ (55) మృతి చెందినట్లు నిర్ధారించారు.

## కేసులు ఎదుర్కొనే ధైర్యం లేక.. చంద్రబాబు అడ్డదారులు

**శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ**



**విజయవాడ, డిసెంబర్ 2(నినాదం):** తనపై ఉన్న అవినీతి కేసులను మూసివేయించడానికి సీఎం చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ.. ఒక పద్ధతి ప్రకారం కుట్రపూరితంగా వ్యవహరించి కేసులు మూసివేయిస్తున్నారంటూ దుయ్యబట్టారు. "ఆ కేసుల్లో ఫిర్యాదుదారులుగా ఉన్న అధికారులను బెదిరించి, భయపెట్టి వాటిని ఉపసంహరించు కునేలాచేస్తున్నారు. ఆ ఆరోపణలపై నిష్పక్షపాతంగా వ్యహరించాల్సిన దర్యాప్తు అధికారులు కూడా పూర్తిగా కేసుల మూసివేతకు సహకరిస్తున్నారు. తనపై ఉన్న కేసులను ఎదుర్కొనే ధైర్యం లేక చంద్రబాబు అడ్డదారులు తొక్కుతున్నారు." అని బొత్స మండిపడ్డారు. "తద్వారా వ్యవస్థలను కలుషితం చేసి, ప్రజాస్వామ్య వ్యవస్థలను అపహాస్యం చేస్తున్నారు. దేశంలో ఇంత బరితెగింపునకు దిగిన రాజకీయ నాయకుడ్ని ఎక్కడ చూడం. తన రాజకీయ జీవితం ప్రారంభం నుంచి కూడా చట్టం నుంచి ఈ రకంగా తప్పించుకోవడం చంద్రబాబుకి అలవాటే. అదే ఈసారి కూడా కొనసాగుతోంది. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుపై గవర్నర్ తక్షణం చర్యలు తీసుకోవాలి. అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవాలి. దర్యాప్తు సంస్థల స్వతంత్రతను కాపాడాలి" అని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## రైతులకు సంఘీభావంగా బుగ్గన పాదయాత్ర



**నంద్యాల, డిసెంబర్ 2(నినాదం):** రైతుల పక్షాన మరో పోరాటానికి వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. రైతులకు సంఘీభావంగా వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పాదయాత్ర చేపట్టారు. అరటికి గిట్టుబాటు ధరలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్యాపిలి మండలంలో క్షేత్రస్థాయిలో అరటి పంటలను బుగ్గన పరిశీలించారు. హుసేనాపురం నుంచి డి.రంగాపురం వరకు ఆయన పాదయాత్ర చేపట్టారు. ప్యాపిలీ మండలంలో దాదాపు 4వేల ఎకరాల్లో రైతులు అరటి సాగు చేస్తుండగా.. గిట్టుబాటు ధరలేక గెలలను పొలాల్లోనే వదిలేస్తున్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బుగ్గన రాజేంద్రనాథ్ డిమాండ్ చేశారు. "మొక్క జొన్నకు మద్దతు ధర 2400 ప్రకటించిన ప్రభుత్వం.. రైతుల దగ్గర నుంచి ఇంత వరకు కొన్న పాపాన పోలేదు. నాడు జగన్ ప్రభుత్వంలో రైతులకు సకాలంలో మద్దతు ధర, ఎరువులను అందించేవారు నేడు కూటమి ప్రభుత్వంలో అధ్వాన పరిస్థితి నెలకొంది. రైతుల బీమా కోసం ఏడాదికి దాదాపు రూ.1500 కోట్లు ఖర్చు చేశాం. ప్యాపిలిలో రూ.50 కోట్ల రూపాయలు ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్ ఏర్పాటు చేయడం కోసం శాంక్షన్ చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క ఇటుక కూడా వేయకుండా ఆపేశారు. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్ ఏర్పాటు చేసింటే నేడు దళారులు వచ్చి కొనుగోళ్లు జరిపేవారు. రైతులను పట్టించుకోకుండా ఐటీ, ఆర్టిఫీషియల్ టెక్నాలజీ అంటూ రైతుల సమస్యలను గాలికి వదిలేశారు. గత ప్రభుత్వంలో అన్నీ సౌకర్యాలు, ఏర్పాట్లు కల్పించడంతో అరటి పంట రైతులు విదేశాలకు ఎగుమతులు చేశారని స్పష్టం చేశారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం దిగొచ్చి రైతుల పక్షాన నిలబడి గిట్టుబాటు ధరలు కల్పించాలి. రైతులకు ఎప్పుడూ అండగా ఉంటాం, రైతుల కోసం పోరాటం చేస్తాం" అని బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు.

## రాజకీయాల్లో చంద్రబాబు వింత పోకడ

**మాజీ మంత్రి పేర్ని నాని**




**తాడేపల్లి, డిసెంబర్ 2(నినాదం):** దేశంలో తప్పుడు రాజకీయాలు చేయటంలో చంద్రబాబు దిట్ట.. ఎప్పటికప్పుడు వింత పోకడలతో దిగజారుడు రాజకీయాలు చేస్తారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని దుయ్యబట్టారు. మంగళవారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లటం గతంలో చూశాం. ఇప్పుడు డబ్బు ఇచ్చి పదవులు కొనుక్కునే పరిస్థితి తెచ్చారు" అంటూ మండిపడ్డారు. "డబ్బులు ఇచ్చి రాజీనామా చేయిస్తారు. తర్వాత ఆ డబ్బులు ఇచ్చిన వారికి పదవులు ఇస్తారు. పదవులు కొనుక్కునే వారిని కూడా చంద్రబాబే చూస్తారు. ముందే బేరం మాట్లాడి అడ్వాన్స్ ఇచ్చి రాజీనామాను చేయిస్తారు. ఎన్టీఆర్ హయాం నుండి ఇలాంటి కుట్ర రాజకీయాలు చేయటం చంద్రబాబు కు అలవాటే. ప్రజాస్వామ్యం, చట్టం, విలువలు అనేవీ పట్టించుకోని వ్యక్తి చంద్రబాబు. ఇలాంటి నాయకులు వస్తారని రాజ్యాంగం రాసేటపుడు అంబేద్కర్ కూడా ఊహించి ఉండరు" అంటూ పేర్ని నాని చురకలు అంటించారు. "వైద్యం చేయించుకోకపోతే చచ్చిపోతాడని బెయిల్ తెచ్చుకున్న చంద్రబాబు ఇప్పటికీ ఆస్పత్రి కి వెళ్లలేదు. అధికారులను బెదిరించి తన మీద ఉన్న కేసులను మూయించేసుకుంటున్నారు. బెయిల్ ఉత్తర్వులను కూడా ఉల్లంఘించారు. అధికారాన్నిఅడ్డం పెట్టుకుని కేసులు మాఫీ చేయించుకుంటున్నారు. అమరావతిని చంద్రబాబు చంపేశారు. అసలైన కుట్ర దారు చంద్రబాబేనని రాజధాని రైతులే అంటున్నారు. అమరావతికి ఏ పరిశ్రమా రావటం లేదు. పెద్ద పెద్ద పరిశ్రమలన్నీ వైజాగ్ వెళ్తుంటే ఇక అమరావతిలో భూములకు రేట్లు ఎలా వస్తాయి? ..హైవే నిర్మాణం చేస్తూ జగన్ రైతులకు మేలు చేశారు. ప్రధాన రోడ్డుకు పక్కనే చంద్రబాబు ఎలా ఇల్లు కట్టుకోగలిగారు?. రైతులకు ప్లాట్లు ఇవ్వకుండా మళ్ళీ రెండు విడత భూసమీకరణ ఎలా చేస్తారని రైతులే ప్రశ్నిస్తున్నారు. అధికారంలోకి వచ్చింది కేవలం కేవలం దోచుకోవటానికి, తమ మీద ఉన్న కేసులను మాఫీ చేసుకోవటానికే. దోచుకున్న సొమ్మంతా దుబాయ్‌లో దాచుకుంటున్నారు. దొంగ సర్టిఫికేట్ తెచ్చుకున్నంత మాత్రాన చంద్రబాబు పునీతుడు కాదు. కచ్చితంగా చంద్రబాబు మీద ప్రకృతి తిరగపడుతుంది. అప్పుడు ఇవే కోర్టులు చంద్రబాబును జైలుకు పంపుతాయి ..గోదావరి జిల్లాలో కొబ్బరి చెట్ల చనిపోవటంపై శాస్త్రవేత్తలతో పరిశోధన చేయించాలి. రైతులతో పాటు కొబ్బరి చెట్లకు కూడా ఊపిరి పోయాలి. ప్రజల అవసరాలు తీర్చటం చేతకాకే పవన్ ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు. లోకేష్ విమానాలు ఎలా తిరుగుతున్నారు. రూ.50 కోట్ల విలువైన భూమిని ఎకరా 99 పైసలకే తీసుకున్న వారు పెడుతున్నారా?. లోకేష్ బినామీలు ఖర్చు పెడుతున్నారా?. ఎవరు డబ్బు ఖర్చు చేస్తే విమానాల్లో తిరుగుతున్నారో లోకేష్ చెప్పాలి. చంద్రబాబు బినామీ పేరుతో హెలికాప్టర్ కొన్నారు. మరి లోకేష్ వాడుతున్న విమానాలకు డబ్బు ఎవరు కడుతున్నారు?. వారానికి రూ.20 లక్షల ఖర్చు ఎవరు చేస్తున్నారో చెప్పే దమ్ముందా? చంద్రబాబు అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకున్నారు. దీనిపై నేనే స్వయంగా ఆర్టీఐ ద్వారా అడిగి రెండేళ్లయినా ఎందుకు ఇవ్వటం లేదు?. పవన్ కళ్యాణ్ సినిమా మ్యాట్నీకే ఎవరూ వెళ్లటం లేదు. నిర్మాతలు రోడ్డున పడ్డారు. ఇప్పటివరకు జీఎస్టీ కూడా నిర్మాతలు చెల్లించలేదు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు దుర్మార్గపు విషపు ప్రచారాలను జనం నమ్మారు. ఇప్పుడు వారి మోసాన్ని జనం గ్రహించారు. తగిన సమయంలో తగిన గుణపాఠం నేర్పుతారు" అని పేర్ని నాని అన్నారు.

## అఖండ-2 టిక్కెట్ ధరల పెంపు

- **ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**




**నరసాపురం, డిసెంబర్ 2(నినాదం):** బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అఖండ2: తాండవం' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఈనెల 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'అఖండ2' టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.సింగిల్ స్క్రీన్‌లో రూ.75, మల్టీ ప్లెక్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) ధర పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. డిసెంబరు 4న రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్యలో ప్రీమియర్‌కు కూడా అనుమతి లభించింది. ఈ టికెట్ ధరను రూ.600గా (జీఎస్టీతో కలిపి) నిర్ణయించారు. రోజుకు ఐదు షోలతో పాటు, పెంచిన ధరలు విడుదల తేదీ నుంచి 10 రోజుల పాటు అమల్లో ఉంటాయి.

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం !

సంపాదకీయం

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్ద కాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండిరటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియక పోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉ న్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

## ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదిని మండిపడ్డ విపక్షం

## దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్

## అసవరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా




**న్యూఢిల్లీ, నినాదం:**

పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డు తగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడిరది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది. సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణు గోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ`ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడిరచింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన ఫోన్‌ను, మొత్తం మన ప్రైవేటు జీవితాన్ని స్వాధీనం చేసుకుంటాడని కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే విపక్షాలు పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం సృష్టించొద్దని, అన్ని అంశాల పైనా చర్చించేందుకు సిద్ధమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ విమర్శలను తోసిపుచ్చారు. కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. ఆ యాప్‌ను వాడాలనుకోక పోతే.. మొబైల్ ఫోన్ వినియోగదారులు దానిని తొలగించే ఆప్షన్ ఉందని వెల్లడిరచారు. మీరు దానిని కొనసాగించాలని అనుకుంటే.. మీ ఫోన్‌లో ఉంచుకోవచ్చు. డిలీట్ చేయాలనుకుంటే చేసేయొచ్చు. మీరు ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఎన్నో యాప్‌లు ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి. అవి వద్దనుకుంటే తొలగించుకుంటాం కదా. ఇది యూజర్ల రక్షణకు సంబంధించిన అంశం. ఇందులో తప్పనిసరి ఏమీ లేదు. మీరు రిజిస్టర్ కాకపోతే.. అది అచేతనంగా ఉండిపోతుంది. డిలీట్ కూడా చేసుకోవచ్చు. అయితే మోసం నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒక యాప్ ఉందని ప్రతిఒక్కరికీ తెలియదు. కాబట్టి ఆ సమాచారాన్ని వెల్లడి చేయడం ప్రభుత్వ బాధ్యత‘ అని మంత్రి వెల్లడిరచారు. ఫోన్ తయారీదారులకు ఆదేశాలు జారీ చేయడం వెనకగల కారణం ఇదేనన్న ఉద్దేశంలో సమాధానం ఇచ్చారు.

# అవరోధాలు దాటి... ఆత్మవిశ్వాసంతో ముందుకు:

**సమాజంలో ప్రతి వ్యక్తీ గౌరవంగా జీవించే హక్కును కలిగి ఉంటారు. అయితే శారీరకంగా లేదా మానసికంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్న వారిని మనం గతంలో 'వికలాంగులు' అని పిలిచేవాళ్ళం. కానీ వారిలో దాగి ఉన్న అంతర్గత శక్తిని, ప్రత్యేక ప్రతిభను గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారిని 'దివ్యాంగులు' అని సంబోధించడం ఒక సామాజిక మార్పుకు నాంది పలికింది. దివ్యాంగులు అంటే కేవలం కాళ్లు, చేతులు లేనివారు మాత్రమే కాదు, దృష్టి లోపం, వినికిడి లోపం, మానసిక వైకల్యం, చలన సంబంధిత సమస్యలు ఉన్నవారందరూ ఈ కోవలోకి వస్తారు. 1995 నాటి చట్టం ప్రకారం కేవలం ఏడు రకాల వైకల్యాలను మాత్రమే గుర్తించగా, 2016లో వచ్చిన నూతన చట్టం ప్రకారం 21 రకాల వైకల్యాలను భారత ప్రభుత్వం గుర్తించింది. ఇందులో ఆసిడ్ దాడి బాధితులు, పార్కిన్సన్స్ వ్యాధిగ్రస్తులు కూడా చేర్చారు.**



భారతదేశంలో దివ్యాంగుల జనాభా గణాంకాలను పరిశీలిస్తే, 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో దాదాపు 2.68 కోట్ల మంది దివ్యాంగులు ఉన్నారు. ఇది దేశ మొత్తం జనాభాలో సుమారు 2.21 శాతంగా ఉంది. ఇందులో స్త్రీ, పురుషుల నిష్పత్తిని గమనిస్తే, మొత్తం దివ్యాంగులలో పురుషులు 56 శాతంగా ఉండగా, స్త్రీలు 44 శాతంగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే అత్యధిక శాతం దివ్యాంగులు నివసిస్తున్నారు. ఇక అక్షరాస్యత విషయానికి వస్తే, జాతీయ సగటుతో పోల్చితే వీరిలో అక్షరాస్యత తక్కువగానే నమోదైంది. 2011 గణాంకాల ప్రకారం దివ్యాంగులలో మొత్తం అక్షరాస్యత 55 శాతంగా మాత్రమే ఉంది. ఉద్యోగ రంగంలో వీరి ప్రాతినిధ్యం చాలా ఆందోళనకరంగా ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్య చాలా తక్కువ. సుమారు 64 శాతం మంది దివ్యాంగులు నిరుద్యోగులుగా లేదా ఎటువంటి ఉత్పాదక పనుల్లో పాల్గొనలేని వారిగా మిగిలిపోతున్నారని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలలో వీరికి రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, అనేక బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోవడం విచారకరం.

### వివక్షను పారద్రోలాలి:

ఎన్ని చట్టాలు, పథకాలు ఉన్నప్పటికీ, సమాజంలో దివ్యాంగులు నేటికీ తీవ్ర వివక్షను ఎదుర్కొంటున్నారు. ఈ వివక్ష ప్రధానంగా మూడు రంగాలలో కనిపిస్తుంది. మొదటిది సామాజిక వివక్ష. ఇప్పటికీ మన సమాజంలో వైకల్యాన్ని పూర్వజన్మ పాపంగానో లేదా ఒక శాపంగానో చూసే ధోరణి గ్రామీణ ప్రాంతాల్లో ఉంది. వారిని శుభకార్యాలకు దూరంగా ఉంచడం, వారి సామర్థ్యాన్ని తక్కువ అంచనా వేయడం జరుగుతోంది. రెండవది నిర్మాణాత్మక వివక్ష. నేటికీ అనేక ప్రైవేటు సంస్థలు, ప్రైవేటు పాఠశాలలు, ఏటీఎంలు, బస్సుల్లో ర్యాంపులు లేకపోవడం వల్ల వారు ఇతరుల సహాయం లేకుండా కదలలేని పరిస్థితి ఉంది. మూడవది విద్యా, ఉద్యోగ వివక్ష. ప్రధానంగా ప్రభుత్వేతర పాఠశాలల్లో దివ్యాంగ పిల్లలను చేర్చుకోవడానికి యాజమాన్యాలు వెనుకాడుతున్నాయి. అలాగే ఉద్యోగాలలో వారు పని చేయలేరేమో అనే అపోహతో అర్హత ఉన్నప్పటికీ అవకాశాలు నిరాకరిస్తున్నారు.

### సామాజిక స్పృహ అవసరం:

ఈ సమస్యలను అధిగమించడానికి కేవలం ప్రభుత్వ కృషి మాత్రమే సరిపోదు, సామాజిక దృక్పథంలో మార్పు రావాలి. ముందుగా 'చేతకాదు' అనే భావన నుండి 'చేయగలరు' అనే నమ్మకాన్ని వారిలో, సమాజంలో కలిగించాలి. ప్రభుత్వ భవనాలు, పార్కులు, సినిమా హాళ్లు, రవాణా వ్యవస్థలను పూర్తిగా దివ్యాంగులకు అనుకూలంగా మార్చాలి. సమ్మిళిత విద్య ద్వారా సాధారణ పిల్లలతో పాటే దివ్యాంగ పిల్లలు చదువుకునేలా ప్రోత్సహించాలి. దీనివల్ల చిన్నప్పటి నుండే పిల్లల్లో సమానత్వ భావన పెరుగుతుంది. ప్రైవేటు రంగంలో కూడా దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థలకు పన్ను రాయితీలు ఇవ్వడం ద్వారా ప్రోత్సహించవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా, వైకల్యం అనేది శరీరానికి సంబంధించినదే తప్ప, మనసుకు లేదా ప్రతిభకు కాదనే సత్యాన్ని ప్రతి పౌరుడు గ్రహించాలి. అప్పుడే మనం నిజమైన అర్థంలో ప్రగతిశీల సమాజంగా ఎదుగుతాం.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**



# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

**సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం**
**రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం**
**పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు**
**రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే**
**అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం**
**పిసిసి సమావేశంలో సిఎం రేవంత్ కీలక ప్రసంగం**




**హైదరాబాద్, నినాదం:**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే పక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ `2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన డిసెంబర్‌లో జరుగుతుందని వెల్లడిరచారు. ఇవ్వకపోతే తెలంగాణ ప్రజల రియాక్షన్ బీజేపీ చూస్తుందని వ్యాఖ్యానించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడుతూ.. రాజకీయాల్లో కాళ్లకు కట్టెలు పెట్టడం సహజం. కానీ అక్కడే ఆగిపోవద్దు, ముందుకు సాగాలని కార్యకర్తలకు హితబోధ చేశారు.తాను సీఎం అయ్యేముందు కొంతమంది పై కోపం ఉన్నా, ఇప్పుడు పనిపై దృష్టి పెట్టి సైలెంట్‌గా ముందుకు సాగుతున్నానని చెప్పారు. కాంగ్రెస్‌లో విభిన్న మనస్తత్వాలు ఉన్నప్పటికీ, మంచి అభిప్రాయం, మంచి ఉద్దేశాలు మాత్రం ఏకంగా ఉండాలని సూచించారు. ఇక చివరలో.. రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత మనదే. నేను సీఎం కావచ్చు, కానీ ఆ పదవులు పొందడం నిజమైన కష్టమే. ఆ విలువ మీకు తెలుసు. అందరం కలిసే పని చేసినప్పుడే కాంగ్రెస్ బలపడుతుందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్రాన్ పరిస్థితిపై ఆందోళన

**రోడ్డుపైకి వచ్చిన పార్టీ కార్యకర్తలు**
**రావల్పిండిలో ఆందోళనలు..**
**నిషేధాజ్ఞలు అమలు**

**లాహోర్ :**
పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతి చెందినట్లు వస్తోన్న వార్తల నేపథ్యంలో పాక్‌లో ప్రజాందోళన మిన్నంటింది. ఇమ్రాన్ ఖాన్‌ను ఎందుకు దాస్తున్నారంటూ ప్రజలు రోడ్డెక్కింది ఆందోళనకు దిగారు. దీంతో రావల్పిండిలో తీవ్ర ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి. అయితే ఇమ్రాన్ మృతిని ఆ దేశ ప్రభుత్వం ఖండిరచిన సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్‌ఖాన్‌ను చూసేందుకు ఆయన కుటుంబసభ్యులను అనుమతించకపోవడం, అతని ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంగళవారం మాజీ ప్రధానికి అనుకూలంగా భారీ ర్యాలీకి రంగం సిద్ధం చేశారు. ఆందోళనకారులను అడ్డుకొనేందుకు ప్రభుత్వం రావల్పిండిలో సెక్షన్ 144 విధించింది. ప్రజా భద్రత దృష్ట్యా బుధవారం వరకు అన్ని బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని గ్రూపులు రావల్పిండిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ వెల్లడిరచింది. ఈ పరిణామాల వేళ ఇమ్రాన్‌ఖాన్ కుమారులు ఖాసీం, సులేమాన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ తండ్రి విషయంలో ఏదో జరగకూడనిది జరిగినట్లు అనుమానం వ్యక్తంచేశారు. ఆయన సురక్షితంగా ఉన్నారా, లేదా? ఆరోగ్యంగా ఉన్నారా, మరణించారా అనే విషయాలు వెల్లడిరచకుండా జైలు అధికారులు తమను మానసికంగా హింసిస్తున్నారన్నారు.

## శీతాకాలంలో ఈ పండ్లు తినడం
# విషంతో సమానం..! ఎందుకంటే..

పుచ్చకాయ, కీర దోస, మస్క్ మిలాన్ వంటి పండ్లు శరీరాన్ని చల్లబరుస్తాయి. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నప్పుడు శీతాకాలంలో ఈ పండ్లు జీర్ణం కావడం కష్టం. ఇది శ్లేష్మం పెంచుతుంది. ఇది జలుబు, గొంతు నొప్పి పెంచుతుంది. దీనిలోని అధిక నీటి శాతం చల్లని వాతావరణంలో శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది.





పైనాపిల్ సున్నితమైన పండు. శీతాకాలంలో ఈ పండును ఎక్కువగా తినడం వల్ల గొంతు నొప్పి, నోటి పుండ్లు, అలెర్జీలు వంటి సమస్యలు వస్తాయి. శీతాకాలంలో దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

అరటిపండ్లు చలి కాలంలో శ్లేష్మాన్ని పెంచుతాయి. చాలా మందికి ఉదయం అరటిపండ్లు తిన్న తర్వాత శరీరం బరువుగా అనిపిస్తుంది. అందుకే శీతాకాలంలో వాటి తీసుకోవడం పరిమితం చేయడం మంచిది.



ద్రాక్ష శరీరాన్ని చల్లబరుస్తుంది. తరచుగా దగ్గు, జలుబుకు కారణమవుతుంది. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, శీతాకాలంలో వీటిని అధికంగా తీసుకోవడం హానికరం.



శీతాకాలంలో ఏ పండ్లు తినాలంటే.. ఆపిల్, నారింజ, జామ, దానిమ్మ, కివి వంటి పండ్లు శీతాకాలంలో తినాలి. ఈ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. శరీరానికి వెచ్చదనం, శక్తిని అందిస్తాయి.



# గోరువెచ్చని నీటిలో కాళ్లు నానబెట్టే అలవాటు మీకూ ఉందా?

నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా కొంత మందికి పాదాల్లో తరచూ నొప్పి సంభవిస్తూ ఉంటుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొంద డానికి చాలా మంది పాటించే ట్రిక్.. వేడి నీటిలో ఉప్పు కలిపి అందులో కాసేపు పాదాలు ఉంచడం. ఈ ఇంటి చిట్కా చాలా వరకు ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే అందరికీ కాదు... కొన్ని సమస్యలు ఉన్నవారు వేడి నీటిలో పాదాలు అస్సలు ఉంచకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు వేడి నీటిలో పాదాలు ఉంచడం అంత మంచిది కాదు. న్యూరోపతి సమస్య కారణంగా వీరికి నీరు చాలా వేడిగా ఉన్నట్లు అనుభూతి చెందలేకపోవచ్చు. దీంతో కాళ్లపై కాలిన గాయాల ప్రమాదం పెరుగుతుంది.

పాదాలకు, కాళ్ళకు రక్త ప్రసరణ సరిగా లేని వ్యక్తులు వేడి నీటి స్నానాలకు కూడా దూరంగా ఉండాలి. అలాంటి వారి చర్మాన్ని వేడి నీరు దెబ్బతీస్తుంది లేదంటే గాయపరుస్తుంది. రక్త ప్రవాహంలో ఆకస్మిక మార్పు నొప్పి, వాపును పెంచుతుంది. చర్మ వ్యాధులు, గాయాలు, పుండ్లు ఉన్నవారు కూడా వేడి నీటి స్నానాలకు దూరంగా ఉండాలి. దీనివల్ల గాయాలు పగిలిపోయి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ముఖ్యంగా ఎగ్జిమా, సోరియాసిస్, ఫంగల్ ఇన్ఫెక్షన్ ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

గర్భిణీలు కూడా పాదాలను వేడి నీటిలో నానబెట్టడం మానుకోవాలి. ఎందుకంటే ఇది రక్తపోటును ప్రభావితం చేస్తుంది. శరీరం వేడెక్కే ప్రమాదాన్ని పెంచుతుంది. అలాగే అధిక రక్తపోటు (హై బీపీ) ఉన్నవారు కూడా వేడి నీటి షేక్‌లను తీసుకోకూడదు. వేడి నీరు.. గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది. రక్త ప్రవాహం, హృదయ స్పందన రేటు మార్పులు కారణం అవుతుంది.



# శ్రీకపిలేశ్వరాలయంలో కృత్తికా దీపోత్సవం

తిరుమల పర్వత సానువుల మధ్య సకల తీర్థాలనూ తన ఒడిలో కలుపుకొని ప్రవహించే కపిలా తీర్థం, అక్కడ వెలసిన శ్రీ కపిలేశ్వరాలయం అనాదికాలం నుండి శైవ పరంపర మహిమాన్వితమై పూజించ బడుతున్న ఋషి తపోభూమి. కపిల మహర్షి తపస్సుకు ప్రతీకగా నిలిచిన ఈ ప్రాంతంలో దీర్ఘకాలం తపస్సు చేసి పరమశివుని సాక్షాత్కారాన్ని పొందిన చరిత్ర పురాణాలలో ఎన్నో శ్లోకాల ద్వారా వెలుగు చూసింది. సత్య యుగపు చివరి భాగంలో ధర్మశాస్త్ర%–%యోగశాస్త్ర ప్రకాశకుడైన కపిలుడు ఒక సందర్భంలో, శివనామ స్మరణలో లీనమై ఉన్నప్పుడు పరమశివుడు అగ్నిజ్వాల స్వరూపంగా ప్రత్యక్షమై వరప్రసాదం అర్పించాడనే వృత్తాంతం ఈ క్షేత్రం పవిత్రతకు మూలాధారం. ఈ సంఘటన ఆ ప్రాంతానికి 'కపిలా తీర్థం' అనే నామకరణాన్ని తెచ్చిపెట్టిందని మహత్య శాస్త్రాలలో పేర్కొన బడింది. ఆ మహర్షి ధ్యానం వెలసిన ప్రాంతం శివతత్త్వ జ్యోతి రూపంగా మారి ఇక్కడ స్థాపితమైన శివలింగాన్ని 'కపిలేశ్వర స్వామి'గా ఆరాధించడం ప్రారంభ మయ్యింది.

అనంతకాలంగా ఆరాట భరితమైన భక్తి తరంగాలు మీదుగా నిలిచిన ఈ క్షేత్రంలో పూర్వకాలం నుండే దీపారాధనకు ప్రత్యేక స్థానం ఉంది. అగ్ని దేవుని కర్తృత్వం ద్వారా ప్రజ్ఞోదయం, శుద్ధి, జ్ఞానం పొందవచ్చనే భావన ఈ శైవ పూజలకు మూలం. కృత్తిక నక్షత్రం శివుని జన్మ నక్షత్రంగా శాస్త్రాలు గుర్తించడంతో ప్రతి కృత్తిక పర్వదినం శివ జ్యోతిని ఆరాధించే అపూర్వ సమయం. డిసెంబరు 3వ తేదీ తిరుపతిలో జరిగే కృత్తికా దీపోత్సవం అట్టి శివాకార దివ్యానుభూతిని ప్రత్యక్షంగా పొందే అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక క్షణం.


సాయంత్రపు తూర్పు చూపులతో మొదలై, గుడి గోపురంపై పతాకం కదలాడే చల్లని గాలి, పవిత్ర నదీ ప్రవాహపు ప్రతిధ్వని, గంటనాదాల అనుభూతి ఇవన్నీ ఆలయ ప్రాంగణాన్ని పరమ శాంతితో నింపుతాయి. ఈ సమయాన సాయంత్రం 5.30కు గర్భాలయంలో జరిగే దీపారాధనలో అర్చకులు శాస్త్రోక్తంగా గంధం, కుంకుమ, నూనెదీపాలు, అగ్నిమండలంతో శివలింగాన్ని చుట్టుముట్టి జ్యోతిస్వరూపాన్ని పునరుద్ధరిసారు. దీపారాధనలో అగ్ని త్రికోణ రూపంలో ప్రతిఫలించడం కేవలం శోభ కాదుబీ అది శైవాగమంలోని 'అగ్ని = జ్ఞానం' అనే ఆదిశాస్త్ర సారాన్ని వ్యక్తం చేస్తుంది. శివలింగాన్ని తాకే ఆ వెలుగు, వెంటనే భక్తుల హృదయాల్లో వెలిగే ఆంతర్య జ్ఞానం ఇవి రెండూ కలసిపోయి ఈ మహోత్సవానికి ఆధ్యాత్మిక పూర్ణతను అందిస్తాయి.

తరువాత ఆలయ శిఖరంపై వెలిగించే దీపారాధన ప్రత్యేక రహస్యార్థంతో నిండి ఉంటుంది. శిఖరం పైన వెలిగే దీపం, ఆకాశమునకు దేవతా దివ్యార్పణగా భావించ బడుతుంది. శిఖర దీపం దర్శించడమే శత పాపాల పరిహారమని స్కంద పురాణంలోని కపిలా మహత్యం అధ్యాయం పేర్కొంది. "శివజ్యోతి శిఖరం యత్ర, తత్ర నిర్మలతా శతగుణా" అని పురాణ వాక్యం చెప్తుంది అంటే శివుడి జ్యోతి శిఖరంపై వెలిగినపుడు భక్తుడిలోని దోషాలు నిర్మలమవుతాయని. ఈ జ్యోతి అగ్నిదేవుని శక్తి స్వరూపమైన కృత్తిక నక్షత్రానికి సంకేతంగా ఉండి, పరమశివుని జ్యోతి స్వరూపాన్ని ఆవిష్కరిస్తుంది.

ఈ కార్యక్రమానంతరం రాత్రి 7.30 గంటలకు పుష్కరిణి వద్ద ఏర్పడే జ్వాలాతోరణం కృత్తికా దీపోత్సవపు అత్యంత శోభాయమాన దృశ్యం. క్రమపద్ధతిలో





పుష్కరిణి పక్కన వరసవరసలుగా వెలిగించే అనేక దీపాలు ఒకే అగ్నిధారగా మారి ఆకాశాన్ని తాకినట్లు అనిపిస్తాయి. జ్వాలా తోరణంలో వెలిగే దీపాలు శివుని శక్తి, ప్రకాశం, తేజం, అనుగ్రహం అన్నింటి సమ్మిళిత రూపాన్ని ప్రతిబింబిస్తాయి. తీర్థం చెన్నుమీద మెరుస్తున్న ఆకాశ ప్రతిబింబంలో ఆ జ్యోతి వాలి పడినట్లు కనిపిస్తే, అది భక్తిలో మహాశాంతిని పుట్టిస్తుంది. యుగయుగాలుగా అగ్ని శక్తి బ్రహ్మాండానికి మూలమని వేదాలు చెప్పిన సిద్ధాంతం ఇక్కడ ప్రత్యక్షమవుతుంది జ్వాలా రూపంలో పరబ్రహ్మ తేజస్సు భక్తులకు దర్శనమిస్తుంది.

కృత్తికా దీపోత్సవం ఆచారంగా మాత్రమే కాక, శివభక్తి గాఢతను బోధించే సాత్విక సాంప్రదాయం. ఈ మహోత్సవం మనసులోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి ఆత్మజ్యోతి వైపు నడిపే శివ దీపిక. కపిలేశ్వరాలయపు ఈ వేడుకలో భాగమయ్యే ప్రతి భక్తులు కేవలం దీపాన్ని చూడడం కాదుబీ తమ జీవితాల్లో ఒక కొత్త ప్రకాశాన్ని ఆహ్వానించడం. జ్యోతి వెలిగినంతకాలం హృదయంలో శాంతి నిలుస్తుందని, శివుని అనుగ్రహం వ్యక్తిని ధైర్యవంతునిగా, ధర్మవంతునిగా మార్చుతుందని శైవ సిద్ధాంతం చెప్తుంది.

తిరుపతి కపిలేశ్వరాలయం కృత్తికా దీపోత్సవం ఆధ్యాత్మికానందానికి, భక్తి శ్రద్ధకు, పురాణ స్మృతి పునరుజ్జీవనానికి ప్రతీక. అగ్నిజ్వాలలు వెలిగే ఈ రాత్రి శివుని కృపా కటాక్షం భూమిపై ప్రత్యక్షమవుతున్నట్లుంటుంది. ఒక దీపం నుంచి ఎన్నో దీపాలు వెలిగినట్లే, శివభక్తిలో ఒక్క జ్యోతి హృదయంలో వెలిగితే, జీవితం అంతా శాంతి, జ్ఞానం, ధర్మం, దివ్యతతో నిండి పోతుందనే శాశ్వత సందేశమే ఈ పర్వదినం.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్..
9440595494

# రోజుకు రూ.2తో రూ.2 లక్షల బీమా పొందవచ్చు..
## చాలా చవక.. సింపుల్‌గా ఆన్‌లైన్‌లో ఇలా అప్లై చేసుకోండి

కరోనా తర్వాత హెల్త్, లైఫ్, యాక్సిడెంటల్ వంటి ఇన్స్యూరెన్స్ పాలసీలకు విపరీతంగా డిమాండ్ పెరిగిపోయింది. కరోనా సృష్టించిన విలయతాండవం వల్ల ఆరోగ్యంపై దృష్టి పెట్టేవారి సంఖ్య పెరిగిపోయింది.

దీంతో తమతో పాటు కుటుంబసభ్యుల సంక్షేమం కోసం హెల్త్, లైఫ్ ఇన్స్యూరెన్స్ లాంటి పాలసీలు తీసుకుంటున్నారు. దీంతో కొత్తగా అనేక బీమా సంస్థలు పుట్టుకొస్తున్నాయి. వీటితో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా పలు ఆరోగ్య బీమా స్కీమ్స్ తీసుకొచ్చింది. అందులో భాగమే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పాలసీ. కేవలం రోజుకు రూపాయిన్నర కంటే తక్కువ డబ్బుతో రూ.2 లక్షల బీమా అందిస్తోంది. పాలసీదారులు ఏదైనా కారణంతో మరణిస్తే కుటుంబానికి రూ.2 లక్షలు అందుతుంది. అద్భుతమైన ఈ పాలసీ వివరాలు ఇక్కడ చూడండి

ఎవరు అర్హులు?

భారతదేశంలో నివసించే ప్రతీఒక్కరూ దీనికి అర్హులు. వయస్సు 18 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎల్ఐసీతో పాటు అన్ని బ్యాంకులు ప్రభుత్వ అనుమతితో ఈ పాలసీని అందిస్తున్నాయి. బ్యాంకులను సంప్రదించి మీరు ఈ పాలసీ తీసుకోవచ్చు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో పాలసీ నడుస్తుంది. పాలసీదారుడు తప్పనిసరిగా సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉండాలి.






ప్రీమియం ఎంత..?

సంవత్సరానికి రూ.436 చెల్లించాలి. ఇవి ఆటోమేటిక్‌గా మీరు ఇచ్చే సేవింగ్స్ అకౌంట్ నుంచి ప్రతీ సంవత్సరం డెడిట్ అవుతాయి. పాలసీ తీసుకున్నాక ఏ కారణం చేతనైనా పాలసీదారుడు మరణిస్తే




కుటుంబానికి రూ.2 లక్షలు అందిస్తారు. ఈ పాలసీ తీసుకోవడానికి ఎలాంటి మెడికల్ టెస్టులు అవసరం లేదు. మీకు ఇష్టవచ్చిన బ్యాంకుకు వెళ్లి సులభంగా పాలసీ సులువుగా తీసుకోవచ్చు. పోస్టాఫీసులో కూడా తీసుకునే అవకాశముంది.

రెన్యూవల్ చేయకపోతే..

జూన్ 1 నుంచి మే 31 వరకు పాలసీ ఉంటుంది. జూన్ 21 తర్వాత మీ అకౌంట్లో నగదు లేక ఆటో డెబిట్ అవ్వకపోతే పాలసీ రెన్యూవల్ అవ్వదు. మళ్లీ మీరు పాలసీ తీసుకోవాలంటే కొత్తగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇంతకుముందు సంవత్సరం కట్టిన డబ్బులు తిరిగి రావు. కొత్తగా పాలసీ తీసుకున్నవారికి ఒక నెల వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. ఈ సమయంలో ప్రమాదవశాత్తూ మరణించినవారికి మాత్రమే బీమా వస్తుంది.

క్లెయిమ్ రేషియో..

ఇప్పటివరకు ఈ పాలసీలో 23.36 కోట్ల మంది నమోదు చేసుకున్నారు. 9,19,896 మందికి క్లెయిమ్ సెటిల్ చేశారు. దీని ద్వారా రూ.18.397 కోట్లను పాలసీదారుల కుటుంబసభ్యులకు అందించారు. ఇందులో 10.66 కోట్ల మంది మహిళా లబ్దిదారులు ఉండగా..7.8 కోట్ల మంది PMJFY అకౌంట్లదారులు ఉన్నారు.

# కొత్త ఇల్లు కట్టుకోవాలనుకునేవారికి గుడ్‌న్యూస్..

### ప్రభుత్వం నుంచి రూ.2.50 లక్షలు.. ఈ నెల 14 వరకే ఛాన్స్

తమ కంటూ ఒక సొంతిల్లు కట్టుకోవాలనేది ప్రతీఒక్క సామాన్యుడి కల. ఈ కలను నెరవేర్చుకునేందుకు కాయాకష్టం చేసి డబ్బులు పొగు చేసుకుంటారు.

సిమెంట్, ఇసుక, ఇనుము లాంటి ధరలన్నీ అధికం కావడంతో ఇప్పట్లో ఇల్లు నిర్మించుకోవాలంటే లక్షలకు లక్షలకు వెచ్చించాలి. అంత డబ్బులు సామాన్య ప్రజల దగ్గర ఉండవు. అందుకే ప్రభుత్వాలు సామాన్యుల సొంతింటి కలను సాకారం చేసేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోంది. ఈ పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వడంతో పాటు ఇల్లు కట్టుకోవాలనుకునేవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంత మొత్తంలో ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. అటువంటి పథకాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఒకటి. ఈ పథకం కింద ఇల్లు ఎలా నిర్మించుకోవాలో చూద్దాం.



దరఖాస్తు ఎలా అంటే..?

తాజాగా ఏపీ ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన, ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవడానికి గుడువును పొడిగించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ స్కీమ్‌ను అందిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఈ నెల 14వ తేదీ వరకు ఈ పథకంలో లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంతకుముందు నవంబర్ 30 వరకు గడువు ఇవ్వగా.. ఎక్కువమంది అప్లై చేసుకునేందుకు గడువు పొడిగించారు. గ్రామ, వార్డు సచివాలయానికి వెళ్లి అప్లికేషన్ పెట్టుకోవాలి. పీఎం అవాస్ యోజన %జూఋఎస్త్ర.అఅఎ.అఅ% వెబ్‌సైట్ ద్వారా కూడా అప్లై చేసుకునే అవకాశముంది. ఏపీలో 15.59 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు కేవలం 3 లక్షల మంది మాత్రమే ఇళ్లను మంజూరు చేయగా.. నాలుగేళ్లల్లో మిగతా ఇళ్లను మంజూరు చేయాలని చూస్తోంది.

సాయం ఎంత వస్తుంది..?

ఈ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు రూ.2.50 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు. ఇక స్థలం లేనివారికి 3 సెంట్ల భూమితో పాటు ఆర్థిక సహాయం అందిస్తారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండటంతో పాటు సొంతిల్లు ఉండకూడదు.

# చరిత్ర పొరల్లో దాగిన త్యాగధనుడు ఖుదీరాం
## స్వాతంత్ర్య సమరంలో తొలి బాంబు పేల్చిన ధీరుడు ఖుదీరాం
## నేడు ఖుదీరాం బోస్ జయంతి

భారత స్వాతంత్ర్య పోరాటం ఒకనాటిది, ఒక ఏటిది, ఒక దశాబ్దపుది, శతాబ్దపుది కాదు. అంతకన్నా ఎక్కువ సమయం కొనసాగిన నేపద్యం ఉంది. అనేక సాయుధ పోరాటాలు, అహింసా యుత పద్ధతిలో జరిగిన ఉద్య మాలు భారత స్వాతంత్ర్యో ద్యమంలో భాగాలు.

స్వాతంత్ర్య సమర యోధులు ఉద్యమాలు అనగానే

1857 విప్లవం మరిచిపోని మంగల్ పాండే, తాత్యా తోపే, బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడిన నిర్భయమైన రాణి లక్ష్మీబాయి, కిట్టూరుకు చెందిన రాణి చెన్నమ్మ, రాణి గైడిన్లు, చంద్ర శేఖర్ ఆజాద్, రామ్ ప్రసాద్ బిస్మిల్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు, గురు రామ్ సింగ్, పాల్ రామసామి, రాజేంద్ర ప్రసాద్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, బాబా సాహెబ్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, మౌలానా ఆజాద్, ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్, వీర్ సావర్కర్ వంటి లెక్కలేనన్ని మంది నాయకులు, గొప్ప వ్యక్తిత్వా లన్నీ స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గ దర్శకులు. అలా దేశమాత దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు, మహనీయులు తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారు. అందులో చక్రవర్తులు, సాయుధ వీరులు, యువకులు... ఎందరో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే త్యాగం చేశారు.

భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో రక్తం మరిగే అంశాలు, రోమాలు నిక్క పొడుచు కునే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. స్వేచ్ఛా భారతా వని కోసం అశువులు బాసిన ఎంతో మంది త్యాగధనుల చరిత్ర ఇప్పటి తరాల యువతకు ఎంతో ఉద్వేగ భరితంగా, మరెంతో ఉద్విగ్నంగా పరిణ మిస్తుంటుంది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పోరాట పటిమను, తెగువను, త్యాగాన్ని చూపించారు. ఎందరో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారు. ఈ అసంఖ్యాక స్వాతంత్ర్యోద్యమాల కాలంలో ఎందరో అమరవీరులు ఉన్నారు. ఇందులో చరిత్ర చాలామందిని గ్రంథస్థం చేయలేక పోయింది. చేసినా కొందరిని చరిత్ర మరుగున పడేసింది. అలా చరిత్ర పొరల మాటున ఉన్న వారిలో యువ కిశోరం ఖుదీరాం ముఖ్యుడు.

18ఏళ్ల నూనూగు మీసాల యువ ఖుదీరాం బోస్ దేశం గర్వించదగ్గ త్యాగాన్ని మరిచినా, యాదృచ్ఛి కంగా విస్మరించినా, దేశ స్వాతంత్ర్య చరిత్ర పరిపూర్ణం కానట్టే. ఖుదీరాం బోస్ భారతీయ స్వాతంత్ర్య సమర వీరులలో మొదటి తరానికి చెందిన అతిపిన్న వయస్కుడు. భారత దేశ వాసులను వేధించిన బ్రిటిష్ అధికారిపై బాంబు వేసిన మొదటి సాహస వీరుడు ఖుదీరాం. ఆ కారణంగా అతనిని ఉరితీసే నాటికి అతని వయసు కేవలం 18 సంవత్సరాల 7 నెలల 11 రోజులు మాత్రమే.



ఖుదీరాం పశ్చిమ బెంగాల్, మిడ్నాపూర్ జిల్లా హబీబ్‌పూర్‌లో 1889 డిసెంబర్ 3న జన్మించాడు. చిన్ననాటి నుంచి స్వాతంత్ర్య కాంక్షతో రగిలి పోయేవాడు. మొదట్లో అఖ్రా అనే విప్లవ సంస్థలో చేరాడు. తన నాయకత్వ లక్షణాలు, సాహసో పేతమైన స్ఫూర్తితో ఆ సంస్థలో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆయన టీచర్ సత్యేంపుదనాథ్ బోస్, భగవద్గీతలను స్ఫూర్తిగా తీసుకు న్నాడు. 1905లో బెంగాల్ విభజన అతడిలో బ్రిటిష్ ప్రభుత్వంపై మరింత కసి రేపింది. 16 ఏళ్ల వయసులోనే ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లను బాంబులతో పేల్చి వేశాడు.

1907 ఆగస్టు 26న ఒక కేసు విచారణ సందర్భంగా ఎంతోమంది యువకులు కోర్టు ముందర ఆసక్తిగా గుమికూడి ఉన్నారు. పరిస్థితి శాంతి యుతంగా ఉన్నప్పటికీ ఉన్నట్లుండి పోలీసులు లాఠీలను ప్రయోగించారు. ఈ వ్యవహారాన్ని అక్కడే ఉండి చూస్తున్న సుశీల్ కుమార్ సేన్ అనే 15 ఏళ్ళ యువకుడు భరించలేక ఆవేశంతో ఒక ఇంగ్లీష్ అధికారి ముక్కుమీద ఒక్కగుద్దు గుద్దాడు. వెంటనే పోలీసులు ఆ యువకుడిని అరెస్ట్ చేసి కోర్టుకు తీసుకెళ్లారు. ఈ కేసు విచారణ చేసిన జడ్జి కింగ్స్ ఫోర్డ్ అనే అధికారి చిన్నవాడన్న దయ లేకుండా సుశీల్ కుమార్ కు15 కొరడా దెబ్బలను శిక్ష విధించాడు. సాహస వంతుడైన ఆ యువకుడు ప్రతి కొరడా దెబ్బకు వందేమాతరం అని నినదించాడు.

ఆ సంఘటన తరువాత స్వతంత్ర వీరులంతా కింగ్స్ ఫోర్డ్ కు గుణపాఠం చెప్పాలని నిర్ణయించు కున్నారు. మానవ రూపంలో ఉన్న మృగమైన ఫోర్డ్ లాంటి వారు ఉన్నంత వరకు దేశభక్త వీరులకు కష్టాలేనని భావించి అతనిని చంపడానికి నిశ్చయించు కున్నారు.

1908 ఏప్రిల్ మొదటి వారంలో జుగాంతర్ అనే విప్లవ సంస్థకి చెందిన విప్లవ వీరులు కొందరు కలకత్తాలో ఒక ఇంటిలో రహస్యంగా సమావేశమై కింగ్స్ ఫోర్డ్ ను అంతం చెయ్యడానికి ఒక ప్రణాళిక రూపొందించి, అమలు చేయ సంకల్పించారు. ఆ సమావేశంలో అరవింద ఘోష్ కూడా ఉన్నారు. ఖుదీరాం బోసునూ, ప్రఫుల్ల చాకి అనే మరో నవ యువకుడినీ ఈ పనికై నియమించారు. 1908 ఏప్రిల్ 30 రాత్రివేళ వీరిద్దరూ ముజఫర్ పూర్ లోని యూరోపియన్ క్లబ్ కు ఒక బాంబు, రివాల్వర్ తీసుకొని వెళ్లారు. కింగ్స్ ఫోర్డ్ వాహనం క్లబ్ బయటకు రాగానే దానిపైకి బాంబును విసిరేసి ఇద్దరు పరిగెత్తి వెళ్లి పోయారు.

అయితే ఖుదీరాం, ప్రఫుల్లచాకిలు గమనించని విషయం... ఆ వాహనంలో కింగ్స్ ఫోర్డ్ లేక పోవడం.. అతని భార్య, కుమార్తెలు మాత్రమే ఉండడం. వారు బలి కావడం. ఒక రైల్వే స్టేషన్‌లో టీ తాగుతుండగా ఖుదీరాం బోస్‌ను పోలీసులు పట్టుకో గలిగారు. ఖుదీరాంను నిర్బంధించి రెండు నెలల పాటు విచారణ చేశారు. ముజఫర్ పూర్ బాంబు కేసులో ఫోర్డ్ భార్య, కుమార్తెల మరణానికి కారకుడైన ఖుదీరాంకు మరణశిక్ష విధించారు. 1908 ఆగష్టు 11న ఈ శిక్ష అమలు పరచ బడింది. పెదవులపై చిరునవ్వు చెదరకుండా ఖుదీరాం మృత్యువును ఆహ్వా నించాడు. దేశం కోసం బలిదానం చేశాడు. బోస్ పట్టుబడిన రైల్వే స్టేషన్‌కు ఖుదీరాం బోస్ పూసా అని ఈ మధ్యే పేరు పెట్టారు.

మాతృ భూమికోసం త్యాగం చెయ్యటం అందరికీ దొరికే అదృష్టం కాదు... అది నాకు లభించింది. అందుకు నేనెంతో గర్వ పడుతు న్నాను. అయితే నేను అనుకున్నది సాధించలేదు. క్రూరుడైన కింగ్స్ ఫోర్డ్ ను శిక్షించలేక పోయాను. అదే నా బాధ... అంటూ 1908 ఆగష్టు 19 ఉదయం ఒక చేతిలో భగవ ద్గీత పట్టుకుని, ఉరికంబం దగ్గరికి వెళుతూ, ఉరితాడు బిగించమని, తలారి ఉరితాడు బిగిస్తుండగా 'వందేమాతరం' అని తుదిశ్వాస విడిచి అమరుడైన దేశ భక్తుడు ఖుదీరాం.

75ఏళ్ళ స్వతంత్ర భారతం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న వేళ...అలనాటి వీరుల, త్యాగధనుల జీవిత చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. త్యాగ మూర్తుల జీవిత కథలు, వారి జీవన పోరాటాలు, నేటి, రాబోయే తరాలకు జీవిత పాఠం నేర్ప గలగాలి. ఆ ప్రయత్నం ప్రతి దేశవాసీ చేయాలి. వారి త్యాగ పరంపరలను తర్వాతి తరానికి బోధిస్తేనే చైతన్యం కలిగి, వారిని నిరంతరం ఉత్తేజ పరచ దానికి గత చరిత్ర సాక్ష్యంగా నిలవాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్
జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
03 డిసెంబర్ 2025
ninadam.in

## ఘనంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 2 (నినాదం) :** అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం హోమము బలి హరణము నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి జన్మదినం పురస్కరించుకొని స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బలిహరణం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ కు ఆలయ నిర్వాహకులు మర్యాదలతో ఆహ్వానం పలికి సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం, అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు నిమ్మ సుమతి, శారద, వెంకటరామిరెడ్డి, బాలకృష్ణ, రామ్ చందర్, రవి, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, డిసెంబర్ 2 (నినాదం):** అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా జరుపుకున్న కున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి శాల్వలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి. అల్వాల్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జార్జ్, చరణ్ గిరి, శోభన్ బాబు, ప్రేమ్ కుమార్, మల్లేష్ గౌడ్, లోకేష్, ప్రశాంత్ రెడ్డి, మోసిన్, సాజిత్, నందిని, పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ వాసులు టి.ప్రవళిక గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 2.50 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. నిజాంపేట్ వాసులు పి. కీర్తి కి 20 వేల సీఎంఆర్ఎఫ్ చెక్ మంజూరు చేయించి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెక్కులను లబ్దిదారులకు కొలను హనుమంత రెడ్డి ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ సిద్దనోల సంజీవ రెడ్డి, లక్ష్మణ్, అజాం తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్యపై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు పాటించండి

**ప్రభుత్వం స్పందించకుంటే**

**ప్రజలతో పెద్ద ఎత్తున పోరుబాట**

**మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరిక**





**జవహర్‌నగర్, డిసెంబర్ 2 (నినాదం):** జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను వెంటనే అమలు పరచాలని లేకుంటే డంపింగ్ యార్డ్ బాధిత గ్రామ ప్రజలతో పోరుబాటకు సిద్ధమవుతామని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ని మంగళవారం కార్పొరేషన్ బిజెపి నాయకులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఒకనాడు జనాలు లేనప్పుడు డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ లో ఏర్పాటు చేశారని అప్పుడు 3 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది పదివేల మెట్రిక్ టన్నుల వరకు చేరుకుందని, తద్వారా కాలుష్య కాసారంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తయారయిందని తెలిపారు. ఈ డంపింగ్ యార్డ్ సమస్య వల్ల జవహర్ నగర్, నారపల్లి, ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ కొనసాగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. డంపింగ్ యార్డ్ సమస్యపై బిజెపి ఆధ్వర్యంలో పోరాటం వల్ల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసిందని అప్పటి ప్రభుత్వం 2017 వ సంవత్సరంలో నగరం నాలుగు వైపులా చెత్త డంపింగ్ యార్డ్లు ఏర్పాటు చేస్తామని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు అఫిడవిట్ దాఖలు చేసిందని కానీ ఇంతవరకు ఆ ఆదేశాలు అమలు చేయలేదని పేర్కొన్నారు. 2021, 2022, 2025, సంవత్సరాలలో మూడు సార్లు గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును కూడా ఈ ప్రభుత్వము పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. చెత్త లారీలు కప్పు లేకుండా తిరగటం వల్ల ఆ చెత్త మొత్తం ప్రజల మీదికి రావడం వల్ల తీవ్ర కాలుష్యంతో పాటు ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ముఖ్యంగా వాసనతో శ్వాసకోశ వ్యాధులు కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయని తెలిపారు . ఈ డంపింగ్ యార్డ్ సమస్య వల్ల గాలి కాలుష్యం, నీరు కాలుష్యం, వాతావరణ కాలుష్యం తదితర కాలుష్యాలతో డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల 12 కిలోమీటర్ల వరకు దీని ప్రభావంతో అనేక గ్రామాలు ఈ డంపింగ్ సమస్యను ఎదుర్కొంటున్నాయని తద్వారా ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారన్నారు. ఇక్కడ నివసించే ప్రజల ఇళ్లలో, ఫ్యాక్టరీలో పనిచేసే కడు పేద ప్రజలు అని, రెక్కాడితే గాని డొక్కాడని ఒక్కడు మీద కుటుంబాలన్నారు. కష్టపడి సంపాదించే ప్రతి పైసా హాస్పిటల్ కోసం ఖర్చు పెట్టాల్సిన దుస్థితి దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా నగరం నలుమూలల మినీ డంపింగ్ యార్డ్ లను ఏర్పరచి ఈ డంపింగ్ సమస్య నుండి ప్రజలను విముక్తి చేయాలని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల అమలు చేయకపోతే బిజెపి చూస్తూ ఊరుకో బోదని హెచ్చరించారు. ఇప్పటికే గుండ్ల చెరువు నుండి ఎదులాబాద్ చెరువు వరకు అన్ని చెరువులు ఈ డంపింగ్ యార్డ్ వల్ల కలుషిత మయ్యాయి అన్నారు. ఇప్పటికైనా గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే పార్లమెంట్ సమావేశాల తర్వాత ఇక్కడి ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విక్రం రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జెఎంసి అధ్యక్షులు కమల్, మహేందర్ యాదవ్, సంతోష్ గుప్తా, వేపుల సన్నీ, బొమ్మ యాదగిరి, మహిపాల్ రెడ్డి, అనిల్ గుప్తా, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి





**ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్**

**వికారాబాద్, డిసెంబర్ 2(నినాదం ):** వికారాబాద్ జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మోమిన్ పేట, నవాబుపేట మంగళవారం పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ల ఆవరణలను, స్టేషన్‌లోని రికార్డులను, రిసెప్షన్ వివిధ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ల నిర్వహణ మరియు సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోమిన్‌పేట గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఎంపిడిఓ కార్యాలయంలోని డిఆర్‌సి కేంద్రాన్ని సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. తదనంతరం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, ఆ పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా తమకు కేటాయించిన పోలింగ్ లొకేషన్ల యొక్క భౌగోళిక పరిస్థితులు, గత ఎన్నికల చరిత్ర, అక్కడ ఉన్న సున్నితమైన అంశాల గురించి ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, టీమ్ వర్క్ తో పని చేయాలని, ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు.


## కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా..

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, డిసెంబర్ 2 (నినాదం) :** కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి శివ నగర్‌లో 90 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్నో యేండ్ల నుండి తమ కాలనీ కి రోడ్డు లేక నరక యాతన పడుతున్నాం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డు మంజూరు చేయడం అభినందనీయం అని తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేకపూజలు



**అల్వాల్, డిసెంబర్ 2 (నినాదం) :** మచ్చ బొల్లారం అయ్యప్ప పట్లూరి సుప్రతిక్ యాదవ్ పడి పూజ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీశైలం యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్, కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల అధికారి



**వికారాబాద్, డిసెంబర్ 2(నినాదం ):** వికారాబాద్ జిల్లా వికారాబాద్, నవాబుపేట మండలాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను మంగళవారం ఎన్నికల సాధారణ ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్ బాషా పర్యవేక్షించారు. వికారాబాద్ మండలం సిద్దలూర్, నవాబుపేట మండలం ఏక్మామిడి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. అనంతరము కలెక్టరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని కాల్స్ వచ్చాయి, వివరాలు అడుగుతూ రిజిస్టర్ లో తప్పని సరిగా నమోదు చేయాలనీ సూచించారు. సాధారణ పరిశీలకులతో పాటు జిల్లా పంచాయతి అధికారి జయసుధ, డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ డి ఓ వాసు చంద్ర, డిప్యూటీ కలెక్టర్ పూజ ,ఎం పి డి ఓలు నవీన్ కుమార్, అనురాధ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై నేడు మహా ధర్నా

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ**




**అల్వాల్, డిసెంబర్ 2 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లుగా నిర్లక్ష్యానికి, నిరాధరణకు గురవుతున్న పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ వెల్లడించారు. మాసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ వద్ద ఉదయం 10 గంటలకు ఈ ధర్నా ప్రారంభమవుతుందని చెప్పారు. మంగళవారం బషీర్ బాగ్ లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విరాహత్ అలీ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పాత్రికేయులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని..పోరుబాట పడతామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాత్రికేయుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల అమలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారని చెప్పారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి , టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కార్యదర్శి వి.యాదగిరి, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు



**రంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 2 (నినాదం) :** మంగళవారం రంగారెడ్డి జిల్లా గ్లోబల్ సమ్మిట్ పనులను మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక వద్ద రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంత్రి సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ నెల 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేయాలని, ఎక్కడ పనులను పెండింగులో పెట్టకుండా వేగవంతగా పూర్తి చేయాలని, 6వ తేదీన డ్రై రన్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని, ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై సమీక్షించారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, మన అతిథులు, వారికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు, ప్రోటోకాల్ సెక్రెటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం):** గాజుల రామారం పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ తండ్రి కృష్ణా యాదవ్ ఇటీవల స్వర్గస్తులుకాగా మంగళవారం 125 – గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి ఆధ్వర్యంలో సుమారు 25 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన కుటుంబ సభ్యులు హెచ్ఏఎల్ కాలనీలోని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి వెళ్లి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పరుష కృష్ణ యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## కార్పొరేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం



**జవహర్‌నగర్, డిసెంబర్ 2 (నినాదం):** వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ శ్రీరామ్ నగర్లో యాట నర్సింగరావు (40) గత కొద్ది కాలంగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఎలాంటి పనిచేయకుండా సోదరుని ఇంట్లో ఉంటున్నాడు. ఈనెల 1వ తేదీన ఉదయం 9 గంటల సమయంలో తమ్ముడు దుర్గాప్రసాద్ పనికి వెళ్లగా నర్సింగరావు ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. సోదరుడు తిరిగి సాయంత్రం ఇంటికి రాగా తన అన్న నరసింహారావు కనిపించలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. సోదరుని ఆచూకీ కోసం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ శాఖ లైన్‌మెన్‌కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

**వికారాబాద్, డిసెంబర్ 2(నినాదం):** 2020 సంవత్సరంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో విద్యుత్ శాఖలో పనిచేసే లైన్‌మెన్ అబ్దుల్ జలీల్ ఎల్‌సి తీసుకోకుండా నిర్లక్ష్యంతో కుషారెడ్డి అనే యువకుడిని కరెంట్ పోల్‌పైకి ఎక్కించి, షాక్ తో అతని మృతికి కారణమయ్యాడు. ఈ కేసులో వాదోపవాదనలు విన్న వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ మరియు సెషన్స్ జడ్జి డా. ఎస్.శ్రీనివాస్ రెడ్డి నిందితునికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 25,000 జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం తెలిపారు. జరిమానా చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని చెప్పారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి పి. పి.సుధాకర్ రెడ్డి, మొదటి ధర్యాప్తు అధికారి అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, రెండవ ఐఓ అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ బి.భీమ్ కుమార్, బ్రీఫింగ్ అధికారులు ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ సత్యనారాయణ, ఎస్ఐ సి డి వో ఎల్.నరేందర్, ఏఎస్ఐ, లైసనింగ్ అధికారులు ఎస్. శ్రీనివాస్, ఎస్ఐ చంద్ర శేఖర్, ఏఎస్ఐ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యే మోసం

**స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు మృగ్యం**

**అడవిని తలపిస్తున్న హిందూ స్మశానవాటిక**

**ఆకుల సతీష్, నల్లా జై శంకర్ గౌడ్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం అయోధ్యనగర్‌కు ఆనుకుని ఉన్న హిందూ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలకు నోచుకోకుండా తలపిస్తున్న హిందూ స్మశానవాటికను ఆకుల సతీష్ బృందం మంగళవారం శ్మశానవాటికను పరిశీలించారు. పర్యటనలో వెలుగులోకి వచ్చిన అంశాలు అత్యంత దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్మశానవాటికలో తాగునీరు లేదు, బాత్రూమ్‌లు లేవు, హిందూ స్మశాన వాటిక ప్రాంగణం అడవిలా చెట్లు, పొదలతో నిండిపోయిందని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందు 42 లక్షలు ఖర్చు పెట్టి అభివృద్ధి చేశామని చెప్పుకున్నా, ఎలాంటి అభివృద్ధి కనిపించలేదని వాపోయారు. గతంలోనే నిర్మించి ఉన్న మూడు అడుగుల ఎత్తున గోడ పైననే కాంపౌండ్‌వాల్‌ను కట్టి, నిర్మాణ పనులన్నీ నూతనంగా చేసినట్టుగా చూపించి బిల్లులు పొందిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం బయటపడిందిపొందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకునే నాయకుడి స్వగ్రామంలోనే శ్మశానవాటిక పరిస్థితి ఇలా ఉండటం దారుణం, ప్రజలకు అవమానం అని ఆకుల సతీష్, నల్లా జై శంకర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ ను కలిసి వినతి పత్రం అందజేస్తామని శ్మశానవాటిక అభివృద్ధికి అత్యవసరంగా నిధులు మంజూరు చేయాలని, కనీస మౌలిక వసతులు వెంటనే కల్పించాలని వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, స్థానిక యువతతో కలిసి కొత్త కమిటీ ఏర్పాటు చేసి, వారి సూచనలతో శ్మశానవాటిక అభివృద్ధి చేయాలని ఆకుల సతీష్ టీం కోరారు. ప్రజల ప్రాథమిక అవసరాలను కూడా పట్టించుకోకపోవడం, శ్మశానవాటిక అభివృద్ధి పేరుతో తప్పుడు ప్రచారం చేయడం పూర్తిగా అంగీకారయోగ్యం కాదన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే నిర్లక్ష్యం కొనసాగితే స్థానిక ప్రజలతో కలిసి బహిరంగ నిరసనకు దిగుతామని ఆకుల సతీష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పులి బలరాం, వడ్ల లక్ష్మణ్, పున్నా రెడ్డి, అరుణ్ రావు ,చందు ,భీమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో
# పారమిత విద్యార్థి ప్రతిభ



**కరీంనగర్, డిసెంబర్ 2 (నినాదం):** నవంబర్ 29 నుండి 30 వరకు హైద్రాబాద్ జిల్లాలో తెలంగాణ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 10 వ సీనియర్స్ రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్ షిప్ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎ. అభినవ్ సాయి 73 కెజి కేటగిరి విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించాడని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంతరావు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎ. అభినవ్ సాయి ని పాఠశాల చైర్మన్ డా ఈ ప్రసాదరావు , పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వియుయం.ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్త రబీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు గోలి సుధాకర్ , సరిగొమ్ముల రాజులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల ఏకగ్రీవానికి కృషి చేయండి

**పదవుల కంటే ప్రజలే ముఖ్యం**

**గ్రామాల్లో సర్పంచుల గెలుపే నా ధ్యేయం**

**గ్రామ సమస్యలను నా దృష్టికి తీసుకురండి**

**సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రజలకు వివరించండి**

**కాంగ్రెస్ అభ్యర్థుల సమీక్ష సమావేశంలో ప్రణవ్**



**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి పేద ప్రజల అభ్యున్నతికి చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అందరూ ఐక్యత గా ఉండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి ఓటర్ ను కలుసుకొని ఓటు వేయమని కోరాలని, గ్రామాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వివరించాలని తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థులు గెలవడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పరశురామారావు తోట స్వప్న పొనగంటి మల్లయ్య మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం మానేద్దాం
# పర్యావరణాన్ని రక్షిద్దాం

**ప్లాస్టిక్ పై లోటస్ పాండ్ విద్యార్థుల ర్యాలీ**




**జమ్మికుంట, డిసెంబర్2 (నినాదం) :** పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఒక ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. "ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే నినాదాలతో ఈ ర్యాలీ స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది.. విద్యార్థులు స్వచ్ఛ పర్యావరణం కోసం ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పర్యావరణ హితమైన జూట్ బ్యాగులు, కాగిత సంచులు వాడాలని కోరుకున్నారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, వాయువులు కలుషితమవుతున్నాయి, జీవవైవిధ్యం నాశనమవుతోందని వారు పోస్టర్లు, ప్లకార్డుల ద్వారా సందేశాన్ని అందించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. పినాకిల్ ప్లస్ అకాడమిక్ విద్యా బోధనలో భాగంగా చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడం అత్యం త అవసరమని, ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో మంచి సందేశం వెళ్లిందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా జరిగే అనర్థాలు విద్యార్థులకు తెలుస్తాయని వారి కుటుంబంలో కూడా ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే నష్టాలను కుటుంబం లో తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పినాకిల్ ప్లేస్ అకాడమీకి ఇంచార్జ్ పుల్లూరి రాజ్యలక్ష్మి, అజర్ పాషా, టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష

**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం) :** ఇల్లంతకుంట వీణవంక మండల కేంద్రాలలో మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.వీణవంక ఇల్లందకుంట మండలాలకు చెందిన వివిధ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేవారు ఈ నెల 3 సుండి 5వ తేదీ వరకు తమ నామినేషన్ పత్రాలను నామినేషన్ దాఖలు చేసే క్లస్టర్ పరిధిలో గల గ్రామపంచాయతీ లో అందజేయవలసి ఉంటుంది. ప్రతి క్లస్టర్లో రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు మండల ఎంపీడీవోలు రాజేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా ఐదు క్లస్టర్లుగా విభజించి వివిధ గ్రామాల నుండి నామినేషన్లు వేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. దీనిలో భాగంగా ఇల్లందకుంట క్లస్టర్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు ఇల్లందకుంట శ్రీరాములపల్లి కనగర్తి, సిరి సేడు కాస్టర్లో సిరిసేడు, పాతర్లపల్లి, బోగంపాడు ,మర్రివానిపల్లి, మల్యాల కస్టర్లో మల్యాల, లక్ష్మాజిపల్లి ,వాగోడు రామన్నపల్లి, టేకుర్తి క్లస్టర్ పరిధిలో టేకుర్తి ,సీతంపేట, గడ్డివానిపల్లి ,చిన్న కొమిటిపల్లి, రాచపల్లి క్లస్టర్ లో రాచపల్లి ,మల్లన్న పల్లి, బూజునూరు, వంతడుపుల గ్రామాలకు చెందిన సర్పంచ్ అభ్యర్థులు ఆయా క్లస్టర్లో నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంటుందని తహసిల్దార్ దాసరి రాజు ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వీణవంక మండల కేంద్రంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా 6 క్లస్టర్లుగా విభజించి నామినేషన్లు స్వీకరించేందుకు సర్వం సిద్ధం చేశారు. చల్లూరు క్లస్టర్ పరిధిలో చల్లూరు, ఎల్బాక, మామిడాల పల్లి ఇప్పలపల్లి, గన్ ముక్కుల క్లస్టర్ పరిధిలో గన్ముకుల, బొంతుపల్లి కిష్టంపేట గంగారం, హిమ్మత్ నగర్ కస్టర్ పరిధిలో కొండపాక ,హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి, శ్రీరాముల పేట, కోర్కల్ క్లస్టర్ పరిధిలో కోర్కల్, దేశాయిపల్లి ,మల్లారెడ్డిపల్లి నరసింహులపల్లి, రెడ్డిపల్లి క్లస్టర్ పరిధిలో మల్లన్న పల్లె రెడ్డి పల్లి ,బ్రాహ్మణపల్లి, వల్బాపూర్ క్లస్టర్ పరిధిలో వల్బాపూర్, నర్సింగాపూర్, కనపర్తి , బేతి గల్, వీణవంక క్లస్టర్ పరిధిలో వీణవంక, రామకృష్ణాపూర్, లక్ష్మక్క పల్లి గ్రామాలుగా విభజించారు.



# కాంగ్రెస్ నేతల జోలికి వస్తే సహించేది లేదు

**పదేళ్లుగా పార్టీ జెండా గుండెల మీద పెట్టుకొని మోస్తున్నా..**

**అవినీతిపరుల బెదిరింపులకు భయపడేది లేదు**

**అవినీతి అక్రమ సంపాదనపై చర్చకు సిద్ధమాకాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్**

**బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరిన కాంగ్రెస్ మహిళ నేత**





**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం) :** పార్టీ అధికారంలో లేకుండా పది సంవత్సరాలు గా కాంగ్రెస్ జెండాను గుండెల పై పెట్టుకొని మోస్తున్నామని అక్రమ సంపాదనతో కోట్లు కూడా పెట్టుకున్న టీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని అవినీతిపై చర్చకు రావాలని బిఆర్ఎస్ నేతలకు సవాలు విసిరిన కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్. మంగళవారం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేణుక మాట్లాడుతూ, గత పదివేలుగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇసుక మాఫియాను పెంచి పోషించాడని ఎమ్మెల్యేను అడ్డం పెట్టుకొని నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నేతలు అక్రమంగా వెంచర్లు వేసి కోట్ల రూపాయలు సంపాదించారని ఆమె మండిపడ్డారు. మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాన్ని జెసిబి ల సహాయంతో లక్షలాది లారీలల ఇసుకను తరలించి మానేరును జల్లెడ పట్టారని ఇదంతా చేసింది టీఆర్ఎస్ నాయకులని ఆమె మండిపడ్డారు. దొంగే దొంగ అన్న చందంగా అవినీతి చేసిన టీఆర్ఎస్ నేతలు తనపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్న మహిళ నేతలు మొదటిసారి తనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎవరు చెబితే చేశారో పట్టణ ప్రజలు గ్రహిస్తున్నారని ఆమె అన్నారు. నాయిని చెరువు స్థలాన్ని కబ్జా చేసింది రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ భూములు కబ్జా చేసింది ఎవరో అందరికీ తెలుసునని మేము కష్టపడి పార్టీని నమ్ముకొని జీవిస్తున్నామని ఇప్పటికీ అద్దె ఇంట్లో ఉంటున్నామని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మాకు సముచిత స్థానం ఉందని మా గురించి మీరు బాధపడాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. నిజాలు మాట్లాడితే ఒక్కొక్కరి చరిత్ర మొత్తం బయట పెడతానని ఆధారాలు లేకుండా తనపై నిందలు వేస్తే ప్రజాక్షేత్రంలో పరువు తీస్తానని ఆమె హెచ్చరించారు. కడుపులో బిడ్డను పెట్టుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర మాది అని ప్రజల సొమ్మును పకడ్బందీగా కబ్జాలు చేసి కోట్లకు పరిగెత్తిన చరిత్ర మీద అని ఆమె తెలిపారు.

**నియోజకవర్గం అభివృద్ధి చేసింది ఈటల...**

హుజరాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి చేసింది ఈటల రాజేందర్ అని ఆయన మా పార్టీ కాకున్నప్పటికీ చేసిన అభివృద్ధిని మర్చిపోలేని రేణుక తెలిపారు. ఆ తర్వాత ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అభివృద్ధి సంక్షేమం అంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అలాంటి అభివృద్ధిని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పట్టుకొని ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే తాట తీస్తామని ఆమె హెచ్చరించారు. ఈటెల రాజేందర్ లేకపోతే ఇప్పుడున్న నాయకులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే వారని ఆమె అన్నారు. ఇంకొకసారి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై కూడా తాము పోరాటం చేశామని పట్టణ అభివృద్ధి కొరకు సమస్య ఎక్కడ ఉంటే అక్కడ పరిష్కారం కోసం పనిచేసిన చరిత్ర మాకే దక్కుతుందని ఆమె అన్నారు.

## కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 2 నినాదం:** చాంబర్ ఆఫ్ కామర్స్(వర్తక సంఘం) జగిత్యాల, హెూల్సేల్ అండ్ రిటైల్ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు మంగళవారం ఆర్థికంగా సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల డిఎస్పి రఘు చందర్ హాజరు కాగా బాధితులను పరామర్శించి వారికి అండగా జగిత్యాల స్థానిక వర్తకులు ఉంటారని అభయమిచ్చి పూర్తిస్థాయిలో సర్వము కోల్పోయి నిరాశ్రయులైన ఎనిమిది కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు డిఎస్పి చేతుల మీదుగా అందజేసి అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30 కుటుంబాలకు ఒక లక్ష రూపాయల విలువగల బట్టలు మరియు స్టీలు సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి దురదృష్టకర సంఘటన బాధాకరమైన విషయమని మాకు చేతనైన సహాయాన్ని అందజేస్తున్నామని మేము అందజేసిన నగదు ద్వారా మళ్లీ చిరు వ్యాపారాన్ని కొనసాగించుకొని వారి జీవితాలను ముందుకు సాగించుకునే ప్రక్రియ కు తోడ్పడాలని కోరుకుంటూ ప్రజలంతా ఆన్లైన్ వ్యాపారాలను ప్రోత్సహించకుండా స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలనియు స్థానిక అవసరాలకు స్థానిక వ్యాపారులు మాత్రమే పెద్ద మనసుతో సహకరిస్తారని కార్పొరేట్ వ్యాపార సంస్థలు లాభార్జన ధ్యేయంగా పనిచేస్తాయని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల డివిజనల్ పోలీస్ అధికారి రఘు చందర్ గారు మాట్లాడుతూ జగిత్యాల వర్తక సంఘం వారు వారి అనుబంధ భాగస్వామ్య సంఘాల సహకారంతో ఇంత పెద్ద ఎత్తున బట్టలు తదితర సామాగ్రి అందరికీ అందజేయడమే కాకుండా నగదు రూపేనా కూడా పూర్తిస్థాయిలో నిరాశ్రయులైన ఎనిమిది కుటుంబాలకు ఆర్థికంగా సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ , జగిత్యాల జిల్లా ఏజెన్సీస్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పూటూరి నవీన్, జగిత్యాల హెూల్ సేల్ అండ్ కిరాణా వర్తక సంఘ అధ్యక్షులు శీల శ్రీనివాస్, ఇత్తడి అండ్ స్టీల్ వ్యాపారుల సంఘ కార్యదర్శి ఉప్పుగండ్ల రవీందర్ , గరిపెల్లి సంపత్ కుమార్ మరియు జిల్లా రంజిత్ భోనగిరి వాసు (ఫర్టిలైజర్స్), అయిండ్ల రాజిరెడ్డి, సూర రంజిత్, కోటగిరి సంజయ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్‌ని సన్మానించిన టీఎన్జీవో సంఘం



**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం):** ప్రజాసేవ, పరిపాలన, వినూత్న కార్యక్రమాల రూపకల్పనలో చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతిష్ఠాత్మక భారత్ గౌరవ్ అవార్డు ను, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, అనాథలు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నా జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనాథ బాలికకు వివాహం నిర్వహించడం మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందన్నారు. శుక్రవారం సభ పేరిట ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం మహిళల అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే భావనతో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలందరికీ 50 వేల ఖరీదైన ఉచిత వైద్య పరీక్షలు చేయించడం గొప్ప విషయమని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు నూతన ప్రోత్సాహం ఇస్తూ, మళ్లీ బడిబాట పట్టించే ప్రత్యేక మార్గదర్శక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పనిచేసే ప్రాంతపు భాష, సంస్కృతులను స్వయంగా నేర్చుకుంటూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన అరుదైన అధికారిణి పమేలా సత్పతి అని అన్నారు. బధిర విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకో వడానికి స్వయంగా సైన్ లాంగ్వేజ్ నేర్చుకుని దివ్యాంగుల కోసం విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షకార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, కార్యదర్శి సర్దార్ ఆర్మీందర్ సింగ్, తిరుమల శారద, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు-కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, లవ్ కుమార్, కమలాకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి**

**అభివృద్ధి కావాలంటే**

**కాంగ్రెస్,అరాచకాలు కావాలంటే బిఆర్ఎస్**

**2ఏళ్లలో ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం**

**చేరికలతో పార్టీ క్యాడర్ లో జోష్ నింపుతున్న ప్రణవ్**



**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం) :** సర్పంచ్,వార్డు స్థానాలకు నామినేషన్లు దగ్గర పడుతున్న వేళ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని.హుజూరాబాద్ అభివృద్ధి కావాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తోనే సాధ్యమని,దాని తాలూకు ఆనవాళ్లు గత రెండేళ్లలో చూశామని,మరల అలాంటి అభివృద్ధి కావాలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని నూతనంగా పార్టీలోకి చేరిన వారు అన్నారు.హుజూరాబాద్ మండల పరిధిలోని రాజపల్లి గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ప్రణవ్ ఆహ్వానించారు.రాబోయే 3 ఏళ్ల ప్రణాళికలో గ్రామాల్లో అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని,దానికి అనుగుణంగా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతామని ప్రణవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 10న బిసి సంఘాల పార్లమెంట్ ముట్టడి



**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం):** కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ నాయకులకు తెలియజేయునది ఏమనగా మన పెద్దలు రాజ్యసభ సభ్యులు జాతీయ అధ్యక్షులు కృష్ణన్న పిలుపుమేరకు అలో కరీంనగర్ చలో ఢిల్లీ కార్యక్రమం ఉన్నందున కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి సంక్షేమ సంఘం, మహిళా సంఘం, యువజన సంఘం, విద్యార్థి సంఘం, కుల సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీలో ఉన్నటువంటి నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు అందరం పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది. ఆర్ కృష్ణయ్య ఈ నెల 10న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం, జంతర్ మంతర్ వద్ద, వివిధ పార్టీలో ఉన్నటువంటి మంత్రులతో పార్లమెంట్ సభ్యులకు పెద్ద మొత్తం లో మేమెంతో మాకంతా అనే నినాదముతో కార్యక్రమం ఉన్నందున అధిక సంఖ్యలో పాల్గొని మన బీసీ సభను విజయవంతం చేద్దామని అందరినీ పేరు,పేరునా ఆహ్వానిస్తున్నాను, డిసెంబర్ 9న వచ్చేవారు. జిల్లాలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్లో టికెట్లు బుక్ చేసుకోగలరని మనసారా మీ అందరిని కోరుకుంటున్నాను, తెలుస్తే రావాలి పిలిస్తే కాదు, పెద్దాయన మనకోసం చలిలో ముందడుగు వేసినాడు ఆయన బాటలో మనమందరం నడవాలని మనసారా మీ అందరికీ బీసీ వందనాలు తెలియజేసుకుంటూ నమస్కరించుకుంటూ ఆహ్వానిస్తున్నాను. అని ఆది మల్లేశం పటేల్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ కోరారు ఈ కార్యక్రమం బిసి లు విజయవంతం చేయాలని వేడుకొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల
# అధ్యక్షుడి జన్మదిన వేడుకలు




**జమ్మికుంట, డిసెంబర్ 2 (నినాదం):** వీణవంక మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి 45వ జన్మదిన వేడుకలు వీణవంక మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ, మాజీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్, మాట్లాడుతూ..... ఒక సర్పంచ్ స్థాయి నుండి మంచి నాయకుడిగా పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం కృషి చేసే వ్యక్తిత్వం కలిగిన రఘుపాల్ రెడ్డికి మండల కాంగ్రెస్ బాధ్యతలు పార్టీ ఇంచార్జ్ అప్పగించడం జరిగిందని తెలిపారు. వీణవంక మండలం లో 6 గ్యారంటీలు అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఒకే నెలలో చేసిన ఘనత ఆయనది వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్, ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, మసాడి చొక్కా రావు,కంకణాల జగదీశ్వర్ రెడ్డి, వీరసంద చారి,బొంగోని ప్రశాంత్, కట్కూరి ఉపేందర్ రెడ్డి,జున్నుతుల మల్లా రెడ్డి, జడల శ్రీకాంత్, గుంపుల గట్టయ్య, రాచపల్లి సంపత్, ఎల్కపల్లి తిరుపతి,తదితరులు పాలుగోన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య కేంద్రం

**కార్మికులు, సిబ్బందికి**

**రూ.30 లక్షల జీవిత బీమా**

**పిపీఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి**



**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం):** మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా వారి కోసం ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తామని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.వారధి సొసైటి సహకారంతో మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కార్మికులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు విధిగా పిపిఈ కిట్లను ధరించాలని, ఆరోగ్య జాగ్రత్తలను తప్పక పాటించాలని సూచించారు. ఇప్పటికే మునిసిపల్, పంచాయతీ కార్మికులకు జిల్లా యంత్రాంగం తరపున ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం కార్మికులతో సహా జవాన్లు ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ వర్కర్లు ఎలక్ట్రిసిటీ కార్మికులతో సహా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా చేయించామని వివరించారు. కార్మికుల శ్రేయస్సు కోసం ప్రత్యేక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో వైద్యుడు సహా మందులు అందుబాటులో ఉంటాయని, కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఈ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కార్మికులు వారి కేవైసీ వివరాలు సమర్పించాలని సూచించారు. కార్మికుల కోసం ప్రతి నెలా ఈఎస్ఐ చెల్లిస్తున్నా మని, అనారోగ్య రీత్యా సెలవులు అవసరమైన వారు ఈఎస్ఐ ద్వారా జీతాలు పొందవచ్చని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి కార్మికునికి బీమా, వైద్య సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనారోగ్యంతో ఉన్న కార్మికులు మెడికల్ ఇన్ వాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్మికుల ఏ సమస్య అయినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహిసుద్దీన్, వేణుమాధవ్, మెడికల్ ఆఫీసర్ సుమన్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో ఉన్న సీసీ కెమెరాలన్నీ పనిచేయాలి

**సూపరింటెండెంట్‌ను ఆదేశించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ**

**ప్రసూతి వార్డులో పురుషులు ఉండడంపై ఆగ్రహం**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 2( నినాదం):** ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం ఏంటని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ ను ప్రశ్నించారు. అలాగే వార్డులో ఉన్న వారందరినీ వెంటనే బయటికి పంపాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు ,చిన్నపిల్లల వార్డు, ఐసీయూ తదితర వార్డులలో తనిఖీలు నిర్వహించారు. కాగా ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే అందరిని బయటకు పంపించాలని, పురుషులను ప్రసూతి వార్డులోకి ఎందుకు అనుమతించారని డ్యూటీ డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, ఇదే విషయంపై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ పై సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు సహాయకులు ఎక్కువమంది ఉండడం వల్ల చిన్న పిల్లలకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని ,అందువల్ల ఎక్కువ మంది ఉండకుండా, కేవలం ఒక్కరు మాత్రమే సహాయకులుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం ఆసుపత్రిలోని ప్రతి వార్డులో ఉన్న సీసీ కెమెరాలు, ఆరు బయట వాహనాలు నిలిపే చోట ఇతర ముఖ్యమైన స్థలాలలో ఉన్న సీసీ కెమెరాలను ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలని ,ముఖ్యంగా ప్రధాన గేటు వద్ద ఉన్న సీసీ కెమెరాలు 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ప్రత్యేకించి ఆటోలు నిలిపే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు . జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి,డాక్టర్ వందన,డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.

## సమాజ శ్రేయస్సుకు విద్యావంతుల సేవలు అవసరం

**అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం):** సమాజ శ్రేయస్సుకు విద్యావంతుల సేవలు చాలా అవసరమని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు మణిపూర్ యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ సాధించిన వనపర్తి పట్టణంలోని జాగృతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్ ను మంగళవారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారిది ఎనలేని పాత్ర అని చెప్పారు. మొదటి నుండి విద్యాపర్తిగా పేరుగాంచిన వనపర్తిలో చాలామంది విద్యావంతులు తమ తమ విభాగాల్లో ప్రతిభ చూపుతూ గౌరవ డాక్టరేట్ తెచ్చుకుంటున్నారని, వారందరినీ ఈ సందర్భంగా అభినందిస్తున్నామని పేర్కొన్నారు. వనపర్తిలో మంచి వాతావరణం తెస్తున్నది విద్యావంతులేనని వారిని చూసి విద్యార్థులు కూడా భవిష్యత్తులో వీరి బాటలోనే నడుచుకోని మంచి పొజిషన్ లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, శివకుమార్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం
# అందరూ సహకరించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం):** ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకొని జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు చికిత్స, సేవలు అందిస్తున్న సిబ్బందికి మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ప్రశంసా పత్రాలను అందజేశారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, గంధం నాగరాజు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# నేడు మూడో విడత ఎన్నికల షెడ్యూల్...

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు 3వ విడత షెడ్యూల్ డిసెంబర్ 3న ప్రకటించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో మూడు విడతలుగా 2వ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహించనున్నామని ఇప్పటికే మొదటి, రెండో విడత ఎన్నికల నిర్వహణకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. మొదటి విడతకు గత నెల 27న నోటిఫికేషన్ జారీ చేశామని, అందుకు సంబంధించి నామినేషన్లు ఉప సంహరణ 3న సాయంత్రం 3 గంటలతో ముగుస్తుందని, సాయంత్రం 3 గంటల తరువాత పోటీల్లో ఉన్న అభ్యర్థుల తుది జాభితా ప్రకటిస్తారని తెలిపారు. అలాగే 2వ విడత నామినేషన్లు ప్రక్రియ డిసెంబర్ 2తో ముగిసినట్లు తెలిపారు. 3వ విడత నామినేషన్లు ప్రక్రియ డిసెంబర్ 3న ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభం అవుతుందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. 3 నుండి 5 వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని, 6న నామినేషన్లు పరిశీలన 6న 5 గంటల తరువాత నిర్ధారిత నామినేషన్ల జాబితా ప్రకటన,7న అపీల్స్, 8న పరిష్కారం, 9న మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ, అదే రోజున 3 గంటల తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందని తెలిపారు. మొదటి దశకు ఈ నెల 11 న, 2వ దశకు 14న, 3 వ దశకు 17న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వంటి గంట వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 11, 14, 17 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల తరువాత పటిష్ట బందోబస్తు మధ్య ఓట్లు లెక్కింపు కార్యక్రమం చేపడతామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ 3 దశల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్, లెక్కింపు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాల ఏర్పాటు

**ఎంపీడీవో రవీంద్రనాథ్**

**మహాదేవపూర్ డిసెంబర్ 2, (నినాదం):** రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ కేంద్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీలో మహదేవపూర్, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ అభ్యర్థుల నామినేషన్లు, అన్నారం గ్రామపంచాయతీలో అన్నారం, చంద్రుపల్లి, మద్దులపల్లి, పలుగుల, కాళేశ్వరం గ్రామపంచాయతీలో కాళేశ్వరం, మెట్ పల్లి, కుదురుపల్లి, ఎడపల్లి, ఎలికేశ్వరం గ్రామపంచాయతీలో ఎలికేశ్వరం, బెగులూరు, బొమ్మపూర్, రాపల్లి కోట, అంబటిపల్లి గ్రామపంచాయతీలో అంబటిపల్లి, సూరారం, ఎనకపల్లి, పెద్దంపేట గ్రామపంచాయతీలకు సంబంధించి అభ్యర్థుల నామినేషన్ పత్రాలు స్వీకరించబడునని వివరించారు. 3వ తారీకు నుండి 5వ తారీఖు వరకు ఉదయం 10: 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ ఆఫీసర్లకు అందజేయాలని గ్రామపంచాయతీలలో సర్పంచ్ మరియు గబార్డు సభ్యుల రిజర్వేషన్ వివరాలు సమాచారం పొందుపరిచామని నామినేషన్ పత్రాలు ఉచితంగా ఇవ్వబడతాయని తెలిపారు.

## శ్రీనివాసులును పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం):** వనపర్తి పట్టణంలోని నాగవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సాయినీల భర్త శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పెండింగ్ పనులను..
# త్వరగా పూర్తి చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ప్రతి గ్రామ, మండలం, ప్రధాన రహదారుల నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, ఆలస్యం జరిగితే కారణాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడొద్దని క్వాలిటీ కంట్రోల్ ద్వారా పరీక్షించాలని తెలిపారు. మేడారం జాతర దృష్టిలో ఉంచుకొని జాతరకు అనుసంధానం చేసే రోడ్ల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు.

ఎవరైనా కాంట్రాక్టర్ పనుల విషయంలో అలసత్వం వహిస్తే వారిని తొలగించి వేరొక కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేపించాలని తెలిపారు. ఆర్ అండ్ బితో పాటు ఇతర ఇంజనీరింగ్ శాఖలతో మళ్ళీ ఒక సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా ప్రణాళిక, ప్రణాళికేతర, డిఎంఎఫ్టి, ఎస్టీ ఎస్డిఎఫ్, ఎస్సి ఎఫ్డిఎఫ్, ఆర్డీఎఫ్, బిల్డింగ్స్, సి ఆర్ ఐ ఎఫ్, ఎల్ డబ్ల్యు ఈ ద్వారా 578.71 కోట్లతో 38 పనులు చేపట్టామని, వాటిలో 7 పనులు పూర్తి కాగా,16 పనులు పురోగతిలో ఉన్నాయని,15 పనులు ప్రారంభంకాలేదని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, సీపీఓ బాబూరావు, ఆర్ అండ్ బి డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షురాలిగా నియామకపత్రం అందుకున్న భూక్యా ఉమా మురళి నాయక్




**మహబూబాబాద్ డిసెంబర్ 2(నినాదం):** మంగళవారం రోజు గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇంఛార్జి మీనన్ నటరాజన్ ,సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రులు ,పార్టీ సీనియర్ నాయకులు వీరితో పాటు మహబూబాబాద్ నూతన డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన డా"భూక్యా ఉమా మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు నియామకపత్రాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా DCC డా"ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని అంతే కాకుండా మానుకోట జిల్లా కాంగ్రెస్ అంటే కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని అన్నారు. అంతేకాకుండా నా మానుకోట జిల్లాలో బూతు స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాయకత్వాన్ని బలోపేతం చేయడం తో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు. నిరుపేదల అభివృద్ధికోసమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని జిల్లాల్లో ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని ఏ సమయంలోనైనా కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా..
# విధులు నిర్వహించాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**నర్సంపేట డిసెంబర్ 2 ( నినాదం ) :** గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మంగళవారం నర్సంపేట ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, మూడవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ లోని ఖనాపూర్, చెన్నారవుపేట, నర్సంపేట, నెక్కొండ మండలాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డ్ సభ్యులకు నామినేషన్ స్వీకరణ జరగనున్న దృష్ట్యా నామినేషన్‌ల స్వీకరణలో రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని క లెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి దశ అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొంటూ, నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, అభ్యర్థులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్‌ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్ వంటి ప్రతి కార్యక్రమం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా ప్రత్యేక అధికారి, పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎంపీడీవోలు, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త వహించాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**కోదాడ/అనంతగిరి(నినాదం):** నామినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. అనంతగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అనంతగిరి, కిష్టపురం, అమీనాబాద్, కోదాడ మండలం గుడిబండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గుడిబండ, అడ్లూర్, తొగర్రాయి, అల్వాల పురం సర్పంచ్ లకు, వార్డు సభ్యుల ఎన్నిక నిమ్మిత్తం కొరకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని,అనంతగిరి ఎంపిడిఓ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. నామినేషన్ కేంద్రాలలో సాయంత్రం 5 గంటల తర్వాత నామినేషన్ వేయుటకు అభ్యర్థులు ఉంటే వారికి టోకెన్లు జారీ చేయాలని ఆదేశించారు. అనంతగిరి ఎంపిడిఓ కార్యాలయంలో నామినేషన్ ఆన్లైన్ చేసే విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ లను స్వీకరించిన తరువాత వెంటనే ఎలాంటి తప్పులు దొర్లకుండా టి పోల్ యాప్‌లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ సూర్యనారాయణ,తహసీల్దార్లు హిమ బిందు, వాజీద్ అలీ, ఎంపిడిఓ లు ఇజాక్ హుస్సేన్,ఆర్ ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత అంబటి వినోద్‌కు సన్మానం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన జాగృతి జూనియర్ కళాశాల యాజమాన్య సభ్యుడు, ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్ కు మణిపూర్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అవార్డును పొందారు. విద్యారంగంలో రసాయన శాస్త్రంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ మణిపూర్ నుండి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా జాగృతి కళాశాల యజమాన్యం, విద్యార్థులు సంయుక్తంగా అంబటి వినోద్ కుమార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎర్ర అంజయ్య, డాక్టర్ నిరంజనయ్య, డాక్టర్ బండారి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య రంగాల్లో గత 25 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో అలుపెరగని పోరాటం చేస్తూ అపజయం ఎరుగని విక్రమార్కుడిలాగా అంబటి వినోద్ కుమార్ పనిచేస్తున్నారని చెప్పారు. వేల సంఖ్యలో విద్యార్థులకు రసాయనశాస్త్రాన్ని భోదిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా వివిధ రంగాలలో ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన వ్యక్తి అంబటి వినోద్ అని, వందల సంఖ్యలో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న గొప్ప మానవతవాది అని కొనియాడారు. విద్యా రంగంలో అయన సేవలకు గుర్తింపుగా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు కూడా అవార్డులు అందుకని ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం సభ్యులు శ్యామ్, సత్యనారాయణ, భాస్కర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమీపంలో..
# పేరుకుపోయిన చెత్త



**మిర్యాలగూడ డిసెంబర్ 2(నినాదం):** మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ వాడలో అటు ప్రభుత్వ బడి ఇటు అంగన్వాడి మధ్యలో చెత్తా చెదారం రోడ్డు గత కొన్నేళ్లుగా ఉంది. ఈదులగూడ వాడలో చెత్తా గల్లికి ఉత్తరాన మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల భవనం, దక్షిణాన అంగన్వాడి కేంద్రం ఉంది. గల్లీలో పిచ్చిమొక్కలు పెరుగగా పీకడం జరిగింది. కానీ ఆ చెత్తా అలాగే ఉంది. అంగన్వాడిలో ఐదేళ్ల లోపు పిల్లలు ఉండగా పాఠశాలలో 13 ఏళ్ల లోపు చదువుకుంటున్నారు. గల్లీలో పిచ్చిమొక్కలు చెత్తా చెదారం ఉండటం వల్ల దోమలు పెరిగి పిల్లలకు కుట్టే పరిస్థితి ఉంది. పిల్లలు ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలలో విద్యార్థులు పాఠశాలలోనే ఉంటారు. చెత్తా చెదారం వల్ల దోమలు పెరిగి పిల్లలకు కుట్టే ప్రమాదం ఉందనీ ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. దోమలవల్ల మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు వ్యాధులు సంక్రమించే అవకాశాలున్నాయని ప్రజలు వాపోతున్నారు వెంటనే చెత్తా చెదారం తొలగించాలని కోరుతున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**నల్లమోతు సిద్ధార్థ**



**మిర్యాలగూడ డిసెంబర్ 2 (నినాదం):** చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలంటే బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించండి బారాస యువ నేత నల్లబోతు సిద్ధార్థ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మూడోవ రోజు నామినేషన్ల ప్రక్రియలో పరిశీలించారు. అనంతరం ఆయన మాటాడుతూ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఓడ కొట్టాలని ఆయన అన్నారు. కలిసి వచ్చిన పార్టీలతో పొత్తులు పెట్టుకుని అధికార పార్టీని ఓడించాలని ఆయన సూచించారు. కార్యక్రమములో ఎండి.మోషిన్ అలీ, చిర్ర మల్లయ్య యాదవ్, కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, జడ మట్టయ్య, మిర్యాల మధుసూదన్, దైద జాన్సన్,నక్క నాగరాజు, పుట్టల సందీప్, కర్ర ఇంద్రా రెడ్డి, గౌరు శ్రీనివాస్, మాలవాత్ రవీందర్ నాయక్, బారెడ్డి అశోక్ రెడ్డి,భరత్, బిక్షా నాయక్, జావీద్,నాగవెల్లి యాదగిరి, అమిరెడ్డి శేఖర్ రెడ్డి, ధనావత్ ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన అబ్జర్వర్



**కోదాడ/అనంతగిరి(నినాదం):** అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఎన్నికల స్టేట్ అబ్జర్వర్ రవికుమార్ పరిశీలించారు. మంగళవారం నామినేషన్ల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులతో చర్చించారు. నామినేషన్ వేస్తున్న అభ్యర్థులతో మాట్లాడారు. ఆయన వెంట తహసీల్దార్ హిమబిందు, ఎంపిడివో హరి సింగ్ నాయక్ తదితరులున్నారు.

## నామినేషన్ల ఘట్టంలో తోడ్పడిన హెల్ప్‌డెస్క్‌లు



**కోదాడ/అనంతగిరి(నినాదం):** అనంతగిరి మండలంలో రెండవ విడత నామినేషన్ ఎన్నికల సందర్భంగా సహాయం డెస్కులు అత్యంత కీలకంగా సేవలందించాయి. అభ్యర్థుల సందేహాలను నివృత్తి అందించడానికి, అవసరమైన సూచనల సలహాలు నామినేషన్ల ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా పూర్తి చేయడానికి హెల్ప్ డెస్క్‌లో ఉన్న సిబ్బంది తోడ్పాటును అందించారు. నామినేషన్ వేసేందుకు వచ్చి హెల్ప్ డెస్క్ సహకారంతో ప్రక్రియను పూర్తి చేయడానికి అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# మున్సిపల్ కార్మికుల భద్రతకు వివిధ ప్రభుత్వ బీమా పాలసీలు

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**సుల్తానాబాద్, డిసెంబర్ 02(నినాదం):** మున్సిపల్ కార్మికుల భద్రత కోసం వివిధ ప్రభుత్వ బీమా పాలసీల ద్వారా భద్రత కల్పిస్తున్నట్లు ము న్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ స్పష్టం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా అందించే వివిధ పాలసీ ల పై కార్మికులకు పెద్దపల్లి పోస్టల్ బ్రాంచ్ మేనేజర్ పి మోహన్ సాయి తో కలిసి అవగాహన కల్పిం చారు. ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ల ద్వారా మూడు స్కీముల ను కల్పించిందని 549 రూపాయలతో పాలసీ పొందితే యాక్సిడెంట్ డెత్ తో పాటు శాశ్వత అంగవైకల్యం పొం దిన వారికి పది లక్షలు ప్రమాద బీమా కల్పిస్తుందని కాళ్లు చేతులు కో ల్పోయిన వారికి సైతం పది లక్షల రూపాయలు అందించడంతో పాటు వైద్య ఖర్చులకు 60 వేల



రూపాయలను అందిస్తుందని బాధితుల కుటుం బంలోని ఇద్దరూ పిల్లల చదువుల ఖర్చులకు లక్ష రూపాయలు అందిస్తుందని,రవాణా సౌకర్యం చా ర్జీలను 25 వేల రూపాయలు అందించడంతో పా టు అంత్యక్రియలకు సైతం డబ్బులను అందించే సదుపాయం కల్పించిందని తెలిపారు.ప్రధాన మం త్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా 436 రూ పాయలు చెల్లిస్తే ఏలాంటి మృతి చెందిన వారి కై నా రెండు లక్షల రూపాయలు అందిస్తుందని కేవ లం ఒక్క వారం రోజుల్లోనే డబ్బు చేతికి అందేలా ఈ పాలసీ ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 20 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షలు వర్తిస్తాయని పేర్కొన్నారు. కార్మికులకు 549 రూపాయల పాలసీని మున్సిపల్ చెల్లిస్తుందని కార్మికులు 460 రూపాయలు చెల్లిం చి ఇతర పాలసీలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ ఏ ఈ రాజ్ కుమార్ సిబ్బంది కార్మికులు పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు చెక్.. ఫ్రాడ్‌కి ఫుల్‌స్టాప్



**గోదావరిఖని, డిసెంబర్ 2(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాల నివారణకు తెలంగాణ సైబర్ భద్రతా శాఖ చేపట్టిన 'ఫ్రాడ్ కి ఫుల్ స్టాప్' ఆరు వారాల ప్రచార కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. రామగుండం కమిషనరేట్ లో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమిషనరేట్ విద్యార్థులు ఆన్‌లైన్ సదస్సులో పాల్గొన్నారు. సైబర్ మోసాల విధానాలు, జాగ్రత్తలపై కమిషనర్ అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ..సైబర్ మోసాల నివారణలో సమయానికి ఫిర్యాదు చేయడం, అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యం. ఆరు వారాలపాటు 1930 హెల్ప్‌లైన్, మోసాల నివారణ, ధనం రక్షణ, ప్రతి తెరపై భద్రత, మహిళా,పిల్లల రక్షణ పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.రద్దీ ప్రాంతాల్లో పోస్టర్లు, ప్రచార గీతాలు ఏర్పాటు చేసి, ప్రతి కళాశాల నుండి సైబర్ సేవకులను తీసుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కు కాల్ చేయండని పౌరులను కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, రంగారెడ్డి, శ్రీనివాస్, సైబర్ విభాగ సిబ్బంది, ఎన్‌సిసి,ఎన్ఎస్-ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మల్ డిపో నుండి అరుణాచలం
# తిరుపతి బయలుదేరిన బస్సు




**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 2.(నినాదం):** ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి అరుణాచలం యాత్ర బస్సు బయలుదేరింది. ఈ బస్సు 2 వ తేదీ నిర్మల్ నుండి బయలుదేరి మరుసటి రోజు ఉ!! కాణిపాకం వర సిద్ధివినాయకుణ్ణి దర్శిం చుకొని అరుణాచలం వెళ్తుంది.అరుణాచలం లో దర్శనం గిరి ప్రదక్షిణ చేసుకొని 4 తేదీ రోజు తిరుపతి చేరుకుంటుంది.5 తేదీ రోజు తిరుమల వెంకటే శ్వర స్వామి దర్శనం అనంతరం బయలుదేరి 6 వ తేదీ జోగిలాంబాను దర్శనం చేరుకొని నిర్మల్ కు చేరుకుంటుంది.డిసెంబర్ 3 వ తేదీ రోజు అరుణాచలం లో కార్తీక జ్యోతి వెలుగుతుంది కావున నిర్మల్ మండలం అక్కాపూర్ ఒకే గ్రామం నుండి 35 మంది ప్రయాణికులు ఈ బస్సును బుక్ చేసుకోవడం గమణార్హం ఇలాగే ఏ గ్రామానికైనా 30 మందికి పైగా ప్రయాణికులు ఉంటే మీరు కోరుకున్న బస్సు సౌకర్యం కలిపిస్తామని డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.బసలో బయలుదేరుతున్న ప్రయాణికులకు డిపోమేనేజర్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ఎన్నికల నియమాలపై అవగాహన కల్పించిన ఎస్సై**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 2.(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నిక దృష్ట్యా భైంసా మండలంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ఎన్నికల కోడ్ను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శంకర్ హెచ్చరించారు. కుంసర గ్రామంలో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలు తదితర కార్యక్రమాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ మూసే వరకు ప్రజలు రోజువారి కార్య కళా పాలలో మొత్తంలో నగదును రవాణా చేసే సందర్భంలో నగదుకు సంబంధించిన ఆధారాలు పత్రాలు తప్పనిసరి రూ.50 వేలకు మించి నగదును తీసుకువెళ్లొద్దన్నారు. గ్రామంలోని యువకులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా
# చేసి బీజేపీలో చేరిన నాయకులు





**నిర్మల్ ప్రతినిధి,(సోన్) డిసెంబర్ 2.(నినాదం) :** సోన్ మండలం సంగంపేట్ గ్రామ తాజామాజీ సర్పంచ్ మారి విలాస్ తో పాటు ముఖ్య నాయకులు కస్తూరి నారాయణ, ద్యావత్ శ్రీనివాస్,ద్యావత్ ప్రశాంత్, కస్తూరి శ్రీనివాస్, తాళ్ళ ప్రవీణ్, బంక మనికిరణ్, జొర్రిగ సంతోష్, బంక అన్వేష్ , సంఘం గణేష్, సంగెం ప్రశాంత్, తో పాటు 30 మంది యువకులు, కార్యకర్తలు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు అంకం శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, భీమ్ రావు, ద్యావతి ప్రశాంత్, తో పాటు మండల గ్రామ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం సేవా హృదయం

**ప్రజల్లో ప్రేమను గెలుచుకున్న మనాలి ఠాకూర్**

**గోదావరిఖని, డిసెంబర్ 2 (నినాదం):** రామగుండం నియోజకవర్గంలో సేవాభావానికి ప్రతీకగా నిలిచిన పేరు..మనాలి ఠాకూర్. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణిగా ఉన్నప్పటికీ, ప్రజల్లోకి అట్టడుగు స్థాయికి వెళ్లి సేవ చేయడం ఆమె ప్రత్యేకత. హోదా గర్వం కాకుండా బాధ్యతగా భావించే మనాలి, ప్రతి ఇంటిని తన ఇంటిలా భావిస్తూ ప్రజల్లో ఆప్యాయతను పంచుతోంది.ప్రజల్లోకి వెళ్లిన ప్రతి సందర్భంలో మనాలి ఠాకూర్ అమ్మాయి వచ్చింది అని వినిపించడం ఆమె సంపాదించుకున్న ప్రజాదరణకు నిదర్శ నం. ఎవరైనా కలుసుకున్నా అక్కా అన్నా అమ్మా తమ్ముడా అని పిలుస్తూ సన్నిహితంగా పలకరించే వినయం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.సమస్యలు చెప్పడానికి వచ్చే వారితో ఓర్పుగా మాట్లాడి, మీరు చెప్పండ నేను ఉన్నాను అని ధైర్యం చెప్పడం మనాలి ఠాకూర్ సేవా ధోరణిగా మారింది. ఏ సమస్యనైనా వెంటనే ఎమ్మెల్యే తో చర్చించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం ఆమె సాధారణ పద్ధతి అని స్థానికులు చెబుతున్నారు.అనారోగ్యంతో బాధపడుతున్నవారికి వైద్య సహాయం, చదువుతున్న విద్యార్థులకు



అండ, కుటుంబ సమస్యల పరిష్కారంలో సహకారం, మహిళలకు ప్రోత్సాహం ..ఇలా పలు రంగాల్లో ఆమె సేవ ప్రజల్లో విశేష ఆదరణను సంపాదించింది.చిన్నా,పెద్దా కార్యక్రమం ఏదైనా ప్రజల్లో కలిసిపోయి పాల్గొనే మనాలి ఠాకూర్ ప్రస్తుతం రామగుండం ప్రజల హృదయాల్లో ఒక స్వంతమనిషిగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.సేవ, వినయం, నమ్మకం.. ఈ మూడు పదాలకు ప్రతిబింబంగా నిలుస్తున్న మనాలి ఠాకూర్ సేవా యాత్ర రామగుండం ప్రజల్లో సానుకూల సందేశంగా మారింది.

# కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. నవంబర్ 28, 29 తేదీలలో రంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు ప్రాంతంలో జరిగిన 44వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల ఖో ఖో పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన ఆసిఫాబాద్ గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాల విద్యార్థినులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, సహాయ గిరిజన అభివృద్ధి అధికారి శివకృష్ణ లతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థినులు క్రమశిక్షణ, సామర్థ్యం, కఠోర శ్రమతో తర్ఫీదు పొంది విజయం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణ



అందించిన కోచ్ లు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసిఎంఓ ఉద్ధవ్, జి సి డి ఓ శకుంతల, క్రీడా అధికారి షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింబారావు, పిడి మీనా రెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారి సాయి బాబా, శిక్షకులు తిరుమల్, విద్యాసాగర్, అరవింద్, రాకేష్ పాల్గొన్నారు.

# తుపాకితో బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**కౌటాలాలో తుపాకుల కలకలం**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 02(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కౌటి-సాండ్ గాం గ్రామానికి చెందిన ఓ యువకుడు డబ్బుల కోసం ఫర్టిలైజర్ యజమానిని బెదిరించి తుపాకీతో కాల్పులకు పాల్పడినట్లు ఎస్పీ నితికా పంత్ తెలిపారు. మంగళవారం కౌటాల సర్కిల్ కార్యాలయంలో కేసుకుసంబంధించి వివరాలను వెల్లడించారు. కౌటి- సాండ్ గాం గ్రామానికి చెందిన కుర్బంకార్ అజయ్ సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో యూట్యూబ్ లో వీడియోలు చూసి ఈ ఏడాది జూన్ 12న రూ. 50లక్షలు తీసుకొని మహారాష్ట్రలోని చంద్రాపూర్ బస్టాండ్ కు రావాలని లేని పక్షంలో చంపేస్తానని సదరు వ్యాపారి పర్టిలైజర్ షాపు షెట్టర్ కు బోర్డు అంటించాడు. అయినా బాధితుడు షాప్ యజమాని స్పందించకపోవడంతో యూట్యూబ్ లో తుపాకులు ఎక్కడ దొరుకుతాయో తెలుసుకొని 2025 జులై నెలలో బీహార్ కు వెళ్లి రూ. 55వేలు చెల్లించి ఒక పిస్తోలు, రెండు మ్యాగజైన్లు, 20బుల్లెట్లు, ఒక తపంచాను కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. ఈ క్రమంలో అక్టోబర్ 10న ఫెర్టిలైజర్ షాపు యజమాని తమ్ముడు ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో ఆపే ప్రయత్నం చేయగా సదరు వ్యక్తి ఆగకుండా వెళ్తుండగా బుల్లెట్ ఫైర్ చేసి చంపే ప్రయత్నం




చేసినట్లు బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌటాల సిఐ సంతోష్ కుమార్, ఎస్సై చంద్రశేఖర్ విచారణ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ నెల 2న ఫర్టిలైజర్ యజమానిగానీ, కుటుంబ సభ్యులు ఎవరైనా షాపుకు వస్తారని గ్రహించి వారిని తుపాకీతో కాల్చి చంపాలనే ఉద్దేశ్యంతో నిందితుడు పిస్తోలు, 3 బుల్లెట్లు తీసుకొని బైక్ పై వెళ్తుండగా, మార్గం మధ్యలో ఎన్నికల సందర్భంగా పోలీసులు నిర్వహిస్తున్న వాహ నాల తనిఖీల్లో పట్టుబడినట్టు ఎస్పీ వివరించారు. నిందితుడిని అదుపులో తీసుకొని విచారించాగా నేరం ఒప్పుకున్నట్టు తెలిపారు. ఈ కేసును ఛేదించిన కాగజ్ నగర్ డీఎస్పీ వహిదుద్దీన్, కౌటాల సీఐ సంతోష్, ఎస్సై చంద్రశేఖర్, పోలీసు సిబ్బందిని ఎస్పీ నిఖిత పంత్ అభినందించారు. యువత సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో నేర పూరిత చర్యలకు పాల్పడవద్దని ఎస్పీ సూచించారు.

# మహా ధర్నాను జయప్రదం చేయాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం) :** డిసెంబర్ 3న హైదరాబాద్ లోని మహాధర్నా కార్యక్రమానికి నియోజకవర్గంలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం కౌటాల మండలం కేంద్రం లో జర్నలిస్టుల మహా ధర్నాకు సంబంధించిన గోడ ప్రతులు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సంఘము జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి నవీన్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలతో ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం న్నారు. ఉద్యమ కాలంలోనూ, ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్ర భుత్వం సైతం అదే బాటలో ప్రయా



ణించడం దారుణమన్నారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే పునరుద్ధరించి, కొత్తకార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 3 తేదీన హైదరాబాద్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమానికి నియోజకవర్గంలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘము సభ్యులు అమూల్ గౌడ్, రవీందర్, నాగార్జున, సురేష్, మోరశ్వర్, రాజు, సరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జ్ తాహసీల్దార్‌గా సిరిపురం గిరి



**సుల్తానాబాద్, డిసెంబర్2 (నినాదం):** సుల్తానాబాద్ మండల తాహసిల్దార్ (ఇన్చార్జి)గా సిరిపురం గిరి మంగళవారం బాధ్యతలు చేపట్టా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అందు బాటు లో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని, సమస్య లుంటే నేరుగా వచ్చి పని చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కఠిన సూచనలు జారీ చేసిన జిల్లా పోలీసులు

**చైనా మాంజా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎటువంటి రాజీ ఉండదు**

**జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపీఎస్**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 2.(నినాదం):** జిల్లాలో చైనా మాంజా విక్రయాన్ని నిరోధించేందుకు జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. పతంగులు ఎగరేసే సీజన్ దగ్గరపడుతున్న నేప థ్యంలో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చైనా మాంజ వినియోగం, రవాణా, నిల్వ విక్ర యాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు నిర్మల్ పట్టణంలోని కిరాణా దుకాణాలు, చిన్నపాటి వ్యాపార కేంద్రాలను సందర్శించి అక్కడ చైనా మాంజా నిల్వ లేదా విక్రయం జరుగుతోందా అని పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులకు చైనా మాంజా విక్రయం చట్టపరంగా నిషేధించబడిం దని, దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టంగా తెలియజేశారు. పర్యా వరణానికి హానికరంగా ఉండే ఈ మాంజా ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసే ఘటనలు అనేక ప్రాంతాల్లో నమోదవుతున్న నేపథ్యంలో, నిర్మల్ జిల్లా పోలీస్ తమ పరిధిలో ఈ కార్యకలా పాలను పూర్తిగా అరికట్టేందుకు సంకల్పబద్ధంగా చర్యలు చేపడుతోంది. పోలీసులు ప్రజలను కూడా అప్రమత్తం చేస్తూ చైనా మాంజా అమ్మకం, కొనుగోలు, ఉపయోగం వంటి వాటిని ఎక్కడ గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. పతంగులు ఎగరేసేటప్పుడు సురక్షిత మాంజానే ఉపయోగించాలి, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీస్ అధికారులు సూచించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పట్టణ ఎస్ఐ సంజీవ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే
# లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం**

**ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 2.(నినాదం):** సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# నేటి నుంచి నామినేషన్‌ల స్వీకరణ

**ఎంపీడీవో దివ్యదర్శనరావు..**

**నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో.**



**సుల్తానాబాద్, డిసెంబర్2 (నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణ కేం ద్రాలను ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో దివ్యదర్శ నరావు తెలిపారు. సాంబయ్య పల్లి గ్రామపంచా యతీ కార్యాలయంలో సాంబయ్య పల్లి, గొల్లపల్లి, నారాయణ రావుపల్లి,గ్రామపంచాయతీలకు సం బంధించి అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించబడునని, గర్రెపల్లి గ్రామపంచాయతీలో గర్రెపల్లి, నర్స య్య పల్లె, బొంతకుంటపల్లి కాట్నపల్లి, గ్రామపంచాయతీలకు సంబంధించిన అభ్యర్థుల నామినే షన్ పత్రాలు స్వీకరించడం జరుగుతుందని, యుపిఎస్ ఐత రాజు పల్లిలో ఐతరాజ్ పల్లి దుబ్బప ల్లి, భూపతిపూర్ గ్రామపంచాయతీల సంబంధించి అభ్యర్థుల నామినేషన్ స్వీకరించడం జరుగు తుందని, జడ్పీహెచ్ఎస్ గట్టేపల్లిలో గట్టేపల్లి, నీరుకుల్ల, కదంబ పూర్, గ్రామపంచాయతీలకు సం బంధించి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్వీకరించడం జరుగుతుందని, అదేవిధంగా కనుకుల గ్రామపంచాయతీలో కనుకుల,రాముని పల్లి, మం చిరామి, తొగరాయి, గ్రామపంచాయతీ లకు సం బంధించి అభ్యర్థుల నామినేషన్ పత్రాలు స్వీకరిం చడం జరుగుతుందని, రేగడి మద్దికుంట గ్రామపం చాయతీలో రేగడి మద్దికుంట, అల్లిపూర్, సుద్దాల గ్రామపంచాయతీలకు సంబంధించిన అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాల స్వీకరణ, చిన్న బొంకూ ర్ గ్రామపంచాయతీలో చిన్న బొంకూర్, మీయా పూర్, చిన్నకల్వల గ్రామ పంచాయతీల అభ్యర్థు ల నామినేషన్ స్వీకరణ, నారాయణపూర్ గ్రామ పంచాయతీలో నారాయణపూర్,కొదురుపాక, కం దునూరీ పల్లె, దేవుని పల్లె గ్రామపంచాయతీలకు సంబంధించిన అభ్యర్థుల నుండి నామినేషన్ ప త్రాలు స్వీకరించబడునని తెలిపారు.సర్పంచ్ వా ర్డు సభ్యునిగా పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలు స్వీకరించుటకు మండలంలో పైన తెలిపి న విధంగా (8) నామినేషన్ స్వీకరణ కేంద్రంలు ఏ ర్పాటు చేసినట్లు పోటీ చేసే అభ్యర్థులు తేదీ 03, నుండి 05. 12. 2025 లోగా అభ్యర్థులు నామినే షన్ పత్రాలుపూరించి సంబంధితగ్రామపంచాయ తీ రిటర్నింగ్ ఆఫీసర్ కి అందజేయాలని ,నామినే షన్ కేంద్రాలు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తెరిచి ఉంచబడునని తె లిపారు. సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ స మయంలో నామి నేషన్ పత్రం తోపాటు స్వీయ ప్రకటన పత్రం పూర్తిచేసి అందజేస్తే సరిపోతుందని, నోటరీ అవసరంలేదని ఆయన అన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 02 (నినాదం)**

కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో తీగల ధర్మారం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పందిరి అశోక్,గూళ్ళ గంగన్న,మహ్మద్ సంషు ద్దీన్,రషీద్ తదితరులు తమ అనుచరులతో కలిసి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్ నేతలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం అంద రూ ఏకతాటిపై పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ. నర్సింహులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, సింహారాజు ప్రసాద్, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, గంధం గంగన్న, జంగిలి రవీందర్, దాసరి పురుషోత్తం, అంకుష్, చాంద్ పాషా, సల్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సోదరుడి హత్య

- రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించేందుకు యత్నం.. ముగ్గురు నిందితుల అరెస్ట్
- కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం




**కరీంనగర్, డిసెంబర్ 2(నినాదం)**

ఆర్థిక ఇబ్బందుల ఊబిలో కూరుకుపోయిన ఓ వ్యక్తి, ఏకంగా తన అన్ననే అత్యంత కిరాతకంగా హత్య చేసి, దాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి, పెద్ద మొత్తంలో ఇన్సూరెన్స్ డబ్బులు కొట్టేయాలని పన్నిన కుట్రను కరీంనగర్ జిల్లా పోలీసులు ఛేదించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కేసులో, ప్రధాన నిందితుడితో సహా ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.రామడుగు గ్రామానికి చెందిన మామిడి నరేష్ (30) వ్యాపారాల్లో, ముఖ్యంగా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి సుమారు రూ. 25 లక్షలు నష్టపోయాడు. టిప్పర్ వాహనాల, ఈఎంఐలు సహా మొత్తంగా రూ. 1.50 కోట్ల అప్పుల్లో చిక్కుకున్నాడు. ఈ అప్పుల నుంచి బయటపడేందుకు నరేష్ దుర్మార్గమైన ప్లాన్ చేశాడు.నరేష్ తన అన్న, మానసిక పరిపక్వత లేని మామిడి వెంకటేష్ (37) పేరుపై ఏకంగా రూ. 4 కోట్ల 14 లక్షల విలువైన పలు ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నాడు. ఇందులో ఐసీఐసీఐ, ఆదిత్య బిర్లా, టాటా ఏఐజీ, ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ వంటి సంస్థల నుంచి ఒక్కొక్కటి కోటికి పైగా విలువైన పాలసీలు ఉన్నాయి. దీంతో పాటు, అన్న పేరుపై రూ. 20 లక్షల గోల్డ్ లోన్ కూడా తీసుకున్నాడు. వెంకటేష్ చనిపోతే ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయి, లోన్ మాఫీ అవుతుంది అనే దురుద్దేశంతో ఈ ఘాతుకానికి తెగబడ్డాడు.ఈ కుట్రలో తన స్నేహితుడు నముండ్ల రాకేశ్ టిప్పర్ డ్రైవర్ మునిగాల ప్రదీప్‌ను భాగం చేశాడు. ఈ ప్లాన్‌కు సంబంధించిన చర్చల వీడియోను రాకేశ్ తన ఫోన్‌లో భద్రపరిచాడు. నవంబర్ 29న రాత్రి, ప్లాన్ ప్రకారం.డ్రైవర్ ప్రదీప్ టిప్పర్ ను మట్టి లోడ్‌తో రామడుగు శివారులోని భారత్ పెట్రోల్ పంప్ వద్దకు తీసుకొచ్చాడు. ముందుగా అనుకున్నట్లుగా, బ్రేక్ డౌన్ అయినట్లు నటించి, నరేష్‌కు ఫోన్ చేశాడు. నరేష్ తన అల్లుడు సాయి ద్వారా వెంకటేష్‌ను జాకీ ఇచ్చి టిప్పర్ వద్దకు జాకీ పెట్టాలి అనే సాకుతో పంపాడు. నరేష్ అక్కడికి చేరుకున్నాక, టిప్పర్ స్టార్ట్ చేసి ఉంచి, జాకీని టైర్ కింద పెట్టి తిప్పమని తన అన్న వెంకటేష్‌కు చెప్పాడు. వెంకటేష్ సెల్ ఫోన్ లైట్ పెట్టుకొని జాకీ తిప్పుతుండగా, నరేష్ స్వయంగా టిప్పర్‌ను నడిపి, జాకీ తిప్పుతున్న అన్న వెంకటేష్ పైకి ఎక్కించాడు. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మరణించాడు. వెంకటేష్ మృతిపై నరేష్ కుటుంబ సభ్యులకు, పోలీసులకు డ్రైవర్ యాక్సిడెంట్ చేశాడని చెప్పగా, నరేష్ అల్లుడు సాయి... టిప్పర్‌ను నడిపింది నరేషే అని తన తండ్రి మామిడి నర్సయ్యకు చెప్పాడు. దీంతో నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేశారు. మృతదేహ పంచనామా, స్థల పరిశీలన, సాక్ష్యాల సేకరణ అనంతరం, ప్రమాద ఘటనపై అనుమానాలు కలగడంతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఏసిపి విజయ కుమార్ ఆధ్వర్యంలో, ఇన్స్ పెక్టర్ శ్రీ ప్రదీప్ కుమార్, ఎస్.ఐ. శ్రీ రాజు మరియు సిబ్బంది ఈ కేసును ఛేదించడంలో కృషి చేశారు. వీరిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు. నిందితులపై సంబంధిత సెక్షన్లలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. మరిన్ని సాంకేతిక ఆధారాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.



## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

**ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్రరెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో. డిసెంబర్ 2 (నినాదం):**

జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం టేకుమట్ల, చిట్యాల మండలంలోని జడల్ పేట గ్రామ పంచాయతిలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాలను నిశిత పరిశీలన చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో సౌకర్యాలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని సమీక్షించారు. ఆర్.ఓ., ఏఆర్ఓలతో నామినేషన్ పత్రాల పరిశీలన, రికార్డుల నిర్వహణ, నమోదు అభ్యర్థులకు అందించే మార్గదర్శకాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ఎఫ్ ఎస్ టి బృందాలతో మాట్లాడి ఇప్పటివరకు చేసిన తనిఖీలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు, చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో పటిష్ట పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోలని అధికారులకు సూచించారు.



## బాల్య తండా బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా జరుపుల కాలు నాయక్

**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 02 (నినాదం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్య తండా గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా జరుపుల కాలు నాయక్ ను గ్రామ పార్టీ పెద్దలు, గ్రామస్తులు నిర్ణయించుకోవడం జరిగింది.తండా అభివృద్ధి కోసం శ్రమించే నాయకుడిగా జరుపుల కాలు నాయక్ కు ఎంతగానో పేరు ప్రతిష్టలు ఉన్నాయి.తండాను ముందుండి నడిపే నాయకుడికి సర్పంచ్ గా గెలిపించుకోవాలని గ్రామస్తులు నిర్ణయిని తీసుకున్నారు.

# సైబర్ నేరాల నివారణకు పటిష్ట చర్యలు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, డిసెంబర్ 2 (నినాదం):**



జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో కొనసాగుతుందన్నారు. ఇందులో బాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కళాశాల విద్యార్థులు, విద్యార్థినులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి మార్గదర్శకత్వంలో రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం విద్యార్థులతో సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు రూ. 2 వేల కోట్లు సైబర్ మోసాల రూపంలో నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. దీనికి నివారణ ప్రజల్లో అవగాహన పెంపునే ప్రధాన మార్గమని తెలిపారు. విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంపు ద్వారా తమ కుటుంబాలు, పరిసరాల్లోని ప్రజలను కూడా అప్రమత్తం చేయగలరని పేర్కొన్నారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 కు కాల్ చేయాలని, అలాగే ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయగలిగితే సంబంధిత పోలీస్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, టౌన్ సీఐ నరేష్‌తో పాటు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## అడల్ట్ కామెడీతో సైక్ సిద్దార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్దార్థ'. మిలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.


## సెలబ్రిటీలు మరణిస్తే ఇంత దిగజారుడా

**ఇదేం జర్నలిజం అంటూ వాపోయిన జాన్వీ**

సెలబ్రిటీలు మరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తోన్న తీరుపై నటి జాన్వీకపూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లి శ్రీదేవి మరణించినప్పుడు అందరూ తనను టార్గెట్ చేశారని బాధ పడ్డారు. కొందరు తన మాటలను మీమ్స్‌గా కూడా ఉపయోగించుకున్నారని అవి చూసినప్పుడు కలిగిన బాధ మాటల్లో వర్ణించలేనని అన్నారు. తాజాగా లెజెండరీ నటుడు ధర్మేంద్ర మృతి చెందినప్పుడు కూడా మీడియా అత్యుత్సాహం చూపించిందని అది నిజమైన జర్నలిజం కాదని జాన్వీ అసహనం వ్యక్తంచేశారు.తన తల్లి మరణించినప్పుడు టీవీ చూడడానికి కూడా భయం వేసిందని జాన్వీ అన్నారు. అమ్మ మరణంపై ఎన్నో అవాస్తవాలు రాశారు. ఒక కూతురుగా ఎంతో గందరగోళానికి గురయ్యాను. ఎప్పటికీ కోలుకోలేనేనని భయపడ్డా. ఆ తర్వాత అన్నీ అర్థం చేసుకొని నా పనిపై దృష్టిపెట్టాను అని జాన్వీ చెప్పారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి కొన్ని నెలల ముందే మా అమ్మ ఈ లోకాన్ని విడిచిపెట్టింది. నా తొలి చిత్రం ప్రచారంలో నేను మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. నన్ను టాªˋగ్గంªట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను. ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో నేను ఏది చెప్పినా అది అందరికీ తప్పుగానే అనిపించేది. తల్లి మరణంపై కుమార్తె బాధపడితే దాన్ని కూడా అపహాస్యం చేస్తారని ఎవరైనా ఊహించగలరా. ధర్మేంద్ర విషయంలో కొందరు మరింత దిగజారి ప్రవర్తించారు. ఇలాంటి ధోరణిని ప్రోత్సహించకూడదని జాన్వీ అన్నారు.

## హిందీలో అడుగు పెట్టాలంటే ఆర్భాటం తప్పనిసరి

NINADAM CINEMA



**మళయాల నటుడు దుల్కర్ సల్మాన్**

హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని నటుడు దుల్కర్ సల్మాన్ అన్నారు. హిందీలో ప్రవేశించాలంటే హంగూ..ఆర్భాటంఅవసరం అన్నారు. లేదంటే మనలను కనీసం చూడకూడా చూడరని వ్యాఖ్యానించారు. భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్న దుల్కర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. హిందీ సినిమాలో నటించేటప్పుడు పెద్ద స్టార్ అని అనిపించుకోకపోతే వాళ్లు ఎంతో నిర్లక్ష్యం చేస్తారని అన్నారు. తాను బాలీవుడ్‌లో నటించేటప్పుడు నా చుట్టూ ఎప్పుడూ ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చింది. లేకపోతే నాకు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఉండదు. మోనిటర్ చూడడానికి స్థలం కూడా ఇవ్వరు. మన చుట్టూ జనాలు ఉంటేనే వాళ్లు మనల్ని గుర్తిస్తారు. లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్ అనుకుంటారు. అలాంటి భావన దురదృష్టకరం. మలయాళ సినిమా సెట్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎక్కువ ఖర్చు ఉండదు. లగ్జరీకి ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. ఇంటినుంచి అన్నీ తెచ్చుకుంటాం. ఎక్కువగా సొంత ఖర్చులే పెట్టుకుంటాం అని దుల్కర్ అన్నారు. 2018 లో దుల్కర్ కార్వాన్ చిత్రంతో హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఇటీ వలే 'కాంత'తో ప్రేక్షకులను పలకరించారు.

## యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని: రసిక దుగల్



బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మీర్జాపూర్', 'ఢల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787